Issued on 23-1-61

Volume. V

No. 1

14th March, 1960
(Monday)
24th Phalguna 1881 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House ...	1
Calling attention to matters of urgent Public importance	
re: Statement made by the Chief Minister of Mysore regarding border adjustments. ...	1-3
re: Damages caused by hail storm in Khammam, Warangal and Nalgonda Districts. ...	3-4
Budget for the year 1960-61—Voting of Demands for Grants	
Demand No XX — Agriculture—Rs. 3,13,92,500 Demand No XLI — Capital Outlay on Schemes of Agricultural Improvement and Research —Rs. 93,30,000 — Passed	5-91
Demand No. II — Excise Department —Rs 68,80,000 Demand No. XXIV — Industries —Rs. 1,98,15,900 Demand No. XLII — Capital outlay on Industrial Development — Rs. 3,39,63,400 —Not concluded	91-115

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Part II–Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Fifty-fourth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 14th March, 1960

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : మన అసెంబ్లీకి కావలసినన్ని నెలలు ఉన్నవి ఎప్పుడో అవుతూ ఉంటాయి. ఎప్పుడో కలిసినప్పుడు కూడ మంత్రులు tours పెట్టుకొంటే ఎట్లా? I do not think it is fair to the House. ఇప్పుడే special tours పెట్టుకొనుట మంచిది కాదు. It is not advisable, It is your will and pleasure, but I want that somebody should represent and answer the questions, in the absence of the concerned Minister.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : మామూలుగా ప్రక్కనఉన్న మంత్రులు ప్రశ్నలు ఒప్పగించి వెళ్తూంటారు. ఆ రకంగా చేస్తాము.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Statement made by the Chief Minister of Mysore regarding border adjustments.

మిస్టర్ స్పీకర్ : వావిలాల గోపాలకృష్ణయ్యగారు రూలు 74 క్రింద 'Mysore Chief Minister's statemet in the Mysore Legislative Assembly on 4-3-1960 regarding border adjustments' గురించి నోటీసు యిచ్చినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, [illegible] సమస్యలమీద మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జట్టిగారు [illegible] ఇది బెంగుళూరు నుంచి వెలువడిన [illegible] దుకూ శ్రీ జెట్టిగారు ఈ విధంగా చెప్పారు :

"Mr. M. M. Patil raised the question relating to the inclusion of Kannada - speaking areas of other States in the Mysore State and asked whether the State Government were in correspondence with Andhra, Madras and Bombay in regard to several Kannada villages which had been left out with a view to settling the border disputes. The Chief Minister replied that the question of border adjustment in order to conform on the linguistic pattern was under discussion with the States Governments concerned. Mr. Jatti said that the question of taking over other Kannada taluks of Adoni, Alur and Rayadurg (Bellari District) Madakasira (Ananthapur District) Kasargode (South Kanara) Hosur and some areas in Sholapur District was still under negotiation. It was not considered advisable in public interest to disclose details."

ఇదివరకు undisputed areas విషయం మనము నిశ్చయించు దలచు కొన్నాము. ఇతర బార్డర్సు విషయంకూడ raise [illegible]. అసలు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్రరాష్ట్రం [illegible] జిల్లాలు undisputed areas గా declare [illegible] disputed areas గా మైసూరు claim [illegible] set-up [illegible] తీసుకురావడం చాల ఆశ్చర్యముగా ఉన్నది. [illegible] correspondence చేస్తున్నామని, ఇది బయటపెట్టడం public interest కు మంచిదికాదని వారు చెప్పడంవల్ల ఆందుర్దాపడవలసిన అవసరం వస్తోంది. [illegible] రీస్ సందర్భములో ఇక్కడ చర్చ జరిగినప్పుడు ఇతర [illegible] మైసూరులో ఉన్న కోలార్ వరియా మనకు రావలసిన విషయం ప్రభుత్వం ఆలోచించవలసియున్నదని చెప్పాము. దాని విషయం ఏమైనదో ఇంకా గవర్నమెంటునుంచి రాలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో తేడా రాకుండ కోలారు కూడ మనకు వచ్చేందుకు గవర్నమెంటు ప్రయత్నించాలని కోరాను. కాని ఇప్పుడు ఇది కొత్తగా అశనిఘాతంగా పడినట్లు ఉన్నది. దీనిని గురించి గవర్నమెంటు ఏమి చేస్తున్నదీ చెప్పాలని కోరుతున్నాను.

Sri D. Sanjivayya: Mr, Speaker, Sir, the hon. Member, Sri Vavilala Gopalakrishnayya, apparently refers to the press report occurring in the issue of the Indian Express dated 5-3-1960. The Government of Andhra Pradesh have not received any reference at any time from the Government of Mysore claiming Adoni, Alur and Rayadurg Taluks of the erstwhile Bellari District which were included in this State and Madakasira Taluq of Ananthapur District. The matter is not, therefore, under consideration of this Government.

re : Damages caused by hail storm in Khammam, Warangal and Nalgonda Disticts.

మిస్టర్ స్పీకర్ : కె. యల్. నరసింహారావుగారు రూలు 74 క్రింద ఒక నోటీసు యిచ్చినారు. ఖమ్మం, వరంగల్, నలగొండ జిల్లాలలో వడగళ్ల వాన గురించి, పంటల నష్టము గురించి ఉన్నది:

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్): అధ్యక్షా, ఈ నెల 4 వ తేదీన వడగళ్ల వాన వలన ఖమ్మంజిల్లాలోను, భద్రాచలం తాలూకాలోను, వరంగల్ జిల్లా వరంగల్, జనగాం తాలూకాలలో, నల్లగొండ జిల్లా నల్లగొండ తాలూకాలోను చాల తీవ్రమైన నష్టాలు ఏర్పడినట్లు వార్తలు వచ్చినవి. అంతే గాక జనగాం, వరంగల్ తాలూకాలలో ఇద్దరు ముగ్గురు ప్రాణాలు కోల్పోయి నట్లు రిపోర్ట్సు వచ్చినవి. భద్రాచలం తాలూకాలో ప్రత్యేకంగా వర్జీనియా పొగాకు వేసిన ప్రాంతం దెబ్బతిని ఆ ప్రాంతంలో గుంటూరు జిల్లా నుంచి పని వచ్చిన కార్మికులకు పని దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ నష్టం నుంచి తేరుకొనుటకు రైతులకు సౌకర్యాలు కలిగించడానికి, పనుల కరుణంలో పనులు లేకుండా దెబ్బతిన్న కార్మికులకు పనులు కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవా లని కోరుతూ, మంత్రిగారు తమ దృష్టిని దీని మీద ప్రసరింప చేస్తారని ఆశిస్తున్నాను.

*రెవిన్యూశాఖా మంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి): అధ్యక్షా, 4-3-60 తేదీన వచ్చిన వడగళ్ల వర్షము వలన ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకాలోను, నలగొండ జిల్లా నలగొండ తాలూకాలోను, వరంగల్ జిల్లా వరంగల్, జనగాం తాలూకాలలో వరిపైరు, వర్జీనియా పొగాకు పూర్తిగా ధ్వంసము అయినవి.

ఒక మనిషి చనిపోయినాడు. కూలీల పరిస్థితి అధ్వాన్నముగా ఉన్నది. [illegible] పోయినందుకు రెమిషన్ యివ్వుట, [illegible] ప్రాంతంలో పనులు [illegible] చేయవలెను. పై విషయములో రెవిన్యూ [illegible] రిపోర్ట్సు సంగ్రహముగ ఈ క్రింద వివరించబడినది.

వరంగల్ జిల్లా జనగాం తాలూకాలో 7 గ్రామములలో [illegible] కురిసినదని రిపోర్టు వచ్చినది. గ్రామముల పేర్లు: [illegible] గూడెం, పంచెర్ల, [illegible] చనిపోయినాడు. సుమారు 10 ఎకరాల [illegible] దెబ్బతిన్నది. 50 ఎకరాల మీద [illegible] దెబ్బతిన్నది. [illegible] తెలియలేదు. తాశీల్దారు గ్రామములలో పర్యటన [illegible] అయితేనే గాని నష్టముల వివరాలు సమగ్రంగా తెలియవు. [illegible] రిపోర్టు వస్తేనే గాని [illegible]

ఖమ్మం జిల్లాలో 1-3-60 [illegible] ప్రాంతంలో వర్షములు వచ్చినవి. ఎక్కువ నష్టము [illegible] భాగాలు పైరు ఇంతకు పూర్వమే రెండుమూడు [illegible] మూడవ తూరి తుంచవలసిన పైరు మాత్రమే ఉన్నది. అందువలన నష్టము [illegible] స్వల్పము. తాలూకా అధికారులు ఇంకా పర్యటన [illegible] వర్షము వల్ల కలిగిన నష్టము స్వల్పమేనని తెలియుచున్నది. [illegible] తాలూకాలో కుక్కునూరు వద్ద 1-3-60 తేదీన వడగళ్ళ [illegible] పర్ణియా భాగాలు కొంతవరకు దెబ్బతిన్నదని తెలియుచున్నది. [illegible] ములతో రిపోర్టు యింకా ప్రభుత్వమునకు చేరలేదు. [illegible] పూర్తి వివరముల రిపోర్టు ప్రభుత్వమునకు రాలేదు. [illegible] పంపుతానని జిల్లా కలెక్టరు టెలిఫోను ద్వారా తెలిపినారు. [illegible] వడగళ్ళ వాన వలన కలిగే పైరు నష్టమునకు శిస్తు [illegible] పైరు నష్టము యొక్క పూర్తి వివరములు ప్రభుత్వమునకు [illegible] అవసరమైతే శిస్తు ముజరా చేయబడును. నష్టమైన [illegible] నష్టము కలిగిన ప్రదేశాలలో ప్రజలకు సహాయము [illegible] కలెక్టర్లు చర్య తీసుకొంటున్నారు.

BUDGET FOR THE YEAR 1960-61
VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XX - Agriculture — Rs. 3,13,92,500.

DEMAND No. XLI—Capital outlay on Schemes of Agricultural Improvement and Research — Rs. 93,30,000.

Sri P. Rajagopal Naidu : Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not having set up research centre to eradicate blast.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To impress upon the Government to conduct researches to eradicate weeds in dry lands in Chittoor and other Districts.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to start Agricultural high schools in the State.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to give subsidies or loans for reclamation of oluvile and saline soils.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not starting sugarcane research station in Chittoor District.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not equipping the libraries in the Agricultural Department either at State level or at District level.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rc. 100

(For the failure of the Government in strengthening agricultural statistics section.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Re. 100

(For not introducing crop and cattle insurances to stabilise the income of the peasants.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Re. 100

(For criticising the Government for not issuing sufficient loans to purchase oil-engines or electric motors.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the agricultural research section in providing blast resistant varieties in paddy.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agricuture by Rs. 100

(For not having good wet land attached to Bapatla Agricultural College to conduct experiments.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agricultural by Rs. 100

(For the failure of the Government in utilising the services of any Economic Institute to investigate into the cost of cultivation of atleast food crops.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to provide more money for conducting refresher courses for the young farmers in Agriculture.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in not starting a research station for the development of the chillies.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not starting crop whether observation scheme in Rayalaseema and in costal districts.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not providing more money for training farmers in fruit and vegetable production.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not investigating into the potentialities of Agriculture in Telangana and Rayalaseema and finding ways and means to increase production.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for their failure in supplying agricultural implements to the peasants.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for their failure in supplying adequate manures to the peasants.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not utilising all the money allotted to Agriculture Department.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in developing Kitchen Gardens in the State.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in doveloping famine resistant variations in paddy.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Goverment to investigate ground water resources in dry areas.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not providing more money for the studies in soil structure.)

Mr. Speaker : Motions moved.

Sri G. Yellamanda Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రాష్ట్రములో రోజురోజు పెరుగుచున్న ఆహార ధాన్యాల ధరలను అదుపులో నుంచుటకు ప్రభుత్వము విఫలమైనందుకు.)

Mr. Speaker : Motion moved.

Sri P. Chokka Rao : Sir I beg to move :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(కరీంనగరం వ్యవసాయ మార్కెట్లో [illegible] ప్రభుత్వం నిర్ణయించిన ఎరువుల కోటాకు రూపాయలు డిపాజిట్టు చేసినా వ్యవసాయదారులకు సకాలములో ఎరువులు రానివ్వకుండా చేసే ప్రభుత్వ విధానం గురించి.)

To reduce the allotment of Rs. 3,13;92,500 for Agriculture by Rs. 100

(తెలంగాణాలో నానా రకపు భూములున్నవి. ఇటువంటి భూములలో ఏరకపు ఎరువులు కావాలి అనే విజ్ఞానాన్ని రైతులకు చెప్పలేక పోవడంవలన ఎరువులు తగువిధంగా లాభం కావటంలేదు. అందుగురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(వరిపంటలకు మరియు మొక్కపంటకు రోగాలువస్తే ఎండ్రిన్ తప్ప వేరే ఏమందుల ప్రయోగం ఉండదు. అట్టి ఎన్‌డ్రిను తగు సంఖ్యలో సప్లయి చేయుటలో ప్రభుత్వం శ్రద్ధ చూపనందులకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రైతులకు ఆయిల్ ఇంజనులు తక్కావిపై సప్లయిచేయటం అటుంచి కనీసం నగదు రూపాయలకైన సప్లయి చేయటంలేదు. రాష్ట్రం హోల్‌సేల్

డీలర్ల వద్దకు పోతే 6 మాసాలు మొదలు ఆర్డరు యిస్తేతప్ప దొరకవని బ్లాకులో మాత్రం వెంటనే దొరకటం జరుగుతున్నది. యీ పద్ధతిని ప్రభుత్వం అరికట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రైతులకు సమయంపై ఎరువులను అందచేయుటలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోనందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(నిజాంసాగరం మార్కెటింగ్ సొసైటీకు గత సంవత్సరంనుండి ఇనుము అందచేయుటంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(ఈ సంవత్సరం పంటలు కాస్త మెరుగుగా పండినవని అనుకుంటు ఆకాశాన్ని అంటుకునేటట్టు పెరుగుచున్న ధాన్యపు ధరలను అరికట్టటం గురించి ప్రభుత్వం తలపెట్టనందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(చక్కెర సిగిసింగు దొరుకుతున్నప్పటికి నిజాంనగరం స్థానికంలో హోల్ సేల్ దారులు చక్కెరను బ్లాకు చేస్తున్నారని ప్రభుత్వానికి చెప్పుకున్నప్పటికి యింతవరకు ఏలాంటి చర్య తీసుకోనందులకుగాను.)

Mr. Speaker : Motions moved.

Sri A. Venkatrama Raju : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రసాయనిక ఎరువుల సప్లై విషయంలో సహకార సంఘాలద్వారా అందచేయు పద్ధతిని రాష్ట్రమంతటా ప్రవేశ పెట్టనందుకు ఆ పంపకముపై పంచాయతీల అజమాయిషీ పెట్టనందుకు, ఒకే రైతుకు గరిష్ట పరిమితిని నిర్ణయించక కొరతతో కూడిన మొత్తం కోటాను కొద్దిమందికే ఇచ్చేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

[illegible] చర్చ [illegible]

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

[illegible] పెరుగుచున్నంత ధనము [illegible] పొందడంలో అలక్ష్యం [illegible], విపరీతధరలకు [illegible] ప్రభుత్వం [illegible]

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

([illegible] వద్ద [illegible] గుంటూరు రైతుల పరిస్థితిని [illegible])

Mr. Speaker : Motions moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To impress upon the Government to expedite the Agricultural University and also to start Agricultural (Janata College) at Gurram Veera Reddy and Gopalakrishna Reddy Orphanage at Pilluttla, Guntur District.)

Mr. Speaker : Motion moved.

Sri B. Dharmabhiksham : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(నల్లగొండలో నిర్మించుతున్న మార్కెటు స్థలము అధిక ప్రజల సౌకర్య దృష్టితో కాకుండా కొందరి లాభాలకై నూరు మహమ్మదు తోట స్థలాన్ని నిర్ణయించుటకు పూనుకున్న మార్కెటు కమిటీ చర్యను చర్చించుటకుగాను.)

Mr. Speaker : Motion Moved.

Sri J. Ananda Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించి వారి జీవితము కొంతైనా మెరుగు పరచనందుకు నిరసనగా.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

మేలురకం విత్తనాలు సప్లయి చేయటంలో విఫలము అయినందుకు నిరసనగా.

Mr. Speaker : Motions Moved.

DEMAND No. XLI - Capital outlay on Schemes of Agricultural Improvement and Research — Rs. 93,30,000.

Sri A. Venkataramarazu : Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(ఆహార ధాన్యాలను పంటలు వచ్చిన తరుణంలో రాష్ట్రావసరాలకు సరిపడా కొని నిలవచేసే బాధ్యతను పదేపదే అలక్ష్యంచేస్తూ ధరలువిపరీతంగా పెరిగేటందుకూ నిల్వచేసే నిల్వ వ్యాపారులకు, వేలాదిబస్తాలు నిల్వచేసే భూస్వాములకు తోడ్పడుతున్నందున.)

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(ఆహారధాన్యాల నిల్వలపై పెద్దపెద్ద బ్యాంకులు కోట్ల రూపాయలు అప్పులుఇచ్చి మిగులు రాష్ట్రంలో కొరత రాష్ట్ర క్లిష్టపరిస్థితిని సృష్టించి నిల్వల తరుణం పూర్తయిన తరువాత అప్పులు ఇచ్చుట నిలుపు చేస్తూన్నందున.)

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించుటకు కేంద్రం ప్రయత్నించమంటూన్న తరుణంలో దానిని బహిరంగంగా వ్యతిరేకించుతూ వచ్చిన పాత వ్యవసాయశాఖామంత్రి స్థానాన్ని చాలాకాలం కొనసాగనిచ్చినందున.)

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs 100

[illegible]

Mr. Speaker : Motion moved.

Sri J. Ananda Rao : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

[illegible] ఎరువులు [illegible] వరి స్థాయిని [illegible]

Mr. Speaker : Motion moved.

*శ్రీ ఎ. వెంకటరామరాజు (రాజోలు-జనరల్): [illegible] డిమాండుమీద [illegible] సుమారు [illegible] మంత్రిగారు నిన్న ఈ **demands** కు సంబంధించిన **speech** [illegible] ఉంచారు. ఇందులో ప్రధానంగా వ్యవసాయోత్పత్తులకు సంబంధించినవరకు, ఉత్పత్తి అయిన వస్తువులన్నిటికి సక్రమమైన ధరలు [illegible] వ్యవసాయదారులకు ప్రోత్సాహం కలిగించే విధంగా మన **policy** [illegible] అనేది ఒకటి, ఉత్పత్తి కావడానికి ఉన్న అవకాశాలన్నీ [illegible] ఉపయోగించుకుని పనిచేసుకుంటున్నామా, లేదా అనేది రెండవది. [illegible] విషయాలను గురించి మనం పరిశీలించవలసిన అవసరం ఉన్నది. [illegible] ప్రణాళికా కాలంలో మొదటి మూడు సంవత్సరాలలోను మనం [illegible] సాధించామో వారి **report** లో చెప్పారు. మనం యింకా 4 వ సంవత్సరంలో ఉన్నాము కాబట్టి 4 వ సంవత్సరంలో ఉన్న పరిస్థితిని వారు స్పష్టంగా చెప్పలేకపోయారు. 5 వ సంవత్సరంలో తీసుకోవలసిన **targets** అవన్నీ చెప్పడము జరిగింది. మన **predominently agricultural province** అని కూడ వారి **report** లో చెప్పారు. ఆహారధాన్యాల విషయములో కూడ మనది మిగులు ప్రాంతం అనికూడ సందేహం లేకుండా వారు చెప్పడం జరిగింది. ఆ రెండు విషయాలలో ఎవరికి అభిప్రాయ భేదములేదు. అలా ఆ రెండు విషయాలను స్పష్టంగా అంగీకరిస్తున్నప్పుడు దానికి అనుగుణంగా మన రాష్ట్రంలో పరిస్థితు

లను సద్వినియోగం చేసుకుంటున్నామా, లేదా? ఆహార ధాన్యాలలో నిలవ ప్రాంతం అని అంగీకరిస్తున్నప్పుడు ఆ రెండు విషయాలలో కొన్ని సందర్భాలలో క్లిష్ట సమస్యలను ఎందుకు ఎదుర్కొనవలసి వచ్చినదో, దానికి సరియైన సమాధానం మంత్రిగారి దగ్గరనుండి రాలేదని ఈ సందర్భములో చెప్పవలసి వస్తున్నది. గత రెండు, మూడు సంవత్సరాలనుంచి ఆహారధాన్యాలకు సంబంధించి కొన్ని సలహాలు యిచ్చాము. కాని మళ్ళీ 1960 సంవత్సరంలో కూడ అదే విధానాన్ని ప్రభుత్వము అనుసరిస్తున్నందుకు విచారించవలసి వస్తున్నది. మంత్రిగారు మొన్న ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ "పోయిన సంవత్సరము, అంతకుముందు సంవత్సరము అనగా 58-59, 59-60 సంవత్సరాలలో **Scheduled Banks** దాదాపు 1 కోట్ల రూపాయిలు నిలవ వ్యాపారస్థులకు, పెద్ద పెద్ద ఆసాములకు అప్పు యివ్వడంవల్ల ధరలు విపరీతంగా పెరిగినవని, పంటలు వచ్చిన తరువాత ఆగస్టు, సెప్టెంబరు మాసాలలోని ధరను బస్తాకు 8, 9 రూపాయిలు తేడా ఉంటోంది అని చెప్పారు, వ్యవసాయదారులు 22, 23 రూపాయలకు జనవరి, ఫిబ్రవరి మాసాలలో ఏ **control, rationing** అక్కరలేకుండా **free market** లో **sale** చేయడం జరుగుతోంది. ఆ తరుణంలోనే మనరాష్ట్రంలో అవసరమైన మేరకు **free market** లో, రైతులపైన ఏ రకమైన ఒత్తిడి లేకుండా **free market** లో వాళ్ళు అమ్ముతున్న రేటుకే కొని నిలవ చేయమనే సూచనను చాల స్పష్టంగా ప్రభుత్వం వారికి యివ్వడం జరిగింది. **Scheduled Banks** 1 కోట్ల రూపాయలు అప్పు యిస్తున్నప్పుడు, ఆ అప్పు వైపులకు కాకుండా గవర్నమెంటే తీసుకుని, గవర్నమెంటు పెట్టగలిగిన మేరకు పెట్టుబడి పెట్టి, 2 లక్షల టన్నులో 2½ లక్షల టన్నులో **free market** లో జనవరి ఫిబ్రవరి మాసాలలో కొని నిలవచేసుకున్నట్లయితే యిటువంటి క్లిష్ట సమస్యలు రాకుండా పెట్టుకోడానికి తగిన అవకాశాలు ఉంటాయని చెప్పినప్పటికీ 1960 సంవత్సరములో మళ్ళీ ఆ పాత పరిస్థితులే మనము చూడడం చాల విచారకరం. ఆహారధాన్యాలను నిలవ చేసుకోవడంలో యింత **concrete suggestions** యిచ్చినప్పటికీ ఎందుకు 1960 సం. లో పాటించలేకపోయారు? కొత్త మంత్రిగారు సరికొత్త **policy adopt** చేస్తారేమోనని నాముటుకు నేను వ్యక్తిగతంగా ఆశించాను. ఆ తరుణం కూడ దాటిపోయింది. జనవరిలో 22½ రూపాయలతో **start** అయిన వడ్లబస్తా ధర 26½, 27 రూపాయలకు పెరిగింది అంటే ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో ఏ **rate** ను చూడబోతామో మంత్రిగారు గమనించవలసి ఉన్నది. **Schedule banks** యిచ్చే అప్పులను అదుపులో పెట్టడానికి గత రెండు సంవత్సరాలనుంచి ప్రయత్నం చేస్తున్నామని మంత్రిగారి ఉపన్యాసంలో చెప్పారు. **Schedule Banks** జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో అప్పులు ఇస్తూవుంటే ఏప్రిల్, మే నెలల్లో ఆపుచేయమని సలహా

[illegible]. అప్పటి [illegible] **Schedule Bank** నుంచి **draw** చేయడం [illegible] జరిగిపోతుంది. మళ్ళీ యీ సంవత్సరం కూడ [illegible] **order** పంపిస్తే, జనవరి, ఫిబ్రవరి మాసం [illegible] **loans** [illegible] జరిగిపోయిన [illegible] గవర్నమెంటు [illegible] ఉన్న బ్యాంకులు అప్పులు యిస్తాయి [illegible] లేదు. మా **policy** [illegible] లేదు, కాని అప్పుడు పెట్టుబడి [illegible]. [illegible] అనడం సమర్థనీయం [illegible] "[illegible] ఎట్టి [illegible]" [illegible] పరిస్థితులు ఏర్పడినాయి. [illegible] **godowns** కు అయ్యే **rent** [illegible] 6% [illegible] వడ్డీ [illegible] అనుభవంలో [illegible] రు. 1-1-0, రు. 1-6-0 [illegible] పరిస్థితులలోను ఎక్కువ [illegible] లేదు. [illegible] అవుతుంది. [illegible] జనవరి, ఫిబ్రవరి [illegible] **free market** లో కొంటారు. 1½ [illegible] అక్టోబరు మాసాలలో గవర్నమెంటు [illegible] శాలు ఉన్నాయి. ఈ రకమైన సలహాలు యివ్వవలసి [illegible] లో యీ ఎరువుల బ్యాంకు గురించి ఆలోచించవలసిన [illegible] లేదని మనవి చేస్తున్నాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో [illegible] దాదాపు 16½ లక్షల టన్నుల వరకు పెంచాలని మన ఆశయం. రివైజ్డ్ ఎస్టిమేట్సు ప్రకారం యీ అధికోత్పత్తి కొరకు 7½ కోట్ల రూపాయలు ఈ హెడ్ క్రింద ఖర్చు చేయాలని అనుకున్నట్లుగా మంత్రిగారి ఉపన్యాసంలో వుంది. అయితే 1956-57; 57-58, 58-59 యీ మూడు సంవత్సరాలను [illegible] దశలో తీసుకుంటే చాలా తక్కువ మొత్తాన్ని ఈ మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టారని తెలుస్తుంది. దీనివలన ఈ మూడు సంవత్సరాలలోను అభివృద్ధి నామమాత్రం సాధించలేక పోవడం జరిగింది. 1956-57, 57-58, 58-59 సంవత్సరాలలో మనం ఉత్పత్తి చేసిన ఆహారవస్తువుల కిమ్మతును ఆ యా సంవత్సరాలలో ధరవరల పెరుగుదలను చూస్తే మనం సాధించిన అభివృద్ధి ఏ మాత్రం కనబడదు. 1956-57లో 411 కోట్ల రూపాయలు విలువగల ఆహార వస్తువుల ఉత్పత్తిచేస్తే, ధరలలో వున్న తేడాలను తీసివేస్తే 407 కోట్లకు మాత్రమే మిగులుతున్నది. అలాగే 1957-58 లో 438 కోట్ల రూపాయల విలువగల ఆహారవస్తువులను ఉత్పత్తిచేస్తే ధరల ఆధిక్యతను తీసివేస్తే అదికూడ 407 కోట్లకు మిగలుతున్నది, అంటే దాదాపు యీ 30 కోట్లు అదనంగా పెరిగిన

ఉత్పత్తి కాదని, ధరపరలలో వచ్చిన తేడామాత్రమేనని తెలుస్తుంది. 1958-1959 లో 521 కోట్ల రూపాయిల కిమ్మతుగల ఆహారవస్తువులను ఉత్పత్తి చేసినట్లు ప్రభుత్వ రిపోర్టులో వున్నప్పటికి, ధరల అధికృతకు తీసివేస్తే 475 కోట్ల రూపాయల విలువగల ఆహారవస్తువులను మాత్రమే ఉత్పత్తి చేసినట్లు తెలుస్తుంది. కొంతవరకైనా వ్యవసాయ ఉత్పత్తులలో అభివృద్ధిని సాధించామా? అంటే మాకు అందులో అభిప్రాయభేదం లేదు. పెంచుతున్నాం. కాని, మనం చేస్తున్న effort ను, మనకున్న వనరులు మేరకు మనం పెంచుకొనలేక పోయి నాము. అయితే ప్రభుత్వ రిపోర్టులో మనం అనుకున్నంత అభివృద్ధిని సాధించలేక పోవుటకు రాష్ట్ర విభజన, తిరిగి ఆంధ్రప్రదేశ నిర్మాణం అని చెబుతున్నారు. కాని అది నిజమైన కారణం కాదు. దీనిని నేను అంగీకరించలేక పోతున్నాను. ఈ మార్పుల వలన అభివృద్ధి ఆగిపోవలసి ఎందుకు వచ్చింది. ఈ సమయంలో ఏ డిపార్టుమెంటు పని చేయకుండా ఆగిపోయింది? వ్యవసాయ రంగమునకు సంబంధించిన ఏ డిపార్టుమెంటు పని చేయడం ఆగిపోయింది? కేటాయించు కున్న డబ్బునే మనం ఎందుకు ఖర్చు పెట్టుకొనలేక పోయినాము! ఎందుకు అధికోత్పత్తిని సాధించుకొనలేక పోయినాము! వీటికి కారణాలు మంత్రి గారు గాని ఉపన్యాసంలో చెప్పినవి సరియైనవి కాదని చెబుతున్నాను.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరములలో రు. 2,77,60,000 లు ఖర్చుపెడితే, 1960-61 లో 2 కోట్లు 60 లక్షల రూపా యలు యిందుకు కేంద్రీకరించి ఖర్చు పెట్టుకుంటున్నాం. మొదట మూడు సంవత్సరములలో ఎంత ఖర్చు పెట్టామో, ఆఖరి సంవత్సరములో అంత ఖర్చు పెట్టుకున్నామన్నమాట! అయితే 16½ లక్షల టన్నుల ఉత్పత్తికి, 3½ లక్షల టన్నులు మాత్రమే మనం సాధించ గలిగామంటే అందుకు మీరు విచారించ వలసిన పనిలేదు. కారణం మనం మొదటి మూడు సంవత్సరాలలో చాల తక్కువ మొత్తం ఖర్చుపెట్టాము. మనం మొదట చేసినదానిలోనే ప్రధానమైన పొరబాటు వుందని నేను మనవి చేస్తున్నాను.

మనకున్న అవకాశాలు, మనకున్న వనరులకు సద్వినియోగము చేసు కున్నట్లయితే అధికోత్పత్తిని తప్పక సాధించివుండేవారము. దీనిని గురించి మీ ద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు చెప్పవలయునని అభిప్రాయ పడు చున్నాను. ఈ రోజున ఎరువులకు సంబంధించిన సమస్య ఒకటి వున్నది. కేంద్ర ప్రభుత్వం మనకు యిచ్చే రసాయనిక ఎరువులకు కోటా యిదివరకు యిచ్చినది, యిస్తున్నది తెలుపుతూ ఎంతో పెద్దమొత్తం రాబోయే సంవత్సరంలో యివ్వ బడుతున్నట్లుగా లెక్కలలో చూపారు. చాల సంతోషం. ఆ ప్రయత్నం చేసి నందుకు. ఇదివరకు ఎరువులను సక్రమంగా పంపకం చేయడంలో ఒకరకమైన

[illegible] లేకుండా సక్ర[illegible] ఉదాహరణకు అమ్మోనియం [illegible] రూపాయల [illegible] ప్రత్యేకంగా కొంత సరుకు [illegible] proper checking వుండాలి. ముఖ్యంగా [illegible] అనుభవం కలుగుతున్నది. డిస్ట్రిక్టు మార్కెటింగ్ [illegible] సరుకును village level లో క్రెడిట్ [illegible] distribute [illegible] అధికంగా జిల్లా అంతటా పంపకం చేస్తున్నారు. [illegible] నా అనుభవం. అయితే అన్ని జిల్లాలలోను [illegible] ప్రవేశపెట్టలేదు. వెంటనే అన్ని జిల్లాలలో [illegible] ప్రవేశపెట్టాలని నేను సలహా యిస్తున్నాను. అయితే యీ సందర్భంలో [illegible] కూడ తెలుపుతాను. గ్రామాలలో కూడ క్రెడిట్ సొసైటీలు [illegible] లై ఎన్ను వేగంగా రానందువల్ల అని [illegible] వెంటనే పంపకం చేయలేకపోతున్నది. సరుకంతా [illegible] సొసైటీనుండి క్రెడిట్ సొసైటీకి సరుకు తెచ్చేవారు, ఎవరికి యివ్వవలసింది నిర్ణయించేవారు. అమ్మేవారు ఒకరుగానే వుంటున్నారు. వారు క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంటు, ఆవిధంగా కాకుండా యీ పనిలో పంచాయితీబోర్డు అధ్యక్షుడిని [illegible] భా స్వామిగా చేసినట్లయితే సకాలంలో, సక్రమంగా వారిచ్చిన సరుకు అంతా పంపకం కావడానికి అవకాశముంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

తరువాత ఓసుకు వస్తామని చెప్పి రసాయనిక ఎరువుల పెద్దకోటా కూడ మన అవసరాలకు చాలినంతగా వుంటేట్లు లేక . కొరత వుంది. దీనికి తోడు వస్తున్న సరుకులో కొంత దొడ్డిదారిని [illegible]తున్నది. కనుక వస్తున్న సరుకు అంతా సద్వినియోగం చేయుటకు ఒక మా[illegible]మును అన్వేషించవలసి వున్నది. అందుకు గరిష్ట పరిమితిని నిర్ణయించవలె[illegible] నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. 8 బస్తాల అమ్మోనియం సల్ఫేటు, [illegible]స్తాల యూరియాకంటే ఎక్కువ ఒక ఆసామీకి మనం యివ్వకూడదు అనే ప[illegible] ఉంటే బాగుంటుంది. 8 ఎకరాలవరకు 8 బస్తాల అమ్మోనియం సల్ఫేట[illegible]పోతుంది, అంటే ఒక ఎకరంకు

ఒక ఎస్తా సరిపోతుందన్నమాట. ఆ రకంగా 6 బస్తాల అమ్మోనియం సల్ఫేటు, 4 బస్తాల యూరియా ఒక్కొక్క రైతుకు సరఫరాచేస్తే సరిపోతుంది. ఆ విధంగా గరిష్టపరిమితిని నిర్ణయించుకోవలెననే ఆర్డర్సును పంపించవలసిందిగా కోరుతున్నాను.

కొన్ని జిల్లాలలో-ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో యీ పంప కమును కో-ఆపరేటివ్ సొసైటీలకు అప్పజెప్పడంవలన మొదటి పంటకు, రెండవపంటకు, సకాలంలో కోటా అందినవి. కాని, ఎక్కడయితే జిల్లా మార్కెటింగు సొసైటీలకు ఎరువుల పంపకం అప్పజెప్పలేదో ఆ జిల్లాలలకుమాత్రం-నాకు తెలిసినంతవరకు సరియైన రీతిలో అందలేదని చెబుతున్నాను. అందువలన యీ విధానమును **District Marketing Societies, Co-operative Societies** కు అప్పగించవలసిన అవసరం ఎంతో వుందని మరొకసారి యీ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

తెగుళ్ళకు సంబంధించిన విషయం వున్నది. రైతులు అవసరమైన మందులు వాడడానికి అలవాటు పడ్డారు. **Precautions** తీసుకొని మందులను జాగ్రత్తగా వుంచుకునే అలవాటుకూడ ఉన్నది. కాని తగినన్ని మందులు మార్కెటులో లభ్యం కావడం లేదు. 1960-61 సంవత్సరములో మందులు చల్లే యంత్రాలను కొని రైతులకు అందుబాటులో నుంచుటకు కొన్ని లక్షల రూపాయలు కేటాయించాలని అనుకొంటున్నానని మంత్రిగారు చెప్పారు. యంత్రాలను కొనడంకొరకు కంటె ఎక్కువ మొత్తాన్ని తెగుళ్ళ నివారణ కుపయోగపడే మందులను **stock** చేయడంపై కేంద్రీకరిస్తే బాగుంటుందని చెబుతున్నాను.

జపాను వరిసాగు పద్ధతిని గురించి చాలమంది సభ్యులు యీ సభలో చెప్పడం జరుగుతోంది. నా అనుభవంలో గోదావరి డెల్టా ప్రాంతాలలో ఆరుగలలేని వ్యవసాయప్రాంతాలలో యీ పద్ధతివల్ల ఫలితంరాలేదని తెలుస్తున్నది. మెట్టప్రదేశాలలో చెరువులే వ్యవసాయాధారాలైనచోట్లలో యీ పద్ధతి బాగుండవచ్చును. రాష్ట్రం మొత్తంలో యీ పద్ధతివల్ల లాభంలేదని నేను అనడం లేదు. కాని డెల్టా ప్రాంతాలలో జపానుపద్ధతి వ్యవసాయం లాభం చూపించలేక పోయింది. దానికోసం చేసే ఖర్చు అనవసరం అని నేను చెబుతున్నాను. చైనాదేశపు వ్యవసాయ పద్ధతి గురించి అనేక రిపోర్టులు వచ్చాయి. చైనాలోని ముఖ్యమైన పంటలగురించి పరిశీలించడానికి భారత ప్రభుత్వం కొంతమందిని పంపించిరనో, లేక పంపబడినవారు తిరిగివచ్చి రిపోర్టు ఇచ్చారనో **information** ఉన్నది. నాదగ్గర **detailed** గా లేదు. వేలకొలది బస్తాలు పండించగలమనే విషయంలోకి వెళ్ళకపోయినా ఆంధ్రదేశంలోని

రైతులు అక్కడకూడ సారవంతముగాని అవస్థలమీద 20, 30 ఎకరాల భూమితో వ్యవసాయం చేసి 100, 120 బస్తాలు పండించడానికి అవకాశం ఉన్నదనే విషయం ఉన్నది. పత్రికలలో వచ్చిన రిపోర్టులు కూడ యీ విషయం చెబుతున్నాయి. అయితే, దీనివల్ల ఎంతవరకు ఉపయోగముంటున్నది, **intensive cultivation** అభివృద్ధి చేయడానికి ఎంతవరకు వీలున్నది అనే విషయాలను దృష్టిలో పెట్టుకుని, పరిశీలన చేసి ప్రోత్సహించడానికి ప్రయత్నించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఇక రైతులకిచ్చే అప్పుల విషయం ఉన్నది. 5, 6 **items** క్రింద 1,50,00,000 రూపాయలు అప్పుగా ఇవ్వడానికి వచ్చే సంవత్సరంలో ప్రయత్నిస్తామని మంత్రిగారు చెప్పారు. వారి లెక్కల ప్రకారం దాదాపు 70 లక్షల టన్నుల ఆహారధాన్యాలను రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరునాటికి పండించాలనేది **target** గా ఉన్నది. మంత్రిగారు చెప్పిన ధరల ప్రకారం ఖరీదుకట్టితే 350 కోట్ల రూపాయల విలువగల ఆహారధాన్యాలు వస్తాయి. దాదాపు 600 కోట్ల రూపాయల విలువగల వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పుడు 1,50,00,000 రూపాయలు ఋణాలు అందించాలని ఉన్నది. అయితే అందించ గలుగుతున్నామా? రైతాంగానికి చాల కొద్దిమొత్తము మాత్రమే అందుతుందని దృష్టిలో పెట్టుకోవలసియున్నది. అప్పులుగా ఇచ్చే యీ మొత్తం చాలదు. తిరిగి రైతులనుంచి తీసుకుని ఇచ్చేస్తాము కాబట్టి కేంద్ర ప్రభుత్వమునుంచి ఎక్కువ మొత్తాన్ని తెచ్చి తక్కువ వడ్డీకి రైతాంగానికి ఇచ్చినట్లయితే అనుకొన్న **target** ను వేగంగా **reach** కాగలమని మనవి చేస్తున్నాను.

అనేక విధములైన అప్పులు ఉన్నాయి. **Cashew nut** పంటకు విడిగా **loans** ఇవ్వడం అనేది ఉన్నది. అలాంటి ప్రత్యేకమైన కృషిలో **loans** ఇవ్వవచ్చు. సాధారణమైన భూములలో **Cashew nut** అభివృద్ధి అవుతుంది. అందువల్ల ప్రభుత్వమే తోటలు వేసి ఉత్పత్తి చేయడమనేది నష్టదాయకమని మనవి చేస్తున్నాను. రైతాంగానికి ప్రోత్సాహమిచ్చి తోటలు వేయిస్తేనే లాభదాయకంగా ఉంటుంది. రైతాంగానికి తక్కువ వడ్డీకి అప్పులుఇచ్చి తోటలు వేయించినట్లయితే తక్కువ మొత్తముతో ఎక్కువవేల ఎకరాలలో తోటలను పెంపు చేయించడం జరుగుతుంది. పిఠాపురం తాలూకాలో కోనా అడవిప్రాంతం ఉన్నది. అచ్చట జీడిమామిడి తోటలు వేయడానికి ప్రభుత్వమే పూనుకున్నది. కాని ఇది చాల నష్టదాయకమైన ప్లాన్. ప్రభుత్వమే తోటలువేస్తే కిమ్మతుకు మించిన ఖర్చుపెట్టవలసి వుంటుంది. ప్రభుత్వం కోనా అడవిప్రాంతంలో వేయి ఎకరాలలో యీ తోటలు వేసినది. చాల ఖర్చు అవుతున్నది. ఇంతకంటె

తక్కువ ఖర్చుతో, రైతులకు అప్పులిచ్చి తోటలు వేయించడంద్వారా అభివృద్ధిని సాధించగలుగుతామని మంత్రిగారికి సలహాఇస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ బి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు) : అధ్యక్షా, వ్యవసాయ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ రైతాంగముయొక్క సాధక బాధకాలను వారిదృష్టికి తెస్తున్నాను. వ్యవసాయం ఎంత వ్యయ ప్రయాసలతో కూడినవృత్తో మనందరకూ తెలుసును. ఈనాడు వ్యవసాయ దారుడు అనేక ఇక్కట్లకు గురిఅవుతున్నాడు. ప్రభుత్వం ప్రత్యక్ష, పరోక్షపు పన్నులు వేయడంవల్ల వారికి పన్నులభారం అధికంగా ఉన్నది; **Land revenue, surcharge, cesses** మున్నగు అనేకమైన ప్రత్యక్షపు పన్నులు ఉన్నాయి. వీటితోపాటు రైతులకు పైకితెలియని **indirect taxes** చాల ఉన్నాయి. **Purchase tax, excise duty** ఇటువంటివి ఉండటంవలన వారికి భారం ఎక్కువయినది. **Sugarcane** టన్ను ఒక్కంటికి 5 రూపాయలు; బస్తాకు 25 రూపాయలు **indirect tax** ద్వారా ఎకరానికి 200 రూపాయిలు చెల్లించ వలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల రైతులు **cost of production** పోగా సరైనలాభం పొందడానికి అవకాశం లేకుండ ఉన్నది. **Direct, indirect taxes** ఎక్కువైనవాటిమీద మంత్రిగారు తగ్గించుటకు ఆలోచించవలసి యున్నది. ఈనాడు పన్నులభారం ఉన్నది. పొగాకు, మిర్చి, వేరుసెనగ మున్నగువంటలు పండించేవారికి ఎక్కువగా పన్నులభారం ఉన్నది. ఈ సంవత్సరం వేరుసెనగ మున్నగు పంటలపై పన్ను మినహాయించారు. అందుకు నేనభినందనములు తెలుపుతున్నాను. మిర్చిమీదకూడ మినహాయిస్తే రైతాంగానికి సుఖువుగా ఉంటుందని ప్రభుత్వం శ్రద్ధవహించి తగ్గించాలని కోరుతున్నాను.

గుంటూరు జిల్లాలోని రైతులలో పొగాకుకు సంబంధించిన సమస్యలున్నాయి. వారి ఆక్రందనాలు విని, ఆ సమస్యలు పరిష్కరించడానికి ఆర్థిక మంత్రిగారు, అప్పటి వ్యవసాయశాఖమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ వహించారు. వారు కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారిని తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించి రైతులను రక్షించారు. అందుకు వారిని నేనభినందిస్తున్నాను. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించే ప్రభుత్వ విధానాన్ని నేనభినందిస్తున్నాను.

ఆంధ్రదేశంలో **perishable crops** వున్నాయి. మామిడిపండ్లు, అరటి పండ్లు, **Cashew nuts** మొదలైన వాటిని, సుమారు రెండు మూడు కోట్ల రూపాయిల విలువగల వాటిని, ఇతరరాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాము. సకాలంలో రవాణా సౌకర్యాలు లేక, వేగన్లు సప్లైకాక, ఇవి ఎప్పటికపుడు పాడై రైతాంగం చాల కష్టనష్టాలకు గురిఅవుతున్నారు, కాబట్టి వ్యవసాయశాఖా

నాయకులు [illegible] ప్రభుత్వం [illegible] [illegible] గ్రామాల్లో వ్యవసాయ [illegible] ప్రత్యేక [illegible] ఉందని, దానిని గుర్తిస్తారని ఆశిస్తున్నాను. [illegible] పరిస్థితి [illegible] ప్రభుత్వం బడ్జెటు వెలువడినంతనే [illegible] [illegible] [illegible]. వారితో చాల నిరుత్సాహం వచ్చింది. [illegible] ఎక్కువ పనున్న పఠించడంవల్ల అధి [illegible] [illegible] కలిగించడంలో [illegible] నిరుత్సాహం కలుగడానికి దారి తీసింది. ఆ బడ్జెటు [illegible] వ్యవసాయ [illegible] మంత్రి అధి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వల్లవుల్లు, ఆయిల్ [illegible] [illegible] పన్నును మనపై యింటి [illegible] మంత్రిగారు ప్రత్యేక [illegible] [illegible] ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపవలసిందని [illegible]. [illegible] వ్యవసాయ [illegible] ఎంతో [illegible]. [illegible] [illegible] రాష్ట్రాలకంటె ఎక్కువ [illegible] [illegible] [illegible] [illegible] చేస్తున్నాము. అందువల్ల మన [illegible] [illegible] [illegible] పాత్ర ఉంది. మనకు దాదాపు 10 లక్షల టన్నుల [illegible] [illegible] లక్షల టన్నుల ఎరువులు మాత్రమే వస్తే అవుతున్నవి. అంటే [illegible] [illegible] వాటిలో దాదాపు [illegible] మాత్రము [illegible] [illegible]. [illegible] వ్యవసాయ రాష్ట్రము [illegible] ఎక్కువ [illegible] [illegible]. వాటిని రైతులకు సక్రమంగా సహకార సంఘాలద్వారా [illegible] [illegible] వలసిఉంది. గుంటూరు జిల్లాకు 30 వేల టన్నుల రసాయనిక ఎరువులు [illegible] ఉండగా 7 వేల టన్నులు మాత్రమే, అంటే [illegible] దానిలో నాలుగో వంతు మాత్రమే, కేటాయించడం జరుగుతున్నది. మంత్రిగారు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి, వ్యవసాయ విషయములో ప్రసిద్ధి [illegible] గుంటూరు జిల్లాకు ఎక్కువ ఎరువులు కేటాయింపు [illegible] [illegible] వలసిందిగా కోరుచున్నాను. ఇదే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ [illegible] [illegible] అవసరాలు తీరడానికి వీలుగా [illegible] [illegible] ఎరువుల ఫ్యాక్టరీని [illegible] చేయనున్న సంగతి చెప్పవలసిఉంది. ఈ ఫ్యాక్టరీని త్వరగా స్థాపించవలసి [illegible] రము. ఇటీవల అనేక సందర్భాలలో ఫోర్డు ఫౌండేషన్ ఆధ్వర్యము క్రింద [illegible] ఇండో-అమెరికన్ ఒడంబడిక ప్రకారమే రైతునాయకులను, రైతు బిడ్డలను ఇతర దేశాలకు పంపుతున్నారు. ఆంధ్రరాష్ట్రం పూర్తిగా వ్యవసాయక రాష్ట్రమే అయినప్పటికీ ఒకరిద్దరిని మాత్రమే ఇక్కడ నుంచి పంపించడం జరుగుతోంది. విదేశాలలోని వ్యవసాయ విధానాలను పరిశీలించడానికి అక్కడ మన రైతులకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి వీలుగా ఇంకా ఎక్కువ మందిని వ్యవసాయిక రాష్ట్రం అయిన మన రాష్ట్రం నుంచి పంపించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఆంధ్రదేశం లోని రైతాంగాన్ని అనేక సమస్యలు ఎదుర్కొం

తున్నాయి. వాటిని సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించ డానికి రైతు నాయకులతోను, రైతు సమస్యలతో అనుభవం ఉన్న ప్రముఖుల తోను కూడిన ఒక సంఘాన్ని రాష్ట్రస్థాయిలో నియమించి, రైతాంగం సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని నా ఉద్దేశం. గుంటూరు జిల్లాలో మరొక సమస్య ఉంది. వాణిజ్యపంట అయిన మిరపకాయల విషయంలో ప్రభుత్వం సదుద్దేశంతో రెగ్యులేటెడ్ మార్కెటు కావాలని పెట్టింది. కాని అక్కడ ఉండే వసతులను బట్టి మార్కెట్టు ప్రస్తుతం అక్కడ అందుకు వీలుగా లేవు. దీనిని ఈ సంవత్సరానికి వాయిదా వేసి, సమగ్రంగా అన్ని వసతులను రైతులకు కలిగించే పరిస్థితులున్నప్పుడు పెడితే బాగుంటుందని మనవిచేస్తూ ఆవిధంగా మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం - రిజర్వుడు) : అధ్యక్షా, వ్యవ సాయశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు నేను బలపరుస్తూ కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మన రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చెందినందుకు అభినందిస్తున్నాను. అయితే రాష్ట్రంలో ఆహారపదార్థాల ధరలు విపరీతంగా ఉన్నాయి. రోజురోజుకు అవి పెరిగి పోతు న్నాయి. పాడిపంటలు కలిగిన రాష్ట్రం అని పేరు పొందిన మన రాష్ట్రంలోనే ధరలు ఈ విధంగా పెరిగిపోవడం ఎందువల్లనో ఆలోచించాలి. వ్యవసాయం విషయంలో ముందుకు పోతున్నామని చెబుతూ, ఆహారధాన్యాలధరల పెరుగు దలను అరికట్టలేకపోవడంవల్ల ప్రజలు ఆహారాన్నే కొనుక్కోలేని పరిస్థితిలో పడ్డారు. సేరు పది అణాలుపైగా తీసుకుంటున్నారు; ఎస్తాకు రు 60 లు తీసుకుంటున్నారు. ఆహారధాన్యాలను కొనుక్కుతినేవారు 75% మంది ఉంటారు. పెరిగిపోతున్న ధరలలో నిత్యజీవితం గడపడమే వారికి చాల కష్టంగా ఉంటోంది. ఎన్నో పథకాలను వేస్తున్నా వారి కష్టాలను పరిష్కరించ లేక పోతున్నాము. రాష్ట్రంలోని పేదవారు ఆహారపదార్థాలను కొనుక్కోలేక పస్తులు పడి ఉంటున్నారు; వారి కుటుంబాలు కష్టపడుతున్నారు. ఈ ధరలను అరికట్టకపోతే ముందు పరిస్థితి మరీ అధ్వాన్నం కాగలదు. రైతులకు ఎరువు లను సప్లయి చేయడం విషయంలో చాల అన్యాయం జరుగుతోంది. బండి పట్టాలు కాని అమ్మోనియా సల్ఫేటు కాని రైతులకు సక్రమంగా అందడం లేదు. పలుకుబడి వున్నవారికే అవి లభిస్తున్నాయి. పేదరైతులకు లభించడం లేదు. విజయనగరం తాలూకాలో కో-ఆపరేటివ్ సొసైటీద్వారా ఎరువులను సప్లయి చేస్తున్నారు. నేను అక్కడకు అనేకమంది పేదరైతులను తీసుకువెడితే, నా దగ్గరమాత్రం శాసనసభ్యులు రైతులను తీసుకురాకూడదని అప్రెసిడెం టుగా అంటారు. చివరకు అవి డబ్బు ఉన్నవారికే లభిస్తున్నాయి. ఈ సొసై

టీల మూలంగా రైతులు చాల కష్టాలు పడుతున్నారు. జిల్లా అధికారులతో ఈ విషయం చెప్పాము. వారు స్వయంగా వచ్చి దగ్గర ఉండి కొంతమంది పేదరైతులకు సప్లయి చేసారు. జిల్లా అధికారులు కలుగ చేసుకోకపోతే పేద రైతులకు గత్యంతరం ఏమిటి? దేశానికి వెన్నెముక అయిన రైతులకు ఇటు వంటి అన్యాయాలు జరుగకుండా అనేక సౌకర్యాలు కలిగిస్తేనే కాని అధికా హారోత్పత్తి చేయుటానికి ముందుకు రారు. ఈ సొసైటీలలో ప్రజాప్రతినిధిని కూడా ఒక్కరిని వేసినట్లయితే ఇటువంటి అన్యాయాలు జరుగవని నాకు నమ్మకం ఉంది.

ఇక పోతే అక్కడ బావులు ఇవ్వడంలోను బండిఎడ్ల లోన్సు ఇవ్వడం లోను చాల అన్యాయం జరుగుతున్నది. గ్రామాధికారులకు సర్టిఫికేటుకి 10 లేక 15 రూపాయలు ఇవ్వాలి. గ్రామాధికారుల సర్టిఫికేటు తీసుకునిప్పు డైరెక్టుగా లోన్సు తాలూకా ఆఫీసులో తీసుకుందామంటే బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు సంతకం కావాలంటారు. అదికాకుండా రివిన్యూ ఇన్‌స్పెక్టరు ఇంక్వయిరీలో అనేకమైన అవకతవకలు జరిపిస్తారు. ఈ విధముగా మామూలుగా కాగితాలమీద రిపోర్టు వ్రాయడమేతప్ప పేద రైతులకు డబ్బు లభించడంలేదు. రైతులు కష్టపడి ఆహారమును పండిస్తున్నారు. వారికి ఎరువులను అందజేయకపోతే వారు పండించలేరు, ఆహారకొరత తీర్చలేరు. దానివల్ల ఏట్టి పరిస్థితులు వస్తాయోనని భయముగా ఉంది. అందుచేత ఒక పథకంవేసి వ్యవసాయానికి సమయంలో ఎరువులను రైతుకు అందజేసినట్లయితే దేశం ముందుకు పోవడానికి అభ్యంతరం లేదు. అది గట్టిగా ఆలోచించాలి. జిల్లా అధికారులకు కో-ఆపరేటివ్ సొసైటీవారికి తాఖీదులు పంపించి అన్యాయం జరగకుండా రైతులు దరఖాస్తు పెట్టిన పదిహేను రోజులలోనో నెలరోజులలోనో వారికి బండిఎడ్ల లోన్సు, ఎరువులు అందజేయకపోతే వ్యవసాయం కుంటు పడుతుంది. ఆ ఏర్పాటులు చేయకపోతే అధిక ధరలను అరికట్టించడానికి వీలుండదు. తరువాత, వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలు ఉండాలి. వారి ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించాలి. మంత్రులు గ్రామాలలో పర్యటించేటప్పుడు వ్యవసాయకూలీల ఆర్థిక పరిస్థితులు గమనించే ఉంటారు. బడ్జెటుపై చర్చ సందర్భంలో మాటలాడినంత మాత్రం చేతనే వారి ఆర్థిక పరిస్థితి బాగుపడదు. వ్యవసాయ కూలీలు మన రాష్ట్రజనాభాలో ఎక్కువగా ఉన్నారనుకుంటాను. రాబోయే 61 వ సంవత్సరం నాటికైనాసరే వారికి కనీసవేతనాలు నిర్ణయించి వారి జీవనపరిమితి పెంచాలని మనవి చేస్తున్నాను. ధరలు పెరుగుతున్న ఈ రోజులలో వారి కుటుంబాలు ఏ పరిస్థితులలో ఉన్నాయో సరిగా అర్థం కావడంలేదు. హైదరాబాదు నగరంలోనే కొంతమంది కార్మికులను

చూస్తున్నాం. కూలి చేసుకుని జీవించేవారు వారికివచ్చే రూపాయలతో ఏం బియ్యం కొనుక్కుంటారు, రసవర్గాలు ఏం కొనుక్కుంటారు. చింతపండుధర చూస్తే శేరు 1-12-0 చొప్పున అమ్ముతున్నారు. మిర్చి తీసుకుంటే మొన్నటి వరకు కుంచం నాలుగు రూపాయలు అమ్మినారు. పేద ప్రజానీకం కొనుక్కునే సరుకుల ధరలు పెరగడం జరుగుతున్నది. వాటికొరత చాల ఉన్నది. ప్రజలుమాత్రం చాల కష్టాలు పడుతున్నారు. వారి కష్టాలను తొలగించడానికి మంత్రిగారు తగుచర్య తీసుకోవాలి. పెరిగిపోతున్న ధరలను అరికట్టాలని మనవి చేస్తున్నాము. అయిదెకరాలు, మూడెకరాలు భూమిఉన్న చిన్నరైతులకు బావుల సబ్సిడీలు, ఎరువులు, ఎడ్లలోన్సు, లభించేటట్లు సహకారం ఇవ్వడానికి పూనుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : అధ్యక్షా, మన వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తూ ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఆహార ధాన్యాలను అదనంగా పండించాలని ప్రభుత్వం ప్రజలకు చెప్పడం జరుగుతున్నది. అయితే రైతుల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఎంతవరకు ప్రయత్నం చేస్తున్నది అన్న విషయంగురించి కొంచెం సమగ్రంగా ఆలోచించినట్టుగా ఉంటే రైతుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం సంసిద్ధముగా లేదేమోనని తోస్తున్నది. ప్రధానంగా రైతులకు పెట్టుబడికావాలి. ఆ పెట్టుబడి కూడ సకాలంలో ఇవ్వాలి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న రైతులకు సాలుకు 150 కోట్ల రూపాయలు ఋణం కావలసి ఉంటుందని అంచనా వేశారు. కాని ఇవ్వాళ ప్రభుత్వం సమకూరుస్తున్న ఋణం ఏమిటని ఆలోచిస్తే సహకారసంఘాల ద్వారా యిస్తున్నఋణం ఒకటి, తక్కావీ ఋణాలు ఒకటి. ఇవన్నీ కలిసి 17-18 కోట్ల రూపాయల కంటె మించిలేదు. అంటే రైతులకు కావలసినది 150 కోట్ల రూపాయలు అయినప్పుడు మనం సమకూరుస్తున్నది 17-18 కోట్ల రూపాయలకంటె ఎక్కువలేదు. అందువల్ల రైతు ఏవిధముగా తన వ్యవసాయాన్ని సామర్థ్యముగా నిర్వహించడానికి సాధ్యపడుతుంది అన్న విషయం ప్రభుత్వం పరిశీలించాలి. ఇవ్వాళ సహకార సంఘాలను వ్యాప్తిచేయాలి, పెట్టుబడిని సమకూర్చాలి అన్న ఆలోచనలే జరుగుతున్నాయి తప్ప యీనాడు రైతులలో నూటికి పదిమంది రైతులకు కూడ సహకార సంఘములద్వారా ఋణం లభించడం లేదు. ఒకవేళ లభించినా చాల దారుణమైన వడ్డీలకు, విపరీతమైన వడ్డీలకు ప్రభుత్వంనుంచి వస్తున్నది. సహకారసంఘాల ద్వారా ఎందుకంటే రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రైతులకు ఇచ్చే లోన్సుమీద నూటికి 1-8-0 మాత్రమే వసూలు చేస్తున్నారు. కాని ఆ తరువాత స్టేటు కో-ఆపరేటివు బ్యాంకు వారు మరికొంత

కలుపుతారు. ఆ తరువాత డిస్ట్రిక్టు కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకువారు మరి కొంత కలుపుతారు. ఆ తరువాత గ్రామాలలో ఉండే పరపతి సంఘంగాని ప్రైమరీ కో-ఆపరేటివు క్రెడిటు సొసైటీ మరికొంత కలుపుతుంది. రైతుకి తీరా డబ్బు చేరేసరికి 6-4-0 వడ్డీ, కొన్ని సందర్భాలలో 7-8-0 వడ్డీ అవుతుంది. ఎందుకు ఇంత **Long chain of middlemen** ఉండాలి? మధ్యవర్తు లందరిని తప్పించి రైతుకు సరసమైన వడ్డీకి అప్పులు ఇప్పించడానికి సహకార ఉద్యమం ప్రవేశపెట్టినామని ఒకవైపున చెబుతూ సహకార ఉద్యమంలోనే మితిమీరిన మధ్యవర్తకులను ప్రవేశపెట్టి అవతల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1-8-0 వడ్డీకి తీసుకున్న డబ్బును రైతుకు చేర్చేటప్పుడు 6-4-0 అవుతుంది, కొన్ని సందర్భాలలో 7-8-0 అవుతుంది. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా అని అడుగుతున్నాను. ప్రభుత్వంముందు అలాంటి ప్రతిపాదన ఉందా అని అడుగుతున్నాను. దురదృష్టం, ఎప్పుడు ఏ ప్రతిపాదన ఇచ్చినా డిపార్టుమెంటు ఎగ్జామిను చేయదు. దానికి సంబంధించిన శాఖవారైనా ఎగ్జామిన్ చేస్తున్నారా అనేది మాకు తోచుబడి కావడంలేదు. అందుచేత పెట్టుబడికి సంబంధించిన సమస్యను పరిష్కారం చేయలేకపోయారు. ఇక ఎరువులనుగురించి చెప్పాలి. నిజమే, రసాయనిక ఎరువులు మనకు చాలినంత లభించడం అసాధ్యం, అయినా ప్రయత్నం చేయాలి, అదనంగా రాబట్టడానికి, పచ్చిఎరువులను ప్రత్యామ్నాయంగా వేయవలసినదిగా సలహాలు చెబుతారు. దీనికి **acreage** నిర్ణయం చేస్తారు. ప్రతి ప్రాంతమునకు చాలినంత రసాయనిక ఎరువు లభించడంలేదు. పచ్చిఎరువును కేటాయించిన తరువాత నీళ్లుఇచ్చే దాత ఎవరు? **P. W. D.** అధికారులకు వ్యవసాయశాఖవారు చెబితే **P. W. D.** అధికారులు వినరు. పచ్చిఎరువులు వేయడానికి సంసిద్ధపడిన రైతులకి సకాలంలో నీరు ఇవ్వకపోవడంవల్ల పచ్చిఎరువులు వేసి అదనంగా పెంపకం చేయడం సాధ్యం కాకుండా పోతున్నది.

డిపార్టుమెంటుకు, డిపార్టుమెంటు మధ్య డిస్ట్రిక్ట్ లెవెల్ లో కాని, స్టేట్ లెవెల్ లో కాని సరైన సమన్వయంలేదు. కోఆర్డినేషన్ కమిటీలు వున్నాయి, ప్లానింగ్ కు సంబంధించినంతవరకు. అలాగే జిల్లాలలో కలెక్టరు వున్నారు. జిల్లా ఆఫీసర్లను ఒకసారి సమావేశపరచి వారికి కావలసిన సమస్యల గురించి చర్చించటం కద్దు. కాని ఇవాళ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును జిల్లా కలెక్టరు ఒక ప్రశ్న వేస్తే ఆయన సూపరింటెండెంట్ ఇంజనీరు వైపు చూడాలి. సూపరింటెండెంట్ ఇంజనీర్ చీఫ్ ఇంజనీరు వైపు చూడాలి. చీఫ్ ఇంజనీర్ సెక్రటేరియట్ వంక చూడాలి తప్పితే అంతకంటే అదనంగా ఏమి జరగటంలేదు. ప్రాపర్ కోఆర్డినేషన్ను తీసుకువచ్చేదానికి సరైన ప్రయత్నము ఏమీ జరగటం

లేదని చెప్పటానికే వచ్చి ఎరువుల పంపకం సరిగా జరగటంలేదని నేను చెబుతున్నాను.

ఈనాడు ఎరువుల పంపకం చాల అధ్వాన్నంగా వుంది. కర్నూలులో వుండగా టెండర్ ఫారమ్స్ వుండేవి. వాటిలో వ్యక్తులకు విపరీతమైన లాభాలు వస్తూండేవి. అప్పుడు గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండేవారు. వారిని పార్టీ మీటింగ్‌లో ఈవిషయం గురించి గట్టిగా అడిగాము. టెండర్ ఫారమ్స్ పెట్టి వారికి ఎందుకు లక్షల రూపాయల లాభం కలుగజేయాలని అడిగాము.

మిస్టర్ స్పీకర్ : పార్టీ మీటింగ్‌లో జరిగే విషయాలు, చర్చలు ఇక్కడ చెప్పకూడదు.

శ్రీ ప్రగడ కోటయ్య : అప్పుడు నిర్ణయం చేశారు.

మిస్టర్ స్పీకర్ : ఏదైనాసరే, పార్టీసంగతులు విడిచిపెట్టాలి.

శ్రీ ప్రగడ కోటయ్య : సరే. ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ఎరువులను పంపకం చేస్తోంది. కాని అది క్రమంగా జరగటంలేదని అందరు బాహాటంగా అంగీకరిస్తున్నదే. దానిని సరిచేయటానికి మార్గం వున్నదా అనే విషయం ఆలోచించాలి. అక్కడవున్న మేనేజిమెంట్ వల్ల అలా జరుగుతున్నదా? లేక అక్కడ వున్న సిబ్బంది వల్ల జరుగుతున్నదా ? లేక రైతుల యొక్క ఆతృత వల్ల జరుగుతున్నదా ? రైతులకు ఎరువులను ఏవిధంగా అందచేయాలి ? అని ఆలోచించినపుడు ఆహారధాన్యాల సేకరణకు, ఎరువుల పంపకానికి ముడి పెడితే తప్ప ఇది క్రమంగా జరగదేమోనని అనుకొంటున్నాను. ఎరువులు ఒక బస్తా 39 రూపాయిలు వున్నదానికి ఓపెన్ మార్కెట్టులో— దానినే బ్లాక్ మార్కెట్ అనండి—70 రూపాయలకు అమ్ముతున్నారు. అహార ధాన్యాలు బస్తా ధర 26, 27 రూపాయలు వున్నప్పటికి ఆథరైజ్డ్ ప్రైస్ 19 రూపాయలు మాత్రమే వుంది. మార్కెట్టులో 27 రూపాయలకు అమ్ముకొనటానికి అవకాశం వున్న ఆహారధాన్యాలను రైతు ఆథరైజ్డ్ ప్రైస్ 19 రూపాయలకే ఇవ్వవలసి వస్తున్నది. ఈ ధాన్యాన్ని ప్రభుత్వం హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో ఫైర్ ప్రైస్ షాప్స్ పెట్టి పంపకం చేయాలనే ఆశయాన్ని ప్రకటిస్తున్నది. అది ప్రభుత్వ లక్ష్యంగా కన్పిస్తున్నదే తప్ప అది ఆచరణలో పెట్టటం సాధ్యమా కాదా అనే విషయాన్ని బాగా యోచించటంలేదు. ఆహార ధాన్యాలను ఆథరైజ్డ్ ప్రైస్‌కు ప్రొక్యూర్ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమయితే రైతుకు అవసరమైన ఎరువును కూడ ఆథరైజ్డ్ ప్రైస్‌కే అందచేయండి. అప్పుడే తగిన ఆదాయం లేక బాధపడుతున్న ప్రజలందరకూ ధాన్యాన్ని న్యాయమైన ధరకు పంపకం చేయటం సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను. అప్పుడే బ్లాక్

మార్కెటింగ్ లేకుండా పోయిందని చెబుతున్నాను. ఆహార సుండలాన్ని ప్రత్యేకంగా చెయ్యలేము. కాబట్టి మిల్లర్సుకు మాత్రమే ఆహారధాన్యాలు ఇస్తే వాటిని తెచ్చి పంపకం చేస్తామని చెప్పడానికంటే ప్రొక్యూర్‌మెంట్ ఎక్కడ చేయాలి? ఏవిధంగా చేయాలి? అని ఆలోచిస్తే దానికి కొన్ని సూచనలు నేను ఇస్తాను. 5 ఎకరాలలోపు వున్న సన్నకారు రైతులను మినహాయించండి. 5-10 ఎకరాల మధ్య గలవారి నుండి ఎకరానికి ఒక బస్తాచొప్పున వసూలు చేయండి, పది ఎకరాలుపైన గలవారి నుండి ఎకరానికి రెండుబస్తాల చొప్పున అథరైజ్డ్ ప్రైస్ ప్రకారమే వసూలుచేయండి. ఆవిధంగా సేకరించండి. మిల్లర్స్ 27 రూపాయలకు కొంటుంటే వారిదగ్గర నుండి అథరైజ్డ్ ప్రైస్‌కు తీసుకొంటామని చెబితే వారు నష్టపడిన డబ్బు అంతా యింకా వారివద్ద మిగిలివున్న ధాన్యాన్ని అధిక ధరలకు అమ్ముకొని ప్రజలను దోచుకోవలసినదని పరోక్షంగా చెప్పినట్లే అవుతుంది. దేశంలో పేదప్రజలు వున్నారు. వారికి నికరాదాయం లేదు. దానికితోడు ఆహారధాన్యాల ధరలు అందుబాటులో లేకుండావున్నాయి. అలాంటి ప్రజలకు సహాయపడటం మన విధ్యుక్తధర్మం. ఈ శాసనసభ్యులలో చాలామంది రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు; హెచ్చు ధరలను భరించే ప్రజలు దేశంలో వున్నప్పటికీ, మైనారిటీ వర్గాలను నిర్లక్ష్యంచేయటం తగదని, అది మెజారిటి వర్గానికి ప్రమాదమనీ చెబుతూ చివరిసారిగా మరల యింకొకసారి 5 ఎకరాలలోపు రైతులను మినహాయించి, 5-10 ఎకరాలమధ్య నున్నవారి నుండి ఎకరానికి ఒక బస్తా, 10 ఎకరాలకుపైన గలవారినుండి ఎకరానికి రెండు బస్తాలు అథరైజ్డ్‌ప్రైస్ ప్రకారం ప్రొక్యూర్ చేసి దేశంలో పంపకం చేయాలని కోరుతూ, ఎరువును సప్లయి చేసేటప్పుడు ఒక బస్తా ఎమ్మోనియమ్ సల్ఫేటుకు రెండు బస్తాల ధాన్యాన్ని తీసుకొనిఅయినా ఎరువులను రైతులకు సప్లయి చేయించాలని మంత్రిగారికి మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

***శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి)**: అధ్యక్షా, మంత్రిగారు ఎగ్రికల్చరల్ డిమాండును ప్రవేశపెడుతూ దానిలోగల లోట్లను గురించి వివరంగా చదివి వినిపించారు. ఇక అన్ని రంగాలలో వారు చేసే కార్యక్రమములను కూడ వారు వివరించారు. వారెంత కృషి జరుపుతున్నప్పటికి అది గ్రామసీమలలో కొన్ని ఇబ్బందులను కల్గిస్తున్నది. అది మంత్రిగారి దోషంఅని కాని, ఆఫీసర్ల దోషంఅని కాని నేను చెప్పడంలేదు. ఇంప్లిమెంట్ చేసే విధానంలో కొన్ని పొరబాట్లు జరుగుతూ వుంటాయి. వాటిని సవరించుకొనవలసిన అవసరం వున్నది. వ్యవసాయమునకు సంబంధించి గతంకంటే మనం ఇప్పుడు కొంత అభివృద్ధి సాధించినమాట వాస్తవమే. కాని మన రిసెర్చి స్టేషన్‌లో పెట్టవలసినంత డబ్బు పెట్టటం జరగలేదని నేను చెబుతున్నాను.

(*Srimathi T. Lakshmi Kanthamma in the Chair*)

మన స్టేటులో దాదాపు 58 రిసెర్చి స్టేషనులు పనిచేస్తున్నాయి. భూసారం చెడిపోతే ఎలా బాగుచేయాలి ? ఏ రకమైన విత్తనాలు ఏ భూమికి వేస్తే పంట బాగా పండుతుంది ? అనే విషయాలను అక్కడ పరిశోధనలు చేసి తెల్సుకుంటారు. అక్కడ ఆఫీసర్ల పాత్ర ఎంత వుండాలో అంత వుండటంలేదని చెబుతున్నాను.

ఎందుకంటే, చాలాకాలమునుంచి ఈ **Research Stations** పనిచేస్తున్నవి. కాని వాటినుంచి సత్ఫలితాలు ఏమీ కనబడడము లేదు. వీటియొక్క వృద్ధికోసము చాలా డబ్బు ఖర్చుచేస్తున్నారు. కాబట్టి యింకా ఎక్కువ కృషి ద్వారా, పరిశోధనల ద్వారా ఫలితములు తృప్తికరముగ వచ్చిఉండేవి. తరువాత వరిపంటల విషయములో **Japanese method of cultivation** మన రాష్ట్రములో చాలాచోట్లలో ప్రవేశపెట్టి యున్నారు. చాలామంది మిత్రులు ఆ పద్ధతి ద్వారా ఎక్కువ లాభదాయకముగ లేదని అన్నారు. కాని మా తెలంగాణా ప్రాంతములో మాత్రం ఎక్కడెక్కడ అయితే ఈ **Japanese method of cultivation** అవలంబిస్తున్నారో, ఆయా చోట్లలోను, బ్లాకు ఏరియాలలోను సక్రమముగానే నడుస్తున్నవని చెప్పుకోవచ్చు. మనం ఎక్కువ వరిపంటను సంపాదించాలంటే, విత్తనములు చల్లి, నాదువేసే పద్ధతికంటే జపనీసు పద్ధతి వల్లనే ఎక్కువ ఫలితమును అనుభవిస్తున్నాం. కాబట్టి ఈ **Japanese method of cultivation** నే ఎక్కువగ **improve** చేస్తే బాగా ఉంటుంది. ఇది **research stations** ద్వారా జరిగే పరిశోధనలవల్ల కలిగే ఫలితమా అంటే అదేమి కాదు. అదికాదు పద్ధతి. **Japanese method** ను ఎక్కువగ వ్యాపింపజేస్తున్నామే కాని **research** వారి పరిశోధనలవల్ల కలిగే ఫలితములు, లాభములు మనకు ఏమంత ఎక్కువ అని అనిపించడములేదు.

తరువాత తెలంగాణా ప్రాంతములో ఎక్కువగ మెట్టపంటలు వేయడం కద్దు. ఇప్పటికి అయిదారు సంవత్సరములుగా మెట్టపంటలు చాలా మటుకు దెబ్బతింటున్నవి. జొన్నకాని, ప్రత్తికాని, వేరుశనగ కాని అన్నికూడ దెబ్బతింటూనే ఉన్నవి, దీనికి కారణములు ఏమిటో తెలియదు. నాకు తెలిసినంతవరకు ఒకేఒక కారణము కనబడుతున్నది. రానురాను భూసారము తగ్గిపోయింది. అందువల్ల పంటలు తగ్గిపోయినవి. **Chemical manures** వేసి అయినా భూసారము బాగుచేద్దామని అనుకుని, అది సాధ్యపడుతుందని **manures** వల్ల భూసారము పెరుగుతుందని నమ్మేవాళ్ళతో నేను ఏకీభవించను. అందులో నాకు నమ్మకము లేదు. అయితే ఏమిచేయాలి అనే విషయము వస్తుంది. దీనికి చేయగలిగింది ఒక్కటే అని అంటున్నాను. మా ప్రాంతములో రైతులు అనుకునేది

చెబుతున్నాను. పెద్దపెద్ద ఖండములున్నవారు యికముందు కుష్కి పంటలు వేయకుండా విడిచివేసి alternative పద్ధతిని అవలంబించాలని అంటున్నారు. ముఖ్యంగా మా కరీమ్‌నగర్ జిల్లా పరిస్థితి చెబుతున్నాను. Alternative పద్ధతి అంటే animal husbandry ని పెంపొందింపచేయాలని, అందులో ముఖ్యంగా పశుపోషణ ఎక్కువ చేయాలని అనుకుంటున్నారు. నాఅభిప్రాయముకూడ అదే. పశుపోషణ జరిగితే, పాలు, వెన్న, మీగడ వగైరాలు తయారుచేసి మార్కెటుకు పంపవచ్చు. పశువులకు గడ్డికోసం కొంతభూమిని బంజరుగ విడిచిపెట్టాలి. ఆ విధముగ అయిదారు సంవత్సరములు జరిగితే భూసారము తప్పక పెరుగుతుంది. విదేశాలలో కూడ వెన్నకు ఎక్కువ మార్కెటు ఉన్నది. ఈలాంటి alternative పద్ధతి ద్వారా ఎక్కువ లాభములను సంపాదించవచ్చు. Soviet union లో కూడ పశుపోషణే ఎక్కువగ చేస్తున్నారు. పాలు, వెన్న, మీగడ ఆహారమునకు బలమైనవి గనుక మెట్ట భూములలో జొన్న, వగైరాలు పండించేదానికంటే animal husbandry ని వృద్ధిచేయడమే మేలు అని అభిప్రాయ పడుతున్నాను. దీనివల్ల మార్కెటింగు సౌకర్యాలుకూడ వృద్ధిచేసుకోవచ్చు. భూసారము పెరిగిన తరువాత మరల పంటలు పండించుకోవచ్చు. అంతవరకు animal husbandry ని వృద్ధిచేయడము మంచిది. ఇలాంటి alternative పద్ధతి అవలంబించడము మంచిది.

తరువాత పండ్లతోటలు మన రాష్ట్రములో ఎక్కువ పెంచుతున్నారు. Fruit Research Stations కూడ ఉన్నవి. ఈ Research Stations క్రింద 7 లక్షల యాభై వేలు, మూడు లక్షలు మధ్య ఖర్చుచేస్తున్నామని అంటున్నారు. మామిడితోటలు మన దేశములో చాలా ముఖ్యమైన పంట. అట్లాగే అనాస, అంగూరు, (అనాబిషాహి) ఈ విధములైన పండ్లు దొరుకుతున్నవి. ఇంకను మన రాష్ట్రములో అనేక చోట్లలో అనేక రకములైన పండ్లు దొరుకుతున్నవి. తోటలు అభివృద్ధి చేస్తున్నారు. విదేశాలలో పండ్లకు మార్కెటు వున్నది. Fruit Research Stations ద్వారా fruit juice squash వగైరాలు వివిధ రకాలుగా తయారుచేసి మార్కెటుకు పంపవచ్చును. Research Stations వారి యొక్క కృషిఫలితముగ అధిక ఆదాయమును విదేశాలనుంచి సంపాదించవచ్చు, ఈ Research Stations ను జిల్లా పరిషత్తులకు, పంచాయతి సమితుల యాజమాన్యముక్రింద నడిపించటానికి వదిలి పెట్టాలి. ఇది చేస్తే, ఇదికూడ ఒక alternative method అని అనిపించుకుంటుంది. పశుపోషణ, మత్స్యపోషణ, పండ్లపోషణ యిలాంటివి అన్నీ వృద్ధికి తెచ్చుకుని లాభములు సంపాదించవచ్చు. కాబట్టి ఈ సూచనను అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

Fertilizer అక్కరలేదని నేను చెప్పడము లేదు. కాని ఇవి తరిభూములకు పనికిరావని నా అభిప్రాయము.

తరువాత ధాన్యాదుల ధరల విషయములో ఒక్క సంగతి మనవి చేస్తున్నాను. సభ్యులు చాలామంది ధరలు పెరిగిపోతున్నవని అన్నారు. ధరలను గురించి రైతులకు తగిన ఏర్పాట్లు చేశారని చెప్పారు. ధరలు పెరగడమువల్ల లేబరుయొక్క జీవనస్థాయి దెబ్బతింటున్నది. భూ సంస్కరణలు వస్తేగాని అది చేయరు. భూ సంస్కరణల ద్వారా పంటలు ఎక్కువగా పండిస్తే మంచిదే. భూస్వాములు ప్రతి గ్రామములోను ధాన్యమును **store** చేస్తున్నారు. భూస్వాములు లేబరుకు నాగుకు యిచ్చి మరల హెచ్చుధాన్యమును సంపాదిస్తున్నారు. భూసంస్కరణలు త్వరలో ప్రవేశ పెట్టకపోతే వ్యవసాయ కూలీలు, పారిశ్రామికులు వగైరాలకు వేతనములైనా ఇప్పించాల్సి ఉంటుంది. పూర్వము ఎప్పటినుంచో దినమునకు ఆరు కుంచముల ధాన్యము ఇస్తూవచ్చారు. అదే రేటున ఈనాడుకూడ యిస్తున్నారు. పూర్వము ధరలకంటే ఈనాటి ధరలు ఎంతో పెరిగిపోయినవి. అదేకూలితో ఈనాటి ధరలకుపెట్టి కొనుక్కొని తినవలెనంటే వారికి వచ్చే వేతనములు చాలవు. అందువల్ల ఈనాటి హెచ్చు ధరలు దృష్ట్యా లేబరుకు వేతనములు పెంచాలి. అందుకొరకు **Minimum Wages Act** ను సవరించ వలసి ఉంటుంది. **Agricultural labour** విషయములో కూడ ఈ ఆక్టు సవరణద్వారా, వారి జీవనస్థాయి పెరుగుతుంది. కొద్ది గుడ్డలు వగైరాలు కొనుక్కునే పరిస్థితిలో ఉంటారు. అందువల్ల ఈ ఆక్టును సవరించాల్సిన అవసరము ఉన్నదని అంటున్నాను. సరే. **Land Reforms** రావటానికి ఇంకా కొంతకాలము పట్టేటట్టుగా కనబడుతున్నది. అది రానంత వరకు **Non-agrarian section of the people** లాభము పొందుతూ ఉంటారని చెబుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) : అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నేను కొన్నిసూచనలు ప్రభుత్వానికి చేయ దలచుకున్నాను. ఈనాడు ధాన్యాదులకు ధరలు పెరిగిపోయినవని ఇక్కడ ఎసెంబ్లీలోను, బైట, ప్రజలలోను, పత్రికలలోను ఎక్కడ పట్టినా వింటున్నాము. ధరల పెరుగుదలవల్ల పట్టణములలో ఉండేవారికే ఎక్కువ కష్టములు ఉంటున్నాయని చాలామంది సభ్యులు తమయొక్క వ్యక్తిగత అభిప్రాయమును వెలిబుచ్చారు. ధరలు తగ్గేటట్లు చేయాలని అంటున్నారు. ధరలు తగ్గించటానికి ఏమిచేయాలి ? పల్లెలలో ఉండేవారి పరిస్థితి సంగతి ఎత్తుకోలేదు. వ్యవసాయముచేసే రైతులకు అవసరమైన పరికరములు, ఇతర వస్తువులకు ధరలు పెరగలేదా ? ధాన్యానికి ధరలు తగ్గించాలని అంటారు.

Cash Crops ధరలు అట్లాగేఉంచి **food grains** ధరలు తగ్గించాలా? ఆహార ధాన్యాదులు పండించేవారికి ఎక్కువగ ఆదాయము రావడములేదు. రైతులకు అవసరమైన వస్తువులకు ధరలు తగ్గించకుండా అట్లాగే ఉంచి, ధాన్యానికి ధర తగ్గించమని కోరడము **short sighted policy** అని అనుకోవాలి. ప్రభుత్వం ఈలాంటి **policy** ని అవలంబించే టట్లయితే, రైతులుతెలివితేటలు ఉపయోగించి **Cash Crops** ను ఎక్కువగ పెట్టుకుంటే ప్రభుత్వము మనలను ఎక్కువ గడ్డుపరిస్థితిలోనికి దించుతుందని మాత్రము నేను నమ్ముతున్నాను. తెలివితేటలు గల రైతులు **Cash Crops** ను ఎక్కువగా పెట్టుకుంటున్నప్పుడు, తిండికి ధాన్యాలు తక్కువగ పండిస్తూవుంటే దీనివల్ల ప్రజలకు తిండిలేకపోగా దేశమునకే అరిష్టము కలుగుతుంది. అందువల్ల తిండి గింజలకు ధరలు పెంచడము మంచి సిద్ధాంతముకాదు. తరువాత కూరల పండించే విషయమును గురించి ఎక్కువగా చర్చ జరిగింది. హైదరాబాదు ప్రాంతములో చుట్టుప్రక్కల ఎక్కువగ **vegetables**, ముఖ్యంగా **potatoes** పండిస్తూ ఉన్నారు. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వములో వ్యవసాయశాఖ ప్రయత్నమువల్ల, ముఖ్యంగా జహీరాబాదు తాలూకాలో **potatoes** పంటను ఎక్కువ **develop** చేశారు. ఇక్కడ పంటకొరకు **potatoes seeds, Simla** నుంచీ, మెట్టుపాలెంనుంచి కూడ తెప్పించేవారు. ప్రభుత్వ వ్యవసాయశాఖ వారు వ్యవసాయదార్లకు అక్కడినుంచి **seeds** తెప్పించి సప్లయి చేసేవారు. ఇటీవల ప్రభుత్వము ఆ **procedure** ను ఆపుజేసింది. అది ఆపినందువల్ల హైదరాబాదు, సికింద్రాబాదులో జరిగే వ్యాపారములంతా పెద్దపెద్ద వ్యాపారస్థుల చేతులలోనికి పోయింది. వ్యాపారస్థులు **potatoes** బస్తా ఒకటికి 25లకు 30 రూపాయలకు తెప్పించి, 60, 65, 70 ఈ ప్రకారము హెచ్చుధరలకు అమ్ముతు ఎక్కువగ లాభములు సంపాదించు కుంటున్నారు. ఈ విషయమును గురించి ప్రభుత్వము దృష్టికి తెస్తున్నాను. అదేమాదిరి మన ప్రభుత్వము వారు హైదరాబాదు పట్టణములోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడెక్కడైతే, **potatoes cultivation** జరుగగలదో, ఆయాప్రాంతాలకు మంచివి త్తనములు తెప్పించి సప్లయిచేస్తే, మనము **potatoes** కోసము బెంగుళూరుపైనను, మెట్టుపాలెంపైనను, ఆధారపడి ఉండనక్కరలేదు. ప్రభుత్వము ఈసూచనను గురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఈ **seeds** ను సప్లయి చేయమని ప్రభుత్వాన్ని కోరితే **Co-operative Society** ని ఒకదానిని ఏర్పాటు చేసుకుంటే సప్లయి చేస్తామని అన్నారు. దానికి పదివేలు రూపాయలు **share capital collect** చేశాము. సొసైటీని రిజిస్టరు చేయించుకున్నాము. తరువాత **Agricultural Director, Co-operative Registrar recommend** చేశారు. అది ఇప్పుడు ప్రభుత్వము లెవెల్లోనికి వచ్చింది. కాని ఇక్కడ ఏదో గోలుమాలు జరిగి చివరికి

ఎగగొట్టారు. **Secretariat** లెవెల్లో కాగితము వచ్చినప్పుడు ఏ గుమాస్తానో, సూపరింటెండెంటునో ఆఫీసునోటు మాకు వ్యతిరేకముగ వ్రాశారు. పూజారిని పట్టుకుంటేకాని దేముడు వరమివ్వడు అన్నట్లుగా, వాళ్ళను మేము పట్టుకోక పోవడమువల్ల, మీ సొసైటీకి **agricultural department** అప్పు ఇవ్వటానికి వీలులేదు అని జవాబు చెప్పారు మాకు అప్పు యివ్వమనికోరితే. **"Funds allotted to one department cannot be transfered to another department"** అని ఇలాంటి **objections** అన్నీ **raise** చేసి, ఈ సొసైటీకి అప్పు యివ్వము అన్నారు అయితే **individual** గా **Agricultural Department** మొదట్లో సప్లయి చేసినప్పుడు యిప్పుడు మాత్రము ఎందుకు ఇవ్వ కూడదు ? దీనిని గురించి అడిగితే, అవి **perishable goods** కాబట్టి, దానిని **Agricultural Department** వారే **deal** చేయాలి. అలాంటి వాటిమీద అప్పులు యివ్వటానికి వీలుకాదని అన్నారు. **Individuals** కు అయితే ఆస్తి ఉంటే, తాకట్టు పెట్టుకుని అప్పు ఇస్తారట. సొసైటీ పేరట ఆస్తిలేదని ఇవ్వ లేదట. తరువాత ఎప్పుడో రెండు నెలల తరువాత నలభై వేలు శాంక్షను చేశారు. అది అంతా జరిగే టప్పటికి **season** అంతా అయిపోయింది; సకాల ములో శాంక్షను రాకపోవడమువల్ల ప్రయోజనము లేకపోయింది. కాని, ఈ వ్యవసాయం చాలా విచిత్రమైంది. ఆ **season** మీద, ఆ **time** మీద ఆధారపడి ఉంటుంది. ఆ **time** అయిపోయిన తరువాత ఏమి చేసినగాని లాభము ఉండదు. **Individuals seeds** తీసుకొని రావాలంటె చాలాకష్టము. మొత్తము బీదర్ జిల్లాలో ఈ **seeds** కొరకు ఇచ్చేటటువంటి సొసైటీలు 12, 13 ఉన్నాయి. ప్రతి **individual cultivator** అక్కడనుంచి తీసుకొని రావా లంటె, ఒక్కొక్కరికి 40 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయలు వస్తుంది. ఆ **procedure** అంతా చాలా చిక్కుగా, ఇబ్బందిగా, ఉన్నది. **Department** దగ్గర డబ్బుఉన్నప్పటికినీ, **seeds** కొరకు రైతులకు ఇవ్వాలని, నడుమఉండే ఈ **procedure** వాళ్లకు అది అందకుండా చేస్తుంది. కనుక ఈ **procedure** ను మార్పుచేసి ఆ సొసైటీలకు సహాయం చేసేటటువంటి పరిస్థితులు ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత కోటారీలో ఒక లక్ష మామిడిచెట్లు ఉన్నాయి. ఒక గ్రామం లేదు. ఆ చుట్టుపట్ల అన్ని ప్రాంతాలలోను ఎన్నోలక్షల చెట్లుగల్గి మామిడి తోటలు, జామతోటలు, అరటితోటలు మొదలైనవన్నీ చాలా ఉన్నాయి. అంతేకాకుండా, ఒక వెయ్యిఎకరాలలో **Potato cultivation** జరుగుతూంది. **ginger,** ఉల్లిగడ్డ ఇవన్నీకూడా ఉన్నాయి. ఇవన్నీకూడా **perishable things.** కనుక అటువంటి **perishables** అక్కడ ఉన్నందువలన, అక్కడ ఒక **cold**

storage ఏర్పాటు చేసినట్లయితే, దానివల్ల లక్షల రూపాయలు ఆదాయము ప్రభుత్వానికి వస్తుంది, **cultivators** కు కూడా లాభము వస్తుంది. కనుక అటువంటి ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. తరువాత, మన ప్రాంతాలలో **potato cultivation** ఏదైతే జరుగుతూ ఉందో, దానికి **pest** వచ్చి నందువలన, ఆ పంట చాలాతక్కువ అయిపోయింది. ఊటీలో ఈ పంట **1 to 4 times yield** వస్తుంది. మసూరికన్నా, ఇంకా ఇతర ప్రాంతాలకన్నా మన ప్రాంతాలలో ఇది **1 to 8, 1 to 10 times** కూడా **yield** వస్తుంది. అటువంటి పరిస్థితులలో దానిని మనం **develop** చేయకుండా ఉండడం చాలా విచారకరం. దానికి ఏదైనా ఎరువు సూచించాలని నేను ఎన్నోసార్లు సలహా ఇచ్చినాగాని, ఆ **soil chemist** రిపోర్టు రాలేదనో, అది రాలేదనో, ఇది రాలేదనో, చెప్పి దానికి ఇంతవరకు ఏమీ సహాయం జరగలేదు, దానికి ఏదైనా రోగాలువస్తే, అటువంటిది రాకుండా పంటకు దెబ్బ తగులకుండా దానిని బాగ అభివృద్ధిపరచే కొరకు అక్కడ ఒక **Research Station** పెట్టినట్లయితే చాలా బాగుంటుంది. దీనికి ప్రత్యేకంగా ప్రభుత్వము డబ్బు ఖర్చుపెట్టవలసిన అవసరం కూడా లేదు. ఇదివరలో, అక్కడ ఉన్న రైతులు **Agriculture Department** ద్వారా, **Military** కి **potato supply** చేసి ఉండిరి. ఈ **Military** వాళ్లు **I. G.** లో **Department** కు డబ్బు ఇచ్చిఉండిరి. అదే **equal amount Department** రైతులకు ఇచ్చి ఉండెను. ఆ **I. G., O. S.** ల యొక్క **balance** 40, 50 వేల రూపాయలు ప్రభుత్వము దగ్గర, **Agriculture Department** దగ్గర ఉన్నాయి. ఆ డబ్బు రైతులకు ఇవ్వకుండా, ఈ **Research** కొరకు, **Research Station** ఏర్పాటుచేయడం కొరకు ఇస్తే బాగుంటుంది.

ఆ తరువాత ఎక్కువకాలము వృథా కాకుండా కొద్దికాలము వినియోగించి వ్యవసాయం చేయాలంటే **tractors** చాలా అవసరము. ఈ సంవత్సరం **tractors** కొరకు ఎక్కువ మొత్తము మనం కేటాయించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ **tractors** కు **apply** చేసే విధానం ఏదైతే ఉన్నదో, అది చాలా **tedious** గా ఉన్నది. ఒక్కొక్క **application** కు 1500 నుంచి 2000 రూపాయల వరకు **registration of land** అని, దానికి దీనికి కనీసం 15 బస్తాలు ఖర్చుపెట్టుకొంటేనే గాని దొరకవు. ఈవిధంగా 15 బస్తాలు ఖర్చుకాకుండా బస్తాతో, రెండు బస్తాలు ఖర్చుతో అవి దొరికేటట్లు చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాము. ఇంకొక విషయము. తెలంగాణాలో సాధారణంగా బావుల కొరకే అప్పులు కోరుతారు, వాటికి **application** పెట్టుకొంటే, అవి తాలూకు నుంచి కలెక్టరుకు రావాలి. కలెక్టరు **sanctioning authority** కాని కలెక్టరుకు ఎన్నోపనులు ఉంటాయి, **head-quarters** లో ఉండాలంటే కష్టము.

ఆంధ్రలో **Procedure** వేరు. అక్కడ **Assistant Directors of Agriculture sanction** చేస్తారు. అందువల్ల వాళ్ళకు తొందరగా అప్పులు దొరుకుతాయి. అదేవిధముగానే తెలంగాణాలో కూడా, వాళ్ళకు **powers** ఇచ్చినట్లయితే, ఇక్కడ రైతులకు కూడా తొందరగా **sanction** అయి వారికి చాలా అనుకూలంగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, మనదేశంలో రైతులు పండించే పంటలు **surplus** అయిపోయినప్పుడు, ఆ విధంగా **surplus** అయిన వస్తువుల ధరలు తగ్గిపోతూ ఉంటాయి. అటువంటి పరిస్థితులలో వాటికి **grading, marketing facilities** కలుగలేదు. కావలసినటువంటి అవసరం ఉన్నది. ఇప్పుడు పసుపు, అల్లము, ఉల్లిగడ్డలు మొదలయినవన్నీ ఉన్నాయి. వాటికి ఏ దేశంలో **market** ఉన్నదో ఏ **time** లో పంపిస్తే బాగుంటుందో, ఆ **information** అంతా **marketing societies** కు, రైతులకు తెలిస్తే బాగుంటుంది. లేకపోయినట్లయితే, కష్టపడి పండించే రైతులకు, ఆ పంటకు సరియైన ధరలు గిట్టకపోతె చాలా నిరుత్సాహంగా, కష్టంగా వుంటుంది. తరువాత ఈ హాకా విషయంలో, 6 నెలల నుంచి, 8 నెలల వరకు రైతులకు **Iron and steel** గాని, లేక వేరే వస్తువులు గాని లభించడం లేదు. ఈ పరిస్థితులలో ఈ హాకా **asset** కాకుండా ఒక **liability** అయిపోయినట్లు తెలుస్తుంది. ఇంతకుముందు ఒక ప్రశ్న సందర్భములో **Co-operation** మంత్రిగారు మాట్లాడుతూ, **marketing society** కి మారుస్తున్నామని చెప్పారు. ఆ విధంగా మార్చినందువలన రైతులకు గాని, తెలంగాణా ప్రాంతానికి గాని ఏమి లాభం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఆ హాకాలో ఎన్నో వింత కేసులు ఉన్నాయి. ఎప్పుడో ఎవరో డిక్రీ తెచ్చి **attachment** రావచ్చుననే భయం ఉంటుంది. అందువల్ల ఆ విధముగా చేసేబదులు, తెలంగాణాకు ఒక **Marketing Federation**, ఆంధ్రకు ఉన్నట్లుగా, హాకాకు ఏమి సంబంధం లేకుండా ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

*శ్రీ యస్ పి. శేషాద్రి (రాయదుర్గ్) : అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు సభ్యులందరికి అందజేసినటువంటి **note** లో వ్యవసాయపద్దుకు సంబంధించినటువంటి అన్ని రంగాలలో ప్రభుత్వము చేస్తున్నటువంటి వివిధ కార్యకలాపాలన్నీ కూడా వివరముగా తెలియజేశారు. అందులో 1958-59, తరువాత 1959-60 సంవత్సరాలలో కూడా మనకు ఉన్నటువంటి **targets exceed** చేశామని, ఆహారధాన్యాల పంట ఎక్కువగా అవుతున్నదనికూడా వారు చెప్పారు. ఒకవైపు **yield per acre increase** చేయాలనేటటువంటి ప్రభుత్వ ఉద్దేశం ఫలదైతే ఉన్నదో దానిని కొనసాగించడానికిగాను వివిధ ప్రయత్నాలు

జరుగుతున్నప్పటికినీ, Agriculture లో ఈనాడు ఒక basic సమస్య తయారైంది. ఈ తెగుళ్ళకు సంబంధించినటువంటి రోగాలు మనం 2, 3 సంవత్సరములనుంచి చూస్తున్నాము. అనేక రకాలైనటువంటి కొత్త తెగుళ్లు వస్తున్నాయి. ఈ తెగుళ్ళను నిరోధించడానికిగాను ప్రభుత్వము ఏమీ చర్యలు తీసుకోవడంలేదని నేను చెప్పడంలేదు గాని వారికి ఏ equipment అయితే ఇప్పుడు ఉన్నదో అది చాలా తక్కువగా ఉన్నదనిమాత్రం నేను అభిప్రాయ పడుచున్నాను. సభ్యులకు అందచేసినటువంటి Note లో మన రాష్ట్రానికంతటికి కూడా 73 power sprayers ఉన్నాయని, 2968 hand sprayers ఉన్నాయని వారు చెప్పారు. ఇది రైతులయొక్క అవసరాలకు ఏమాత్రము సరిపోదని మాత్రం నేను అభిప్రాయ పడుతున్నాను. అంతేకాదు, ఇప్పుడు hand sprayers, hand dusters ఇవన్నీకూడా 50 percent subsidy పైన పంచాయితీలకు ఇతరులకు supply చేయడం జరుగుతూ ఉన్నది. అయితే power sprayers ను మాత్రం ఆ రకంగా ఎక్కడా supply చేయడంలేదు. ముఖ్యంగా commercial crops sow చేసేటటువంటివి areas hundreds of acres ఉంటాయి. కాబట్టి అటువంటిచోట్ల తెగుళ్లు మొదలైనవి నిరోధించ డానికి power sprayers ఉంటేగాని సాధ్యంకాదేమో అనే అనుమానం నాకు కలుగుతున్నది. కనీసం ఒక power sprayar అయినా ఉంటే ఎంత ఉపయోగంగా ఉంటుంది. లేకపోయినట్లయితే అంత area ను Land spray చేయాలంటె ఎంతో time పడుతుంది, కష్టముకూడా. కనుక power sprayers ను subsidy పైన supply చేయాలని నేను మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. అంతే కాకుండా, వీటిని hire-purchase system మీద కూడా supply చేస్తే బాగుంటుందనే సూచనకూడా ప్రభుత్వానికి చేస్తున్నాను. రెండవది, soil conservation గురించి వారు చెప్పుతూ వచ్చినారు. దీనికిగాను రెండవ పంచవర్ష ప్రణాళికలో 18 స్కీములు ఉన్నాయని, దానికి 71 లక్షల రూపాయల దాకా ఖర్చు చేస్తున్నామని వారు చెప్పుతున్నారు. అయితే ఈ admintstrative centres మాచ్ ఖండ్ బేసిన్‌లో అనంతపురం జిల్లాలో కొన్ని ప్రదేశాలలో మాత్రము start చేయడం జరిగింది. కాని ప్రతి ప్రాంతములోకూడా ఈ cantoor bunding చాలా అవసరం. అయితే ప్రతి తాలూకాకు కూడా వేరువేరు units అట్లాంటివి start చేయడం చాలా కష్టం. కాబట్టి administrative parties ను organise చేసి ఒక వారము రోజులలో, 10 రోజులలో ప్రతి తాలూకాలోను, అక్కడ ఉండేటటువంటి రైతులకు వాళ్ళకు notices ఇచ్చి ఈ ప్రకారంగా ఒక selected plot లో మేము ఈ Cantour Bunding Scheme చేస్తున్నాము, అందరు వచ్చి చూచుకొని పోవలసిందని ఆ రైతు అందరికి తెలిపి, ఆవిధంగా వారికి అది చూపించిచేస్తే ఆ తరువాత ప్రభుత్వ

సహాయంతో ఈ కాంటూర్ బండింగ్ చేసుకోడానికి అనువైన పరిస్థితులు ఏర్పడుతాయనిమాత్రం నేను చెప్పుతున్నాను.

రీసెర్చ్ గురించి అనేకపథకములు ఉన్నవి. అయితే **drought resistant and diseases resistant strains,** ఎక్కువగా **evolve** చేసినట్లు కనపడుట లేదు. కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో అక్కడ ఉండే వారందరూ స్థితికి అనుగుణ్యంగా, **diseases** ను **resist** చేయగలిగిన **strains evolve** చేయవలసి ఉంటుంది. ఎక్కడనో ఒకచోటనే **research station** పెట్టి **strains evolve** చేసేదానికంటె, ప్రాంతీయంగా **stations** పెట్టి, అక్కడి **rain fall,** వాతావరణం బట్టి **strains evolve** చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Pesticides తెలంగాణా ప్రాంతంలో సబ్సిడీ బేసిస్‌పైన **distribute** చేస్తున్నారని తెలియుచున్నది. ఆంధ్రప్రాంతములో కూడ సబ్సిడీబేసిస్ పైన యిచ్చేందుకు ఏర్పాటు చేయాలి. **seed dressing** కు వాడేవి రైతులకు కొన్ని ఉచితంగాను, కొన్ని సబ్సిడీ బేసిస్‌పైన ఇస్తే ఈ ఉద్యమము బాగా కొనసాగుతుందని భావిస్తున్నాను.

Marketing problem ఉన్నది. **Regulated markets** ముఖ్య కేంద్రాలలో కట్టుచున్నాము. అయితే దాదాపు ఒక సంవత్సరము క్రిందట ఈ కమిటీల టరమ్ ముగిసిపోయింది. ముగిసే కాలానికి ముందు అభివృద్ధి ప్రణాళికలు వేసుకొని బిల్డింగ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఉన్నారు. ఒక విషయం మేము ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తెచ్చాము. మళ్లీ కొత్తచట్టము వచ్చి ఈ మార్కెట్ కమిటీలు ఏర్పడేవరకు **adhoc committees** ఏర్పాటు చేస్తే ఈ కార్యక్రమము **non-officials** ద్వారా కొనసాగించుటకు వీలుంటుందని పదేపదే చెప్పాము, కాని ప్రభుత్వము మన్నించలేదు. ఏమైనప్పటికి **integrated Act** త్వరలో వస్తుందని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఇంక ఆలస్యము చేయకుండ వచ్చేసెషన్‌లో తప్పక తేవలెనని కోరుతున్నాను.

Fruit preservation గురించి కొన్ని విషయములు చెప్పవలసియున్నది. ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతంలో **limes cultivation** ఎక్కువగా చేస్తున్నారు. వాటికి సరైన **marketing facilities** లేవు. **Limes** కు ఎండాకాలములో ధర ఉంటుంది. చలికాలములో ఏమాత్రం ధర ఉండదు. **Progressive ryots**ను చేరదీసి **fruit preservation methods**లో **training** యిస్తే, వారు తాలూకా కేంద్రాలలోను, జిల్లా కేంద్రాలలోను దీనికొరకు సొసయిటీస్‌ను ఆర్గనైజు చేసుకొని నిర్వహించుకొనుటకు వీలుంటుంది. ప్రభుత్వపరంగాఉన్న **Fruit Preservation Centres** కాక, రైతులే

కో-ఆపరేటివ్ సొసయిటీస్ ద్వారా fruit preservation ఏర్పాట్లు చేసుకొనుటకు, అందుకు కావలసిన యంత్రసామగ్రి తెచ్చుకొని నిర్మాణము చేసుకొనేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాను.

Intensive manure scheme క్రింద manures యిస్తున్నారు. ఒక రైతుకు రు 500/ల వరకు అప్పుయిస్తున్నారు. Chemical manures supply చేస్తున్నారు. Organic manures కూడ ఈ I. M. S. క్రింద తీసుకొన్నట్లయితే, రైతుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఎన్నోసార్లు మంత్రివర్గ దృష్టికి తెచ్చాము. Groundnut Cake, Castor-Cake చాల ముఖ్యమైన ఎరువులు. వాటికంటె పచ్చి ఎరువులుకూడ వాడేఅలవాటుకల వారు ఉన్నారు. అందువల్ల Chemical manuresకు రు 250/లు యిచ్చినా బాధలేదు. Organic ఎరువులు కొనడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

* శ్రీ పి. రాజగోపాల్ నాయుడు (తవనంపల్లి) : అధ్యక్షా, నేను ఈ డిమాండును వ్యతిరేకిస్తున్నాను. మొట్టమొదటి కారణం, అసలు వ్యవసాయం గురించి మన ప్రభుత్వమేగాక, కేంద్రప్రభుత్వముకూడ సక్రమమైన విధానాన్ని అనుసరించకపోవుట; ఈనాడు ప్లానింగ్ కమీషన్ ఒక super-parliament గా ఉన్నది. దానిమీద parliament కు ఏమీ కంట్రోలు లేదు, అలాగే స్టేట్ గవర్నమెంటు వేస్తున్న పథకాలు అన్నింటిమీద అసెంబ్లీకి ఏమీ కంట్రోలు లేదు. ప్లానింగ్ కమిషన్‌లో రైతాంగానికి సంబంధించిన ప్రాతినిధ్యము లేదు. అందువల్ల ఈ వ్యవసాయ విధానాలు చాల లోపభూయిష్టంగా తయారవుతున్నవి.

ఈనాడు అగ్రికల్చరల్ డిపార్టుమెంటుయొక్క స్టేటస్ పరికిస్తే, ఇది ఏవిధంగాను పనికిరాని డిపార్టుమెంటుగా ఉన్నది. ఉద్యోగాల విషయం చూస్తే ఏవిధంగా బ్రతకలేనివాడు బడిపంతులుగా వస్తున్నాడో, ఆ విధంగా ఇతరత్రా ఏమీ లేనివాడు ఈ అగ్రికల్చరల్ డిపార్టుమెంటుకు రావలసివస్తున్నది. అందువల్ల ఈ డిపార్టుమెంటులోకి సరైన intellect ను draw చేసేందుకు వీలు లేకుండ ఉన్నది. ఇతర సాంకేతిక శాఖలవలె, దీని ప్రతిపత్తినికూడ పెంచితే తప్ప వ్యవసాయమును ముందుకు తీసుకుపోవుటకు వీలు కాదు. ఈమాట నేను చెప్పేదేకాదు. 1958 సం. లో Report of the Agricultural Administration Committee ఒకటి యిచ్చారు. దానిని నలగర్ రిపోర్టు అంటారు. ఆ రిపోర్టులో చెప్పబడిన మాటలు కొన్ని చదివి వినిపిస్తాను.

Willingness to recognise the Agriculture Department as a major and important department is still lacking and there is a strong need for planning and distribution of national intellect.

ఈ రిపోర్టులోనే మరియొకచోట ఈ విధంగా ఉన్నది.

"The principal among the handicaps with which the Agricultural services are suffering from is the low scales of pay. It is a well-known fact that the scales of pay of the Agricultural services are much less as compared to those of the General Administration Services and even of the Technical Services such as Engineering, Medical, Education etc. Since the last world war, especially, students who failed to secure admission to the Medical Engineering or Science Colleges, as a last resort, turn to Agricultural Colleges. Among the students admitted to the Agricultural Colleges, there may be a few who have passed in higher divisions. The remainder are generally third divisioners. It is obvious, therefore, that strong Agricultural Departments cannot be built up with third class human material. Agricultural workers all over the country feel that only lip-smypathy is being paid to agriculture. It has not received sufficient importance. The Committee is of the opinion that there is a strong need for planning and distribution of national intellect and talent."

అది మొదటిది, రెండవది, వ్యవసాయానికి సంబంధించిన ఖర్చులు ఎంత అవుతున్నవనే విషయం పరిశోధించక పోవడం, ఆ ఖర్చులు పరిశోధించకపోతే వ్యవసాయపంటల ధరలు నిర్ణయించడము కష్టము. వ్యవసాయ ఖర్చులు నిర్ణయించకపోతే వ్యవసాయ కూలీలకు వేతనాలు నిర్ణయించుట చాలకష్టం. కనుక ఈ **basic principle** విషయమై మన ప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వము గాని ఇంతవరకు శ్రద్ధవహించుట లేదు. దానికోసం ప్రయత్నం కూడ చేయుటలేదు. కాబట్టి **cost of cultivation** విషయమై వెనువెంటనే లెక్కలు కట్టించ వలసిన అవసరం ఉన్నది. మన రాష్ట్రంలో మూడు **distinct regions** ఉన్నవి. వెనువెంటనే ఖర్చులు లెక్కకట్టాలి. ప్లానింగ్ కమిషన్, కేంద్రప్రభుత్వము, పంపకం విషయంలో శ్రద్ధ వహిస్తున్నారుగాని, ఉత్పత్తి విషయములో శ్రద్ధ వహించుటలేదు. ఈ నాడు వ్యవసాయ పంటలకు నిర్ణయిస్తున్న ధరలు **arbitrary** గా ఉన్నవి. రైతుకు గిట్టుబాటు అవుతున్నవో, లేదో, పేదవానికి అందుబాటులో ఉన్నవో లేదో చూడాలి. **Scientific basis** మీద **evolve** చేసిన ధరలు కావు గనుక ఎవరినీ సంతృప్తి కలిగించలేకుండ ఉన్నవి. మనరాష్ట్రంలో ఒక ప్రాంతమునకు మరొక ప్రాంతమునకు వ్యవసాయ ఉత్పత్తిలో చాల తేడాలు ఉన్నవి. వరిపంట ఒకచోట ఎకరానికి 1200 పౌనులు, మరొకచోట 600 పౌ. ఇంకొకచోట 300 పౌనులు పండుతున్నవి.

ఆంధ్ర ప్రదేశ్‌లో సర్కార్ జిల్లాలలో 1200 పౌనులు పండుతూ ఉంటే తెలంగాణాలో 600 పౌనులే పండుతూ ఉన్నట్లు **Economics Bureau** వారు యిచ్చిన లెక్కలలో ఉన్నది. రాయలసీమలో కూడా ఈ విధంగానే తక్కువగా పండుతూ ఉన్నట్లు ఉన్నది. అలాగే జొన్న తీసుకోండి, లేక ఏ యితర వ్యవసాయ వస్తువులనైన తీసుకోండి. ప్రతి ప్రాంతానికి తేడా ఉన్నది. ఎందువల్ల ఈ విధంగా తేడా ఉంటున్నది? ఎందువల్ల సర్కార్ జిల్లాలలో 1200 పౌనులు పండుతూ ఉంటే తెలంగాణాలో 600 పౌనులే పండుతూ ఉన్నది? అసలు ఈ లెక్కలే తప్పా? **Bureau of Economics** యిచ్చిన లెక్కలే తప్పు అయినట్లయితే తప్పనిసరిగా వాటిని సవరించవలసిన అవసరం ఉన్నది. ఉత్పత్తిలో తేడా ఉన్నట్లయితే ఎందువల్ల ఈ తేడా వస్తున్నదో పరిశీలించవలసిన అవసరం ఉన్నది. ప్రతి ప్రాంతంలో ప్రతి పంటకు తేడా వస్తున్నదో, ఎందువల్ల ఇలాగ ఉత్పత్తిలో తగ్గుదల వస్తున్నదో మనం ఆలోచన చేయాలి. చెరుకు ఫలానచోట ఎకరానికి 200 టన్నులు పండిస్తున్నారు. జావాలో పండిస్తున్నారు. హవాయ్ ద్వీపాలలో పండిస్తున్నారు. అక్కడ పండిస్తున్నారు, ఇక్కడ పండిస్తున్నారు అని అంటున్నారు. మనదేశంలో పండించడానికి ఏమి చేయాలి అని అడిగినట్లయితే దానికి కావలసిన **literature** లేదు. **Agricultural Departments** కు కావలసిన **libraries** లేవు. అవి **equip** చేయబడలేదు. **Technical experts** కు కావలసిన పుస్తకాలే లేకుండా ఉన్నప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా తెలుస్తుంది? వారు ఏ విధంగా తెలుసుకోవాలి? అదికూడ ఆలోచించాలని చెపుతున్నాను. మన ప్రభుత్వమే కాదు. కేంద్ర ప్రభుత్వం వారు వ్రాస్తున్న పుస్తకాలలో గాని వారు యిస్తున్న **notes** లో గాని **"Peasants are conservatives"** అని చెపుతున్నారు. ఈ మధ్యన నేను **India Government** వారు ప్రచురిస్తున్న **'Agricultural Situation'** అనే పత్రికను చూశాను. అందులో **Agricultural Department** కు **Economic adviser** గా ఉన్న వారు "రైతులకు నీళ్ళు వాడుకోనేది ఎలాగో తెలియదు. నేర్పవలసి ఉన్నది. ప్రాజెక్టులు ఎన్ని కట్టినా రైతులు ఉపయోగించుకో లేకుండా ఉన్నారు" అని వ్రాశారు. "ప్రపంచంలో రైతు పుట్టినప్పటినుంచి నీరు ఉపయోగించుకోనేది రైతుకు తెలియదు" అని ఆయన వ్రాశాడు అంటే అటువంటివారు మనకు **Economic advisers** గా ఉండడం చాలా ప్రమాదం, నష్టదాయకము అని నేను అభిప్రాయ పడుతున్నాను. నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. మునుపు మన రైతులు దేశవాళీ చెరుకు పండిస్తూ ఉండేవారు. కాని ఈనాడు 419, 447 నంబరు చెరుకును పండిస్తున్నారు. నాకు బాగా తెలుసును. 20 ఏళ్లకు ముందు ఆంధ్రరాష్ట్రం మొత్తంమీద దేశవాళీ చెరుకును పండిస్తూ ఉండినారు. కాని ఈనాడు మందుకైనా సరే కుందేటికొమ్మును తెచ్చేది ఎంత కష్టమో,

దేశవాళీ చెరుకును తెచ్చేది అంత కష్టము. ఆంధ్రప్రదేశ్‌లోని రైతులందరు దేశవాళీ చెరుకును పండించకుండా 419 నంబరు చెరుకునే పండిస్తున్నారు. అదే **conservatives** అయినట్లయితే 20 ఏండ్లలో మారేవారా? అలాగే మూడు విత్తనాల వేరుశెనగ వేసేవారు. ఇది దేశవాళీ విత్తనం. తరువాత వ్యవసాయ శాఖవారు గుత్తి వేరుసెనగను తెచ్చారు. ఈనాడు దేశంలో గుత్తి వేరుసెనగ ఉన్నదేగాని మూడు విత్తనాల వేరుసెనగ లేదు. మందుకు ఎక్కడో ఒకచోట దొరికితే దొరుకుతుంది లేకపోతే లేదు. ఒకవేళ మ్యూజియమ్‌లో పెట్టినా రేమో నాకు తెలియదు. ఈవిధంగా రైతులు కొద్దికాలంలో గుత్తి వేరుసెనగ వేసేదానికి అలవాటు పడినారు. అంటే వారు కన్సర్వేటివ్‌సా అని నేను అడుగుతున్నాను. ఎరువుల విషయం తీసుకుందాము. నేను నిన్ననే పార్లమెంటు ప్రొసీడింగ్స్ చదివాను. "ఎరువులఫ్యాక్టరీ పెట్టడానికి వీలులేదు. రైతులకు **chemical manures fertilizers** ఉపయోగించడానికి యిష్టంలేదు. వాళ్లు అంతా **conservatives** డబ్బులంతా వృధా అయిపోతుందని" సింద్రీఎరువులు ఫ్యాక్టరీ పెట్టేటప్పుడు పార్లమెంటులో 10, 15 మంది సభ్యులు చెప్పారు. నాకు చాల ఆశ్చర్యం కలిగింది. రైతులు ఎరువులు ఉపయోగించరు. **Chemical manures** ఉపయోగించరు అనిచెపితే 6, 7 ఏండ్లలో రైతులు పార్లమెంటులో సభ్యులు చెప్పిన మాటలు తప్పు అని రుజుచేశారు. ఈనాడు కృష్ణా, గుంటూరు జిల్లాలోనివారు చిత్తూరులో యిస్తున్న **fertilizers** కూడ **black market** చేసి తీసుకుపోతున్నారు. ఎరువులు చాలడంలేదు. రాష్ట్రానికి 2, 3 ఎరువుల ఫ్యాక్టరీలు పెట్టాలని రైతులు ఆందోళన చేస్తున్నారని ఈ సమావేశంలోనే ఎన్నోమారులు కాంగ్రెసు సభ్యులుకూడ చెప్పినారు. రైతులలో ఆసక్తి హెచ్చిపోతున్నది. వారు **conservatives**, మారనివారు అయితే కొత్తపద్ధతులు అవలంబించేదానికి ప్రయత్నిస్తారా అని నేను సవాల్ చేస్తున్నాను. ప్రభుత్వమే **conservative** గా ఉన్నది. మొట్టమొదట ప్రభుత్వం తన **conservatism** ను మార్చుకుని, రైతులలో ఎప్పుడయితే **faith** ఉంచుకుంటుందో అప్పుడే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి వీలు ఉంటుంది. రైతులలో ఎంతవరకు అయితే విశ్వాసంలేకుండా ఉంటుందో, రైతులమీద ఎంతవరకు అయితే సందేహం ఉంచుకుంటుందో అంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి వీలు కానేకాదు. ఇవి **basic facts.** ఈ విషయంలో ప్రభుత్వం తన మనస్సును మార్చుకోవాలి. ప్రభుత్వోద్యోగులు తమ మనస్సును మార్చుకోవాలి. రైతులయొక్క శక్తిమీద, వారియొక్క సామర్థ్యం మీద, వారియొక్క **progressive attitude** మీద నమ్మకం ఉంచుకొని ముందుకు పోయినట్లయితే వ్యవసాయం ఎంతో త్వరగా అభివృద్ధి అవుతుంది. **Economic Bureau** వారు యిచ్చిన లెక్కలేకాదు. **Govern-**

ment వారు యిచ్చిన లెక్కలను చూసినా వ్యవసాయోత్పత్తులను రైతులు ఏవిధంగా పెంచుకుపోతున్నారో తెలుస్తున్నది. అసలు ఈ వ్యవసాయ విధానాన్నే మార్చివేయాలని అంటున్నారు. ప్రభుత్వమే ఈనాడు పెద్ద భూస్వామిగా ఉన్నది. ప్రభుత్వం చేతులలో 30 లక్షల ఎకరాలు ఉన్నది. భూసంస్కరణలు తెచ్చినా 2 లక్షల ఎకరాలకంటె ఎక్కువ ఉండదు. స్వతంత్రం వచ్చి 10, 12 ఏండ్లు అయినది. ఈ 10, 12 ఏండ్లనుండి ఎందరో పేదవాళ్ళు మేము **land** అంతా **reclaim** చేసుకుంటాము, చదును చేసుకుంటాము. వ్యవసాయము చేసుకుంటాము అంటే వాళ్ళకు యివ్వడంలేదు. ఈ మధ్య నెహ్రూగారు అన్నారు. "నాకు చాల ఆశ్చర్యం వేస్తున్నది. రైలులైన్ ప్రక్కన ఎంతో ఎడారిప్రదేశం ఉన్నది. ఏ దేశంలోనైన యిలాగ ఖాళీప్రదేశం ఉంటుందా" అని ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. వారు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చ నక్కరలేదు. పేదవారు బంజరు భూములను ఆక్రమణ చేసుకోవచ్చునని **Assembly** లో ఆహారశాఖ మంత్రిగారు గాని, రెవెన్యూమంత్రిగారు గాని **declare** చేసినట్లయితే ఏడు దినాలలో **railway line** ప్రక్కన ఉన్నవేకాదు, గుట్టలన్నీకూడ దున్నేదానికి ఈనాడు దేశంలోఉన్న పేదప్రజలందరు సంసిద్ధంగా ఉన్నారు. 120 యంత్రాలు తెస్తే 60 యంత్రాలదాకా మూలపడి ఉన్నాయి. ఆ **Tractor** లు, **Bulldozer** లు మనకు పనికిరావు. మనకు మానవయంత్రాలు ఉన్నాయి. కోటానుకోట్లమంది పేదవారు ఉన్నారు. బంజరుభూములన్నిటిని ఆక్రమించుకుని సాగుచేయమని చెబితే ఒక్కనెలలో వాటన్నిటిని **reclaim** చేసి సాగుకు లాయకీచేసి వచ్చే జూన్‌నెలలోనే పంటలు పెట్టేదానికి సంసిద్ధంగా ఉంటారు. కనుక ఇలాంటి **revolutionary ideas** తో ముందుకువెళ్ళి వాళ్ళందరికీ వెనువెంటనే బంజరుభూములకు పట్టా యివ్వాలని నేను కోరుతున్నాను.

సహకార వ్యవసాయ విధానం అని అన్నారు. సహకారం అనే మాటతో దేశాన్నంతా మంత్రముగ్ధులను చేయాలని అనుకుంటున్నారు. సహకారం అనే మాట తీసివేయాలని నేను కోరుతున్నాను. పిడుక్కి, బియ్యానికి ఒక్కటే మంత్రం అన్నట్లు అన్నిటికి సహకారం అనే అంటున్నారు. ఈమధ్య **Co-operative Department** వారు **publish** చేసిన పుస్తకం చూస్తే, అందులో **Co-operative Collective Farming** అని ఒకమాట అన్నారు. **Collective Farming** కు కూడ **Co-operative** అని తగిలించారు. సహకార సమిష్టి వ్యవసాయమనుట ఇదేదో చాల ఆశ్చర్యకరంగా ఉన్నది. ఏ పత్రికలో చూచినా ఈ విషయంలో చాలా **confusion** గా ఉన్నది. ఆ **confusion** లేకుండా చేసేదానికోసం **co-operative** అనే మాట తీసివేస్తే బాగుంటుందని చెప్పుతున్నాను. వ్యవసాయ పద్ధతులు ఈ దేశంలోనే కాదు. ప్రపంచం మొత్తం

మీద ఎన్ని రకాలయిన వ్యవసాయ పద్ధతులు ఉన్నాయో వాటిని గురించి చెబుతాను. **Individual Farming, Better Farming, Tenant Farming, Joint Farming, Collective Farming, State Farming** అని ఈ విధంగా 6 రకాల వ్యవసాయ విధానాలు ఉన్నాయి. **Individual Farming** ను వ్యష్టి వ్యవసాయం అంటారు. **Better Farming** ను అభివృద్ధి వ్యవసాయం అంటారు. **Tenant Farming** ను కౌలుదారీ వ్యవసాయం అంటారు. **Collective Farming** ను సమిష్టి వ్యవసాయం అంటారు. **State Farming** ను ప్రభుత్వ వ్యవసాయం అంటారు. ఈ విధానాలు ఎలాగ ఏర్పడినాయి అనేది మనం ఆలోచించాలి. భూమిమీద మూడు రకాలయిన హక్కులు ఉన్నాయి. (1) **title deed** (పట్టాహక్కు) (2) **management,** (3) **enjoyment.** ఈ మూడు హక్కులు **ownership** క్రింద వస్తాయి. ఈ మూడు హక్కులనుబట్టి ఆరు రకాలైన వ్యవసాయ విధానాలు ఏర్పడినాయి. వ్యక్తిగత వ్యవసాయంలో ఈ మూడు హక్కులు రైతుకే ఉంటాయి. వ్యక్తిగత వ్యవసాయంలో ఉన్న హక్కులు ఉండకుండా **service co-operatives** ద్వారా కావలసిన సౌకర్యాలు పొందేదానికి **Better Farming** అంటారు. **Joint Farming** లో పట్టాహక్కు మాత్రమే ఉంటుంది, **Management transfer** అయి పోతుంది. రైతునుండి సొసైటీకి అలాగే **enjoyment** కూడ రైతు చేతులలో ఉండదు. అదంతా **managment** వారి చేతులలో ఉంటుంది. వారు చెప్పినంత వీరు తీసుకోవాలి. ఈనాడు కాంగ్రెసువారు కోరుతున్నది ఉమ్మడి వ్యవసాయం. సహకారం అనేది తీసివేసి ఉమ్మడి అనే పేరును మాత్రమే వాడుకునేటట్లయితే మంచిదా కాదా అని ప్రజలలో ప్రచారం చేసేదానికి వీలుగా ఉంటుంది. కాబట్టి సహకారం అనే మాటను తీసివేయాలని కోరుతున్నాను. సమిష్టి వ్యవసాయంలో రైతుకు పట్టా హక్కు కూడ ఉండదు. భూమి అంతా సొసైటీ పేరుతో ఉంటుంది. కౌలుదారీ వ్యవసాయంలో సొసైటీ పేరుతో భూమి ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరికి కౌలుకు యిస్తూ ఉంటారు, ప్రభుత్వ వ్యవసాయంలో **management** అంతా ప్రభుత్వం చేతులలో ఉంటుంది. భూమి అంతా ప్రభుత్వం చేతులలోనే ఉంటుంది. **Enjoyment**గాని, **title deed** గాని, **management**గాని రైతుల చేతులలో అక్కడ పనిచేస్తున్న వారి చేతులలో ఉండదు. జాయింట్ ఫార్మింగ్‌ను తీసుకున్నప్పటికి, అందులో కూడ (కూలికి) మినిమమ్ వేజెస్ గ్యారంటీ లేదు. రెండవది **working days** యిన్ని వుండవలయుననే నిర్ణయం లేదు. రైతులకు యింత వస్తుందనే గ్యారంటీ లేదు. ఈ మూడు గ్యారంటీలు లేనప్పుడు జాయింట్ ఫార్మింగ్ ప్రవేశపెట్టటంవలన లాభం ఏమిటి ? ఈ మూడు గ్యారంటీలు వుండాలి. జాయింట్ ఫార్మింగ్ వలన **individual forming** కంటే, **better farming** కంటె ఎక్కువ ఆదాయం

వస్తుందనే నమ్మకం ప్రభుత్వానికి వుంటే, ఈ నాడు రైతులకు వస్తున్న ఆదాయమునకంటె ఎక్కువ వస్తుందని విశ్వాసము వుంటే యిప్పుడు వస్తున్న ఆదాయమునకు గ్యారంటీ యివ్వాలి. ఈ నూడు అగ్రికల్చరల్ లేబరర్‌కు వస్తున్న మినిమమ్ వేజెస్‌కంటె ఎక్కువ యివ్వడానికి ప్రయత్నం చేయాలి. అంతేగాక యీనాడు కనీసం 110 దినాలకు పని కల్పించడానికి సంసిద్ధం అవాలి. అలా పనిని కల్పించలేని నాడు, కూలికి గ్యారంటీ యివ్వలేనినాడు యిదంతా ప్రచారం కొరకు చెబుతున్నారని చెప్పవలసి వస్తుంది. వ్యవసాయమనేది సముద్రంవంటి సబ్జక్టు. ఎన్ని విషయాలు చెప్పినప్పటికి, చెప్పవలసినవి ఎన్నో వుంటవి కనుక యింతటితో విరమిస్తున్నాను.

***శ్రీ ఆర్. అచ్యుతరామయ్య (బందరు)**: అధ్యక్షా, రెండవ యుద్ధము ముగిసిన తరువాత, మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, ఆహార కొరత ఒక సమస్యగా పరిణమించిన తరువాత వ్యవసాయ డిపార్టుమెంటుకు ప్రత్యేక ప్రాధాన్యత వచ్చింది. కాని దురదృష్టవశాత్తు దానికి నడకలో తగిన ప్రాధాన్యత లేదు. ప్రతి జిల్లాకు సంబంధించిన ఏవో కొన్ని విషయాలు చెబుతూ వుంటారు. చైనాలో యింత అభివృద్ధి జరిగింది, అంత అభివృద్ధి జరిగింది అంటారు. కాని మనదేశ వాతావరణమునకు సంబంధించి అక్కడ నిర్వహించిన పద్ధతులు యిక్కడ మనదేశమునకు adopt చేసుకొనవలయునన్న యిక్కడ ఏ పద్ధతులను అవలంబించవలయుననే దానిని గురించి సరియైన భోగట్టా దొరకడము లేదు. మంచి విత్తనాలు యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. పూర్వం మీద యిప్పుడు కొంత మెరుగు అని చెప్పవచ్చు. కాని, scientific దృష్టితో ఆలోచించినప్పుడు మంచి విత్తనం అనేది నిర్ణయించబడాలి, ఎన్ని కర్రులు యిస్తుంది, పెద్ద కంకులు వదిలేట్లు చేస్తుందా? ఆ కంకులలో ఎక్కువ గింజలు వుండేట్లు చేస్తుందా? ఆ గింజ ఎక్కువ నడువుగా వుండేట్లు చేస్తుందా? అనేవి ముఖ్యమైనవి. ఈ మూడు ముఖ్య విషయములు చూడకుండా మంచి విత్తనాలు అని చెప్పడానికి వీలు లేదు. రిసెర్చి స్టేషన్సులో పనిచేసేవారు రైతులు గాని, యితరులు గాని వచ్చి అడిగినప్పుడు వివరాలు చెప్పలేని స్థితి ఏర్పడుతున్నది. ఇక నుండి అయినా అటువంటి భోగట్టా రైతులకు అందే ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను.

అంతేకాదు. కంకులలో గింజలు ఎక్కువగా వుండడానికి కారణం వాటి యొక్క hereditary యేనని చెబుతూవుంటారు. అంటే ఎరువు యొక్క నిమిత్తమే దానికేమీ లేదని. కాని నా అనుభవమును బట్టి 300, 350 గింజలు వచ్చే కంకులు కూడా వుంటాయని చెబుతాను. బాగా వత్తుగా వేస్తే 150 గింజలు అయిపోవడం కద్దు. అలాగే టిల్లరింగ్ ఎక్కువగా అయేదానికి ఏర్పాట్లు

చేయవచ్చు. మొదట్లో జపాను పద్ధతిని నేను సేద్యంచేస్తూ వుండేవాడిని. దానిలో యితర అవకాశాలు వున్నా, లేకపోయినా ప్రతిచోట, ప్రతి దుబ్బును మనం గమనించడానికి అవకాశంవుంటుంది. అందువల్ల ఆ దుబ్బులలో 25, 30 కర్రలు అంతకంటె ఎక్కువచేయగలుగుతున్నారు. పంటకు వచ్చే సమయానికి దుబ్బులన్నీ కూడా సరిగా పండి, ఎకరంలో గజానికి సుమారు 25 దుబ్బులు నుంచి 50 దుబ్బుల వరకు పడతాయి. దుబ్బుకు 10 కర్రలు అయిన చాలు. సుమారు 30 వేల గింజల సడింపు ఒక పౌను వుంటుంది. గజానికి ఒక పౌను పండితే ఎకరానికి 30 బస్తాలు పండాలి. గజానికి 4, 5 పౌన్లు పండాలని లెక్కలలో వుండవచ్చును గాని, క్రియలో జరగడంలేదు. కారణం ఏమిటి? **Rice plant** తీసుకునే ఆక్సిజన్‌లో తేడావుందా; ఒత్తు ఎక్కువగా నున్నప్పుడు నైట్రోజన్ ఎలాగూ భూమిలో **supply** చేశాము కాబట్టి ఆక్సిజన్ ఏమైనా లోపించిందో- లేక యింకేమైనా రసాయనిక వస్తువులు **supply** చేయవలసి వుండి యీవిధంగా జరుగుతున్నదో ఆలోచించవలయును. ఈ వివరాలు లేకుండా 'బాగా పండించాలి; బాగా పండించాలి' అనడం వలన ప్రయోజనముండదు. విత్తనాలు బాగుగా వుండవలయునన్న కావలసిన వాతావరణ మేమిటో ఆలోచించాలి. జపానులో పండినదానిని యిండియాకు వర్తింపజేస్తున్నా మన్నారు. అటువంటివాటిని కూడా వేసిచూస్తే బసంగితో పాటుగానే వచ్చింది గాని అంతకంటె విశేషంగా రాలేదు. లాడ్జింగ్ ఎఫెక్టు కూడా వుంటున్నది. అంతేకాదు. అనేకమైన రసాయనికవస్తువులు తక్కువఅయినప్పుడు వరిమొక్క యొక్క తీరు, దాని రంగు మొదలైనవాటిలో తేడా వుంటుంది. వాటిని గురించిన వివరాలు రైతులకు తెలియబరచవలసిన అవసరం వున్నది, ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క తెగుళ్లు వస్తుంటాయి. వాటి నివారణోపాయములు గురించి ఎప్పటికప్పుడు తెలియజెప్పేందుకు నిరుద్యోగులుగా వున్నవారికి ఆరు నెలల పాటు, ఒక ఏడాదిపాటు దానిలోని నైపుణ్యం కలిగివుండేందుకు శిక్షణ యిస్తే బాగుంటుందని నా మనవి.

ఇంక- ఎరువుల విషయమున్నది. ఆల్గేతో ఆక్సిజన్ యుటిలైజేషన్; నైట్రోజన్ ప్రొడక్షన్; అలాగే ఫాస్ఫేటిక్ ప్రొడక్షన్ వున్న వస్తువులను, ఆ రకమైన ఆల్గేలు ఎక్కడ వున్నవో, అవి సంపాదించడానికి, వాటిని **supply** చేయడానికి సైంటిఫిక్‌గా వ్యవసాయం చేయవలయునవేవారికి పరిశోధనలు జరిపి తెలియజేయవలసియున్నదని, ఆ భోగట్టా యొక్క అవసరం ఎంతైనా వున్నదని నా మనవి.

మామూలుగా జిల్లా [illegible]న తరుణంలో పనిసాగడంలేదు. నీళ్లు తరుణంలో రావడంలేదు.

ఈరకం వరికి ఇన్నిరోజులు నారుమడిలోవుండి, తరువాత నాటితే చాలా ప్రశస్తం. గాని **P.W.D.** వారు సమయానికి నీరు సరఫరా చేయరు. అప్పటికే దుక్కి పూర్తి చేసుకుని నాట్లు వేయడానికి అవకాశం వుంది. నాట్లు ప్రారంభించిన తరువాత ఎన్నాళ్ళకు నాటు పడుతుంది. ఈ మొదలయిన విషయాలు దృష్టియందుంచుకుని ప్రయత్నం చేయడానికి తగిన వంజాయింపు లేదు. మనం ఎన్నో కోట్లరూపాయలు ఖర్చుపెడుతున్నాం, పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టుకొనడానికి. ఎన్నోవందల సంవత్సరాలుగానున్న కృష్ణక్రింద కూడా సకాలానికి నీరు వస్తుందనే నమ్మకంలేదు. ఆ విధంగా సకాలానికి నీరు అందజేసేట్లయితే సైంటిఫిక్‌గా మనం అధికోత్పత్తిని సాధించడానికి అవకాశమున్నదని దానికి తగిన **co-ordination** కావలయునని మనవి చేస్తున్నాను. సాధారణంగా, యితరచోట్ల నుండి మనకు కావలసిన వస్తువులుకొరకు వ్యవధి లేకుండా ప్రయత్నించుటవలన అది మనకు సకాలమునకు అందకపోవుట జరుగుతున్నది. తరువాత, జిల్లా ఎత్తున ఒక కమిటీని నియమించి, ఆ కమిటీలో వ్యవసాయమునకు సంబంధించిన చిక్కులన్నీ తొలగిపోవడానికి ఆలోచించాలి. ఆవిధంగా ప్రయత్నిస్తే తప్పక వ్యవసాయములో అభివృద్ధిని సాధించవచ్చునని నా నమ్మకం.

వరిసాగుకు ఉపయోగపడే స్ప్రేయర్సు వున్నవి. వాటిని తెప్పిస్తున్నాం అన్నారు. దాళవాలో వచ్చే స్టెంబోరర్ ఆకుమళ్ళ రోజులలో వుండేవి కాబట్టి ఫరవాలేదు. కొద్దిపాటి స్ప్రేయర్సు అయినా సరిపోతుంది. కాని సారవా వ్యవసాయపు సమయంలో - ఆగష్టు, సెప్టెంబరు నెలలలో అవి అధికంగా వుంటుంది. కాని, కేవలం బుజంపైన వేసుకునే వెరైటీ స్ప్రేయరు వీపుపై పెట్టుకుపోతుంటే ఆ మొక్కలన్నీ త్రొక్కివేయడం కుదుళ్ళు అన్నీ కదిలిపోవడం జరుగుతున్నవి. ఆవిధంగా కుదుళ్ళు కదిలిపోవడంవలన ఎంతోనష్టం కలుగుతున్నది. అందువలన ఆ స్ప్రేయర్లు వలన ప్రయోజనం కనబడడం లేదు. ఇతర రిసెర్చికి సంబంధించిన వస్తువులతోబాటు సరియైన పరికరాలు నిర్మించే శ్రద్ధనుకూడా తీసుకొనవలసి యున్నది.

దుక్కిదున్నే సమయానికి సరైననాగలి అని నాకు తోచినది ఎక్కడా కనిపించుటలేదు. గడ్డనుపూర్తిగా ఎత్తితిరగవేస్తేతప్ప దున్నినా సరైన ప్రయోజనం ఉండదు. ఆ విధంగాచేసే మంచినాగలిని నేనెక్కడా చూడలేదు. మరి, ఎక్కడైనా ఉన్నదేమో తెలియదు. ఒత్తి, దగ్గర దగ్గరగా దున్నితే సరిపోతుందని కొంతమంది చెబుతారు. కాని చేనును ఒకసారికి 10 సార్లు దున్నితే, మట్టి మీగడవలె తయారై వరిమొక్కను నిలపడానికి తగిన బిగువుతనం సడలుతుంది. అంతేగాక, జపానుపద్ధతిని మనం కృషిచేయడానికి తగిన సమయంలో కాలు

జారిపోతు ఉంటుంది. సరైన అవకాశం దొరకః ఖ. జిల్లాఎత్తునగాని, పై యెత్తున గాని లేవు. పనులు నిర్వహింపబడేటప్పుడు రైతులతోను, వివిధ డిపార్టు మెంటు సభ్యులతోను ఒకకమిటీ ఏర్పాటుచేసి తరుణంలో పనులు నిర్వహింపబడేటట్లు చేస్తారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**Sri K. Koti Reddy* (*Lakkireddipalem*) : Madam, Chairman, in supporting this demand, I would like to bring to the notice of the Minister some-things which would go to help production of agriculture produce. It is a great pity that this country, whose main occupation for centuries has been agriculture, should be compelled to import food stuffs from other countries costing on the average about 150 crores per year which is really eating into the very vitals of the development of our country. Within the short time that is available, I may not be able to bring to the notice of the hon. Minister many of the things which have come to my notice which would go some way to the improvement of the production of agricultural foodstuffs in this country. I speak from my own experience of agriculture and I hope the hon. Minister, the young Minister who is an agriculturist himself—I believe at any rate he has had agricultural education in a college and with his enthusiasm and zeal would do a good deal to improve the conditions in this department.

Lest I should forget, I would bring to his notice one thing. I do not know whether to-day any permits are necessary for exporting onions and chillies. Onions could be produced twice or thrice in a year, so also chillies. If any limitation of export of these two stuffs are to be introduced, it would be mainly for the sake of conserving quantity for our own consumption but when we get a fairly good price by exporting these two stuffs, when these could be produced twice or thrice a year and when these could be produced so for as south India is concerned in almost all the soils of the country, I see no purpose in having any limitation of export. If to-day that system still continues, I would request the hon. Minister to address the Government of India to see that this restriction is removed. A very important feature which has already been brought to the notice of the Minister for increasing production of foodstuffs is steps to be taken for plant

protection. It is a sad and awful sight to see that some of our food crops such as groundnut, turmeric and what not are being destroyed by these pests. Whatever steps could be taken by the Ministry in improving in this direction would be worthwhile. The provision that is made to-day for having only one mobile van for the purpose of quick help is not enough and the vain promise that three more mobile vans will be introduced in this State during the next Five Year Plan is absolutely inadequate. Any amount of money that is spent in this direction, is, I say worthwhile because we could save crores and crores worth of produce by taking proper steps and that too in time. I was always feeling that the number of agriculture graduates is inadequate for the purpose and I have been feeling that one more agriculture college would be necessary in our State and I am glad that the Government proposes to have an agriculture college. I should only plead that that college should be located in Cuddapah. It is, I am told, is to be located at Rayalaseema. Cuddapah, or even for the matter of that, even Nandyal are suitable for this purpose. When the agriculture school from Madras was shifted as an agriculture college for Coimbatore, the one objective was to have both red soils as well as black-cotton soil at the same place as specimens. To-day either at Cuddapah or at Nandyal you have got all sorts of red soil, gravel soil and black cotton soil. So far as irrigation facilities are concerned. both well-cultivation as well as cultivation by means of channels are available and I hope that the Governmentt will come to a decision with regard to this immediately. I am also glad that at Cuddapah they are locating the station for having the mobile van for the purpose of putting down pests. Ordinarily, Cuddapah is neglected for these purposes. Cuddapah is a central place for Rayalaseema, with Nellore on one side, Chittoor on one side, Anantapur on one side and Kurnool on another side. Cuddapah is in a central position and for the purpose of locating any office, it ought not to be neglected because it can easily serve the purposes of Rayalaseema and also other places.

One thing I should bring to the notice of the hon. Minister is, so far as cultivation is concerned,

water is absolutely necessary and for this purpose, the composite Madras State as well as the Andhra Pradesh Government have been doing something in the way of helping the ryots for sinking their own wells. They have hithero been giving a sort of subsidy, not a mere loan, but a subsidy for sinking wells. I say that a subsidy also is necessary. A mere loan to be repaid at some time is not of much help. If you want really more wells to be sunk, ryots must be induced, they must be told that here is money which you get free and that you have some more money in the shape of loan. I know what the good purpose subsidy has served in the composite Madras State as well as in Andhra Pradesh. I personally know of my own village and a number of other villages how ryots have been induced to sink their wells on account of this subsidy. They must be induced to sink their wells. Mere loan is not of much help. We have already had enough occasions on which loans could be given for sinking wells and very few ryots have taken advantage of it. The offer of subsidy only would go a great deal in the sinking of wells which will certainly help in the matter of agriculture.

There are a number of things which I want to speak. If the Minister could do anything in the way of stablising the prices of agricultural foodstuffs, it has to be done The young Minister should immediately take steps with the co-operation of the Union Government. The refresher course intended for the purpose of young farmers for six months, will serve very little or practically no purpose. The course must at least be for a year. That is the least that can be expected. So also the training that is now given to the agricultural maistries and fieldman and also rural workers who are now employed in the Panchayat Samithis in agriculture is not enough. Little knowledge is very dangerous. The instruction that is given by maistries or rural workers to ryots sometimes leads every ryot to great difficulties and loss. I remember a relation of mine who was advised by an agriculture officer a wrong method. Probably he did not know proper method himself. The result was that he lost somewhere about 800 Cheenee trees. I have been claiming and agitating for that every medical graduate

should have good knowledge of medicine. I would also ask the Minister to see that our agriculture graduates also get a very good agriculture education. The conditions in Rayalaseema are to be specially noted, and consider how it is possible for us to help Rayalaseema. No doubt there are one or two good schemes for utilising the waters of our perenniel rivers Krishna and Tungabhadra. Something has been done so far and we expect that in the years to come something more would be done. With all that, a major portion of Rayalaseema is not covered by any perenniel source of water. Next take our own rivers, our own rivers which are fed by rain which is not constant and which are therefore not of much use. They could be put to a certain amount of use. Any number of tanks which have been dug by our previous rulers like Sree Krishna Devaraya and others are to-day serving a good purpose. With all that, a good portion of the land in Rayalaseema has to depend mainly on fickle rain. What is it that we could do to help them? Fortunately for I thought our climate, our soils and the little water that is possible in our tanks and wells could be utilised for a better purpose if we take up a programme for growing more fruit trees like mango, cheenee and others. Now some hopes have risen in my mind when I saw particular variety of grape which is grown here at 20,00 or 30,00 rupees per acre. Taking into consideration the climate of Rayalaseema which is as good as Hyderabad climate, if not better, steps could be taken to make those people prosperous by growing grapes. No doubt the Government is always thinking to do some thing in that direction, but I hope steps will be taken immediately to start demonstration farms, not in one place but in so many places of Rayalassema. As our friends have already pointed out, the research that has so far been done, I do not think is quite enough. I do not accuse the Government that they have not done anything in this matter. Something has been done, but many more research stations have to be established and various varieties of climates and soils do require the starting of many research stations in a number of places, 40 or 50 are not enough. From America we get so much of foodstuffs. What is the amount that they spend for research? Even crores and

croses are spent. I also feel Sir, in this country, the amount of money that we are spending for some time in the matter of research is very very little and to-day time is come when really crores and crores ought to be spent in the matter of research alone and get some of our best men to do research. Research as another member put it, should not be for people who cannot get entrance into some other department. We are told that much more food produced in this country. But I must bring to the notice of our Minister that the statisticians are giving us an incorrect idea of the quantity of food grains that is produced. I may characterise it as of no use. I know what is the sort of calculation that is made in the villages by the karnam and probably by others also. Some sort of rough estimate was done not even that on an average. I knew Sir, the engineers when they estimate a particular project say that the return would be say 650 tons. Sometimes it turns out to be only 20 tons and sometimes it may be 100 or 120 tons. Unless we perfect our system of statistics so far as this at least is concerned, we will not be in a position to make a proper estimate of the food that this country produces. Poor Minister was once deceived on account of this sort of reports. After all, more and more has to be done in the way of getting better production in our country.

I want to bring to the notice of the Minister, one point with regard to the starting of more stations for fruit research. Why is particularly Tirupati selected? Tirupati is only about 20 to 35 miles from Kodur, Cuddapah District. Kodur is having a big station, There is not much difference, I believe, in the matter of climate. If it is really needed there for starting a station as a sub-unit, I have nothing to say. Probably the claimate and soils of Kodur and Tirupati are not very different. If by locating another research station there, it will serve useful purpose, you may do it. Otherwise, select another place where it will be of good and useful purpose.

One thing, I want to bring to the notice of the Minister. I felt about the export of groundnut cake out of this country which may be for earning exchange for a very useful purpose. I do not think that the purpose could be more useful than production of more

food in this country. It is a wrong notion that groundnut is a commercial crop. Which is not a commercial crop? Is not paddy a commercial crop? We are selling to so many other places. There is more food in groundnut than probably in others. It is calculated that two-thirds of it will mainly be valued for food quality for our people. Particularly for our cattle, we use groundnut cake. For manure it is very useful, and as such, it is ununderstandable how either the local Government or the Government of India could have been induced to the export of groundnut cake.

I hope the hon. Minister will take steps to see and advise the Government of India not to permit any more exports of ground-nut cake.

There is one more thing with regard to the construction of buildings—particularly quarters for constables, clerks and people of that type and even for big officials I would like to say that more space should be provided in the back-yard of the house for them to raise a kitchen garden. I do hope that the hon. Minister for Agriculture will advice the P.W.D. Minister so that in formulating the schemes for building quarters in Hyderabad and other places more space is provided in the back-yard where they can grow vegetables, fruits, etc. Madras has realised the importance of it. I hope the P.W D. Minister who is not here now will take the advice of the Agriculture Minister and will do his best.

Thank you for giving me this opportunity to speak, sir.

(Mr. Speaker in the Chair)

*శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుత్తని-జనరల్): అధ్యక్షా, మన వ్యవసాయ శాఖామాత్యులు తెచ్చిన డిమాండును సంతోషంగా ఆమోదిస్తున్నాను. అయితే ఇంతతక్కువ మొత్తానికి **Cabinet** లో ఎందుకు అంగీకరించినారో అదిమాత్రం తెలియకుండా ఉంది. వ్యవసాయంమీద ఆధారపడిన దేశం హిందూదేశం అంటారు. అయితే మన మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికలకాలం అవుతూ ఉండి కూడా ఆహారధాన్యాలను పరాయిదేశంనుంచి తెప్పించుకునే అవస్థలోనే ఉన్నాం. అయితే ప్లానులో అనేకమైన స్కీములను వేసినారు. వాస్తవమే, అవన్నీ **practice** లో పెట్టడానికి సరిపోతుంది. కాని ఫలితాలు చేతికి అందు

కునే పరిస్థితి రాలేదని తోస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో రైతులు వ్యవసాయం చేస్తున్నారు. వారికి కావలసిన సదుపాయాలు అందజేయడం అనేది జరగడంలేదు. దీనిని అనేకసార్లు సభ్యులు మన ప్రభుత్వదృష్టికి తెస్తుంటేకూడా ప్రభుత్వం ఆరకంగా ఆలోచించడం లేదు. ఢిల్లీలో తయారుచేసిన స్కీములను గ్రామాలలో అమలు పెట్టడానికి చూస్తున్నారు. కాని మాతాత ముత్తాతలు తోలుతూఉండే మడకను **improve** చేసుకోడానికి ఏతమును **improve** చేసుకోడానికి ఏరిసెర్చికూడ జరుగలేదు. ఇది చాల విచారకరముగా ఉంది. మడకను **improve** చేసి రెండుమడకలు చేయగలపనిని ఒక మడక, ఎద్దులతో చేయడానికి వీలుగాచేసిన రిసెర్చి కనబడలేదు. తరువాత అంశము ట్రాక్టర్లు. అమెరికాలోని సేద్యమునకు ట్రాకర్లు సరిపోతవిగాని, మనదేశంలోని సేద్యమునకు ట్రాక్టర్లు పనికిరావు. 200 ఎకరాలుగల ఒక **holding,** ఒక చదరం భూమి హిందూదేశంలో వ్యవసాయ అభివృద్ధికాంచిన ఆంధ్ర రాష్ట్రములో కూడ లేదు. రెండుమూడు ఎకరాలున్న భూమిని దున్నాలంటే ట్రాక్టరు వ్యవసాయము చాల కష్టము. ఇట్టి పరిస్థితులలో ఇంజనీరింగు డిపార్టుమెంటును దయచేసి **wind up** చేసి రైతులకు మేలు కలుగజేయవలసినదిగా అయిదు సంవత్సరాల నుండి చెబుతున్నాను. ఆ డిపార్టుమెంటుకయ్యే **supervision and overhead charges** మొత్తం ఖర్చు ఎంత, దానివల్ల రైతులకు వచ్చే ఆదాయం ఎంత ?

I challenge the Government that even today that is the most cruel expenditure that we are making.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే రైతుకు ఇంజను కావాలంటే జిల్లా హెడ్‌క్వార్టర్సుకు పోయి తీసుకురావాలి ; దానికి బాడుగ రైతు పెట్టుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : ఏ డిపార్టుమెంటు అంత **cruel** గా ఉన్నదని చెబుతున్నారు ?

శ్రీ పి. గోపాలురెడ్డి : అగ్రికల్చర్‌లోని ఇంజనీరింగు డిపార్టుమెంటు. అది చాల నష్టదాయకమని చెబుతున్నాను. దుర్మార్గమని ఎట్లా చెప్పగలను ? వారి దగ్గర కత్తులు వగైరాలు లేవు. కాని వారికయ్యే ఖర్చు చూడండి. అసిస్టెంటు ఇంజనీరు, సూపర్వైజర్లు ఉంటారు. 150 ఇంజన్లు ఒకచోట ఉంటవి. 25 ఇంజన్లు సక్రమంగా పనిచేయడంలేదు. 5 ట్రాక్టర్లు ఉంటే 2 ట్రాక్టర్లు పని చేయడం లేదు. మూడు ట్రాక్టర్లకు ఫోర్మను, అసిస్టెంటు ఇంజనీరు, జూనియర్ ఇంజనీరును వేస్తారు. వారిమీద అయే ఖర్చుకు తగినట్లుగా రైతుకు ఉపయోగం ఉంది అంటే సంతోషిస్తాను. పదివేల రూపాయలు ఖర్చుపెట్టినా వేయి రూపాయలు ఆదాయమైనా రైతుకు రావడంలేదని చెప్పడానికి విచారం

వెలిబుచ్చలేకుండా ఉన్నాను. **Seed farms** అంటున్నారు. 400 **seed farms targets** వేసినారు. ఆ **seed farms** ను చూస్తే నవ్వొతప్పదు. రైతుల దగ్గర మంచి విత్తనాలకు నాలుగు రూపాయలు అదనంగా ఇచ్చి తీసుకున్నా నష్టం లేదు. ఆమాదిరిగా ఎందుకు చేయకూడదు? రిసర్చికి **varieties** తయారు చేయడానికి ఒక **research station** వేయండి. మంచి విత్తనాలు తయారు చేయండి. రైతులకు ఇవ్వండి. ఇప్పుడు జరుగుతున్న పద్ధతిలో **seed farms, seed godowns** దుబారా అనిపిస్తుంది. అది **practical** గా చూసినవాళ్లు ఆలోచించిన వాళ్లకు తెలుస్తుంది. దాని వల్ల ఢిల్లీ నుంచి వచ్చిన స్కీమును అమలుపరిచినామనే సంతోషం తప్ప మరేమీ లేదని విన్నవిస్తున్నాను. ఎరువుల పంపకానికి మనకు కావలసిన ఎరువులు రావడం లేదు. మన ప్రభుత్వంవారు చాలవరకు కృషిచేస్తున్నారు. సంతోషం. అయితే ఇటీవల ప్రభుత్వంతలపెట్టిన ఫర్టిలైజరు ఫ్యాక్టరీ ఆంధ్రదేశంలో రాబోతున్నది.

కాబట్టి ఆ విషయంలో కొరత సక్రమంగా తీరుతుందని ఆశిస్తున్నాను. తప్పకుండా ప్రభుత్వం పట్టుదలతో చేస్తారని విశ్వసిస్తున్నాను. ప్రస్తుతం ఎరువుల పంపకంలో రైతులకు ఏ మాత్రము అనుకూలముగా లేదు. అయితే రైతులే దానిలో కొంతవరకు బాధ్యులుగా అవినీతికి పాలుపడుతున్నారు. తరువాత **green manure** తయారు చేసుకోడానికి అడవులలో ఆకులు తెచ్చుకోడానికి రైతులు లంచం ఇచ్చిన తరువాత కూడా ఆకులు అందడములేదు. 24 గంటల లోగా తెచ్చుకోడానికి తాలూకా హెడ్‌క్వార్టర్స్ నుండి పర్మిటు తెచ్చుకుని కూలివాడు దొరకకనో, లారీ దొరకకనో పర్మిటు తేదీకి ఒకదినం దాటినదంటే ఫారెస్టుగార్డు లారీని ఆపి ఆకును వేలం వేయిస్తాడు. రైతు ఆకును తీసుకుని పోయి బ్లాకుమార్కెట్టులో అమ్మడు కదా? నేలకు మాత్రమే వేస్తాడు. అటువంటి విషయాలలో ప్రభుత్వం **liberal** గా లేకుండా ఇటువంటి కట్టుదిట్టాలు చేస్తుంటే **green manure** అయినా వేయడానికి అవకాశం లేకుండాపోతుంది. **iron and steel** వ్యవసాయమునకు కావలసిన పార, మొదలగు చిన్న పరికరాలకు కావాలని వ్రాయడమే తప్ప రావడం లేదు. అవి గృహనిర్మాణమునకు పోతున్నవి. ఒకవేళ వచ్చినా చిత్తూరు వానిని పోయి అనంతపురము లోను, నెల్లూరు వానిని పోయి బెజవాడలోనూ తీసుకోమని చెప్పడం జరుగుతున్నది. ఒక డిపార్టుమెంటుకు ఇంకొక డిపార్టుమెంటుకు కో-ఆర్డినేషను లేదు. అటువంటి సందర్భములో వ్యవసాయమును అభివృద్ధి చేయాలనే పట్టుదలతో వ్యవసాయ మంత్రిగారు ఇచ్చే వస్తువులను ప్రత్యేకంగా **agricultural quota** గా డిపార్టుమెంటు ద్వారానే పంపకం చేయాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ ఇ. చెన్నప్ప (మహబూబ్ నగర్) : అధ్యక్షా ! ఈనాడు వ్యవసాయ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ వారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకు రాదలచుకొన్నాను. దేశానికి రైతు వెన్నెముకవంటి వాడని అందరకూ తెలుసును. అయినప్పటికి ఆహారధాన్యాలు అధికంగా ఉత్పత్తి కావాలని ఒకవైపు కోరుతూ మరోవైపు దానికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయలేక పోతున్నామని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ధరల విషయంలోకాని, ఎరువుల విషయంలోకాని, అడవులకు వెళ్ళినపుడు జెంగ్లాత్ వారు పెట్టే ఇబ్బందులవల్ల కాని రైతులు చాల బాధపడుతున్నారు. ఎరువుకొరకు పచ్చి ఆకులు కోసుకొనటానికి అడవులకు పోతుంటే జెంగ్లాత్ వారు వారిని ఆటంకపరచి ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందుచేత వారికి అలాంటి ఇబ్బంది లేకుండా చేయాలనీ, అంతగా అవసరమైతే 4, 5 బండ్లు తీసికుపోవచ్చునని, అంతకంటే ఎక్కువ కావాలంటే పర్మిషన్ తీసుకోవాలని రూల్స్ చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. నేను ఎన్నోసార్లు వెళ్ళి వారిని విడిపించటం జరిగింది.

ఈనాడు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని పెద్ద గందరగోళం బైలుదేరింది. ఈనాడు ఎమ్మోనియం సల్ఫేటుకుకాని, సూపర్ ఫాస్ఫేటుకు గాని మిగిలిన వాటిని రైతు ఖర్చుచేసే డబ్బును పంటపండిన పిదప వచ్చే ధాన్యాన్ని పోల్చిచూస్తే అతనికి మిగిలేది ఏమీ వుండదు. తెగుళ్లు రాకుండా దైవానుగ్రహంవల్ల పంట సరిగా పండితే సరి లేకపోతే రైతుకు విపరీతమైన నష్టం కల్గుతుంది. రైతు అమ్మిన ధరకు గంజులో వున్న మధ్య దళారీలు, చిన్న వ్యాపారులు 15, 20 రూపాయల తేడాతో అమ్మటంవల్ల ధరలు ఎక్కువ అవుతున్నాయి. ఇవాళ 62, 63 రూపాయలకు గంజులో అమ్ముతున్న సన్న బియ్యమును చిన్న వ్యాపారులు, చిల్లర వర్తకులు 75 రూపాయలకు అమ్ముతున్నారు. అంటే ఆ లాభమంతా మధ్యదళారీలకే పోతున్నది కాని రైతుకు పోవటం లేదు. ఆ ధరంతా రైతుకు పోతున్నదనే నినాదం తప్పని మనవి చేస్తున్నాను. మన కమ్యూనిస్టు మిత్రులు పల్లెలకు వెళ్లి రైతులకు 'ధరలు పెరిగే వరకు స్టాక్ చేయండి' అని చెబుతూ సిటీలలో లేబర్ మూమెంట్ తెచ్చి strike చేయిస్తున్నారు. రైతు ఎప్పుడూ నిర్మాణ కార్యక్రమంలో వుండి, పల్లెలలో తమ పొలంపనులు చూచుకోవటం తప్ప strike చేయాలనే ఉద్దేశం వారికి లేదు. ఆవిధంగా రైతులు నడుంకట్టి strike కు పూనుకొంటే వారికి తప్పక విజయం కలుగుతుంది: కనుక వారి విషయాలు శ్రద్ధగా ఆలోచించమని కోరుతూ విరమిస్తున్నాను.

***శ్రీ కె. ఎల్. నరసింహారావు** : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండుతో మేము సంతృప్తి చెందలేకుండా ఉన్నామని తెల్పుటకు విచారిస్తున్నాను. మంత్రిగారు తమ ఉపన్యాసం ప్రారంభములో మనది ప్రధానముగ వ్యవసాయక రాష్ట్రము, వ్యవసాయమును అభివృద్ధి పరచడము మన ముఖ్య ఆశయములలో నొకటి కనుక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించేటప్పుడు మన జాతీయ ప్రణాళికలలో పరిశ్రమలకు కూడ ప్రాధాన్య మివ్వబడిందని అన్నారు. అంతేకాకుండా మన రాష్ట్రమునకు సంబంధించినంతవరకు ముఖ్యంగా వ్యవసాయమునకే ద్వితీయ ప్రణాళికలో ముఖ్యస్థానమును ఇచ్చినామని కూడ అన్నారు. ఈ ప్రణాళిక కాలములో 16.43 లక్షల టన్నుల ఆహార ధాన్యాదులను అదనముగ పండించాలని మనము టార్గెటుగా పెట్టుకున్నాము. ప్రణాళిక యొక్క మొదటి రెండు సంవత్సరములలోను రాష్ట్ర విభజన, నూతనరాష్ట్ర నిర్మాణం జరిగింది. ఆ కారణమువల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడి, పనులు మందకొడిగా నడచినవి. వచ్చిన ఫలితములనుబట్టి అయినను ప్రణాళిక సాంతం అయ్యేలోగా టార్గెటు పూర్తిచేయగలమనే ఆశ ఉన్నదని అన్నారు, అందుకు సంతోషము. మనది వ్యవసాయికరాష్ట్రం. మన రాష్ట్ర జనాభాలో నూటికి ఎనభై మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. వారి సమస్యలను చూడవలసిన బాధ్యత ఈ డిపార్టుమెంటుకు ఉన్నది. అలాంటప్పుడు ఈ డిపార్టుమెంటుక్రింద బడ్జటులో కేటాయించిన మొత్తమును మొత్తము బడ్జటుతో పోల్చిచూస్తే, దేశ అవసరములదృష్ట్యా అది చాలా తక్కువలనే చెప్పక తప్పదు. ప్రతి పద్దు విషయములోను ఆ డిమాండుపై చర్చ జరుపునప్పుడు దానికి కేటాయించిన మొత్తం తక్కువగ ఉన్నదని గౌరవ సభ్యులు విమర్శించడం జరుగుతున్నది. ఇది సరైన విధానము కాదని ఒక మంత్రిగారు తమ డిమాండుపై జరిగిన చర్చకు సమాధానము చెబుతూ అన్నారు. ఇది రెండుమూడు రోజులక్రితమే అన్నారు. నేను ఆ దృష్టితో మాట్లాడడములేదు. మన దేశ ఆహారపరిస్థితిని, తద్వారా ప్రజలు పడే ఇబ్బందులు పరిశీలించిన తరువాత ప్రతి వ్యక్తి కూడ ఈ డిమాండు విషయములో తక్కువ కేటాయించారని అనగలరు. ఇది మంత్రిగారు అంగీకరించగలరని మనవి చేస్తున్నాను. మన పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికే ఎక్కువ ప్రాధాన్యమును ఇచ్చాము గనుక, పంట విషయములో మనము పెట్టుకున్న టార్గెటును ఏదో ఒక విధముగ పూర్తిచేసుకోగలిగాము కాబట్టి మనము సంతృప్తి చెందవచ్చునని మంత్రిగారు చెప్పవచ్చు కాని అది సరైనదికాదు. 1951-52 వ సంవత్సరములో మనము మొదటి పంచవర్ష ప్రణాళికను వేసుకున్నాం. అది పూర్తిఅయింది. తరువాత ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పుడు దానియొక్క తుది సంవత్సరములో ఉన్నాం. మనది వ్యవ

సాయిక రాష్ట్రం కాబట్టే ఈ రెండు ప్రణాళికలలోను వ్యవసాయానికి ప్రాధాన్యత నిచ్చారని దానికొరకు కొన్నికోట్లు ఖర్చుచేశాం అని మంత్రిగారు చెప్పారు. వారు చెప్పినదానికి తోడుగా మనం ఉత్పత్తిలో కొంత అభివృద్ధిని సాధించాం, సంతోషమే. కాని దీనివల్ల సాధారణ రైతు ఎంతవరకు బాగుపడగలిగాడు ? కొనుదారు కష్టములు కొంతవరకైనా పరిష్కరింప బడినవా ? అనేది పరిశీలించి చూస్తే పరిస్థితులు ఏమాత్రము కూడ ఆశాజనకంగా లేకపోగా, అందుకు భిన్నంగా కనిపిస్తున్నవి. ప్రభుత్వంవారు మాకు సప్లయి చేసిన లెక్కల ప్రకారమే చూస్తే తినుబండారముల ధరలు ఏవిధముగ ఉన్నవని చూస్తే పరిస్థితి ఏమిటో మనకే బోధపడగలదు. 1951—52 లో అంటే, ప్రథమ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించిన మొదటి సంవత్సరములో ఒకటవరకం, రెండవ రకం ధాన్యం సగటుధర స్టాండర్డు మణుగు ఒకంటికి రు. 8·93 న. పైసలు ఉంటే 1959 వ డిసెంబరులో రు. 15·03 న. పై.లు ఉన్నది. అంటే ధర 67% పెరిగిందన్నమాట. రెండవరకం బియ్యం ధర రు. 15·61 న. పై. లు ఉంటే రు. 22 82 అయింది. అంటే 46% పెరిగినదన్నమాట. అట్లాగే సామాన్య ప్రజలు తినే సజ్జ రు. 9·22 న. పై. లు ఉంటే రు. 12·71 న. పై. లు అయింది. అంటే 37·9% పెరిగింది. జొన్నలు చూస్తే రు. 10-45 న. పై. లు ఉంటే రు. 15-09 న పై. లు అయినది. అంటే 44% పెరిగింది. పెసలకు 1951 లో ధరలు తెలియ లేదు. కాని 1953 లో పెసల ధర రు. 13-59 న. పై. లు ఉంటే 1959 వ డిశంబరులో రు. 18-88 అయింది. అంటే 38·9% పెరిగింది. కందుల ధర 1951 లో రు. 12-19 న.పై. లు ఉంటే 1959 డిశంబరులో రు. 16 77 న. పై. లు అయింది. అంటే 37-5% పెరిగింది. బెల్లం 1951 లో రు. 13-67 న. పై. లు ఉంటే 1959 డిశంబరులో రు. 22-97 న. పై. లు అయింది. అంటే 68% పెరిగింది. అధ్యక్షా, చింతపండు ధర మరీ విపరీతంగా పెరిగిందని గుర్తించాలి. 1951 లో రు. 16-79 న. పై.లు ఉంటే 1959 డిశంబరులో రు. 57-12 న.పై. లు అయింది అంటే 34% పెరిగిందన్నమాట. ఈ ధరలు నేను సిద్ధపరచినవి కావు. ఈ లెక్కలు ప్రభుత్వంవారు ఇచ్చినవే. కొన్ని కోట్లు ఖర్చుచేశామని అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికి రెండు ప్రణాళికలు వేశారు. కాని ఆహారధాన్యాదులకు ధరలు రోజు రోజుకు ఆకాశానికి అంటుతూనే ఉన్నవి. ధరలు ఇంత విపరీతంగ పెరిగిపోవడము వల్ల దేశములో **Common man** కు, కొనుగోలుదారుకు సరైన పద్ధతిలో తగినంత ఆహారాన్ని ప్రభుత్వము అందించలేకపోతున్నా రనునది, ఈ విషయంలో ప్రభుత్వం **fail** అయింది అనునది స్పష్టం. ధరల విషయములో కమ్యూనిస్టులు అక్కడ రైతులవద్ద ఒకమాట, ఇక్కడ కూలీలవద్ద ఒకమాట చెబుతూ ఉంటారని శ్రీ చెన్నప్పగారు మాట్లాడుతూ, కమ్యూనిస్టులమీద నిందవేస్తూ ఒక విసురు విసిరారు. పాపం! కమ్యూనిస్టులు చేసిన బహిరంగసభలలోగాని, అంతరసభలలో

గాని వారు ఎప్పుడు పాల్గొని ఎరుగరు. ఎన్నికలు జరిగేటప్పుడు తమ ఓటర్లకు వారు ఇచ్చిన వాగ్దానములను మరచిపోయారు కాబోలు. కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్న తరువాత ఏదో ఒకటి ఊహించుకుని ఇతరులమీద నిందలు వేయడం అనేది పనిగా పెట్టుకున్నారు. వారు ఎప్పుడు ఉపన్యసించినా కమ్యూనిస్టుపార్టీ మీద ఏదో ఒక విసురు విసరకుండా ఉండలేకపోతున్నారు. అది వారి స్వభావం అని వదిలివేద్దాం. ధరల పెరుగుదలవల్ల రైతులు లాభపడుతున్నారని మేము ఎన్నడు అనలేదు. ధరల పెరుగుదలవల్ల మధ్యదళారులు, ధాన్యాన్ని నిలువ చేయగలిగిన పెద్ద భూస్వాములు మాత్రమే లాభపడుతున్నారు. నాకు ఉన్న అనుభవాన్ని బట్టి సాధారణ రైతులు కళ్ళాలలో తన ధాన్యాన్ని అమ్మకుండా శిస్తుకట్టడము అనేది చాలా తక్కువ. శిస్తుకట్టటానికి కళ్ళంలోనే ధాన్యాన్ని అమ్ముకొనవలసి వస్తున్నది. కళ్ళాల తరుణంలో ఎక్కువ ధరలు ఉండవు. ఆధాన్యాన్ని వ్యాపారస్థులు, డబ్బుగల భూస్వాములు తక్కువ ధరలకు కొని, నిలువచేసి తరుగు మాసములలో వారు ఆ నిలువధాన్యాన్ని విపరీత ధరలకు అమ్మి లాభము పొందుతున్నారు. దీనివల్ల సాధారణరైతుకు గాని, ఇతర కొనుగోలుదార్లకు గాని గిట్టేది ఏమీలేదు. అందుకనే కళ్లాల రోజులలోను, ఇతర రోజులలోను మార్కెటులో ప్రభుత్వం ధాన్యాన్ని కొని నిలువచేయాలని, తరుగుమాసములలో ఆ ధాన్యాన్ని మార్కెట్లకు విడుదల చేయడము ద్వారా ధరల పెరుగుదలను అరికట్టాలని, సరసమైన ధరలకు కొనుగోలుదార్లకు ధాన్యం లభించునట్లుగా ప్రభుత్వం చూడాలని, అదేవిధంగా రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, ఇతర వస్తువులుకూడ సరసమైన ధరలకు అందునట్లుగా చూడాలని, మేము పదేపదే కోరుతూవస్తున్నాం. ఒక లక్ష టన్నుల ధాన్యాన్ని కొందామని అనుకున్నాము కాని, తొమ్మిదివేల కంటే ఎక్కువ సేకరించలేకపోయా మని మంత్రిగారు చెప్పారు. చౌకడిపోల విషయము వచ్చినప్పుడు ముఖ్యంగా పట్టణములలోనే ఏర్పాటు చేయడమనేది ప్రభుత్వంయొక్క పాలసీగా కనబడుతున్నది. అందులోకూడా ఈ హైదరాబాదు, సికింద్రాబాదులలోనే చౌకదుకాణాలు పెట్టారు. నెల్లూరు, విశాఖపట్టణముల లోను, విజయవాడలోను పెట్టుదా మనుకున్నాం కాని, పెట్టలేకపోయినా మన్నారు. నాగార్జునసాగర్ డాముపద్దను, ఇతరచోట్లలోను పనిచేసే కార్మి కులు, ఇతర ఉద్యోగస్థులు చాలామంది ఉంటున్నారు. ఆహారధాన్యాలు సక్ర మంగా దొరకక వారు హెచ్చుధరలు పెట్టి కొనుక్కొనలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వరంగల్ పట్టణము ఉన్నది. అక్కడ కనీసం చౌక దుకాణాలు ఏర్పాటు చేద్దామనికూడ అనుకోలేదు. బ్రహ్మాండమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టును నిర్మించటానికి రాత్రింబవళ్ళు పనిచేస్తున్న కార్మికుల ఎడల, ఉద్యోగస్థుల ఎడల ప్రభుత్వం ఎంతశ్రద్ధ చూపుతున్నదో దీనివల్ల అర్థ మవు

తున్నది. పంటలకాలములో ప్రభుత్వం మార్కెటులో ప్రవేశించి, రైతులనుండి ధాన్యాదులను కొని, తరువాత అవసరమైనప్పుడల్లా తను నిలువచేసిన ధాన్యమును మార్కెటులోనికి పంపించడముద్వారా ధరలను అదుపులో పెట్టటానికి వీలు అవుతుంది. అలా చేయడము ప్రభుత్వబాధ్యత అని చెప్పదలచినాను. ధరలను అదుపులో పెట్టటానికి ప్రభుత్వం ఏమి చేయదలచింది మంత్రిగారు తమ ఉపన్యాసములో ఎక్కడా చెప్పలేదు. వ్యవసాయపుమంత్రి ఆహారధాన్యాల ధరల విషయములో మూకీభావం వహించడం ఏమాత్రం సహించదగిన విషయము కాదు. అయినా వారు నా సూచనలను గురించి ఆలోచిస్తారని తగు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రములోని వ్యవసాయమును గురించి కొన్ని ముఖ్యవిషయములు మాత్రమే చెప్పదలచినాను. మనది వ్యవసాయిక దేశం. మన రాష్ట్రములో మాగాణీకన్న మెట్ట చాలా ఎక్కువగ ఉన్నది. ఈ విషయం అందరు అంగీకరిస్తారు. మన రాష్ట్రములో సాగు అయిన మొత్తం భూమిలో 1955-56 లో మాగాణీ 21% ఉన్నది. 1956-57 లో 25% మాత్రమే ఉన్నది. దీనిని ప్రభుత్వంకూడ అంగీకరిస్తుంది. ఇది ప్రభుత్వము ఇచ్చిన లెక్కలే. కాని ఈ డిపార్టుమెంటు తాను విధించుకుంటున్న టార్గెట్సును పూర్తి చేయడంలో మాగాణీప్రాంతమును గురించి ఎంత శ్రద్ధ చూపుతున్నదో మెట్టప్రాంతమును గురించి అంత శ్రద్ధ చూపడములేదు. పైగా పూర్తి అశ్రద్ధయే ప్రదర్శిస్తున్నది. అంతమాత్రాన మాగాణీప్రాంతాల రైతులందరి అవసరాలను ఈ డిపార్టుమెంటు తీర్చగలిగిందని చెప్పడము నా ఉద్దేశము కాదు. వారుకూడ ఇబ్బందులలోనే ఉన్నారు. వారి సమస్యల పరిష్కారము గురించి ప్రభుత్వము యింకా శ్రద్ధ చూపవలసి యున్నది. ఆ విషయములో ఏ విధమైన అభిప్రాయభేదం ఉండవలసిన అవసరములేదు. కాని మెట్టప్రాంతాల రైతుల సమస్యలు పరిష్కరించడములోను, అక్కడ పంటలను పెంచడములోను రైతులు అవలంబించవలసిన విధానాలను వారికి బోధించడములోను తగుశ్రద్ధ చూపాలని, అశ్రద్ధ పనికిరాదని చెప్పడంమాత్రమే నా ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను. **Second Five Year Plan** యొక్క **Review of progress** 1958–59 అనే పుస్తకమును మాకు సప్లయిచేశారు. రైతులకు ఎరువులు విత్తనాలు సప్లయి చేయటానికి ఆ సంవత్సరానికి టార్గట్లు విధించుకున్నారు. ఆంధ్ర ప్రాంతానికి ధాన్యం అంటే విత్తనాలు సప్లయి చేయవలసిన టార్గటు 6957 టన్నులు ఉంటే ఇచ్చినవి 5900 టన్నులు. **Green manure** టార్గెటు 166 టన్నులు అయితే సప్లయి చేసింది 483 టన్నులు. ఇవి మాగాణీ ప్రాంతానికి సంబంధించినవి. ఇక మెట్టప్రాంతానికి సంబంధించినవి చూద్దాం. **Ground-nut** సప్లయి చేయవలసిన టార్గెటు 4281 టన్నులు అయితే సప్లయిచేసింది 89 టన్నులు మాత్రమే. **Millets** టార్గెటు 1942 టన్నులు అయితే, సప్లయిచేసింది

368 టన్నులు. Pulses టార్గెటు 405 టన్నులు అయితే, సప్లయిచేసింది 5 టన్నులు మాత్రమే. అదేమాదిరి తెలంగాణా ప్రాంతంలో Paddy targets 3435 tons అయితే achievements 3207 tons. Jawar and maize యొక్క target 623 tons అయితే సప్లయిచేసింది 106 tons మాత్రమే. Wheat target 48 tons అయితే achievements 5 tons only. ఈవిధంగా ఎరువులు విత్తనాలు సప్లయిచేయడములో కూడ మెట్టప్రాంతాల విషయములో ఎంత అశ్రద్ధ చూపుతున్నారోచూడండి. అధ్యక్షా, కొద్దిపాటివే అయినా మెట్టపైర్ల అభివృద్ధికిగాను అనుకున్న స్కీములను ఏవిధంగానీరుకార్చారో కొన్ని ఉదాహరణములను చూపిస్తాను చూడండి. ఆంధ్రప్రాంతములో మెట్టప్రాంతాల కొరకు వేసినస్కీము చూడండి. Scheme No. 24 - Cotton extension scheme - Provision 1 · 42 lakhs. Expenditure Rs. 0 · 413 lakhs అట్లాగే గుంటూరు నెల్లూరు జిల్లాలలో రాగులు ముఖ్యమైనటువంటి పంటలలో ఒకటి. దానికిగాను Scheme No. 31. Breeding superior strans of Ragi for the rain-fed and splash irrigated areas of the sandy soil of Guntur district అని ఒక్కస్కీము వేసుకుని దానికి కొంత డబ్బు కేటాయించుకున్నారు. ఆ స్కీమునే drop చేసేశారు. Scheme No. 35 Providing Research facilities in Agricultural Colleges, Bapatla కు provision Rs. 1 · 12 lakhs. స్కీమును implement చేయలేదు. Scheme No. 45—Development of Cashewnut-provision Rs. 6 · 22 lakhs Expenditure Rs. 2 · 299 lakhs మాత్రమే. New schemes విషయం చూడండి. Scheme No. 5—Provision Rs. 2 · 50 lakhs, expenditure Rs. 9,000. Scheme No. 6—Provision Rs 1. 29 lakhs, Expenditure Rs. 0 . 47 lakhs. Scheme No. 7—Provision Rs. 1 · 80 lakhs. Expenditure Rs. 0 · 31 lakhs. ఇట్లాగే తెలంగాణా ప్రాంతంలోకూడ కొన్ని ఉన్నవి. ఈ విధంగా మెట్టప్రాంతాలకు విధించుకున్న targets సక్రమంగా పూర్తిచేయకపోవడం గాని, స్కీములను drop చేయడం గాని, Not sanctioned అనడంగాని, చాలా ఉన్నది ఏమిటి ఈ అన్యాయం? ఈ డిపార్టుమెంటు ఇంత అశ్రద్ధగా వ్యవహరిస్తూ ఉంటే మనరాష్ట్రం బాగుపడేది ఎట్లా, అని అడగదలిచాను. Agricultural population లో అత్యధిక భాగమైన మెట్టప్రాంతపు రైతుల విషయంలో ఇంత చిన్నచూపు పనికిరాదు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ఇకముందైనా ఈ విషయమునుగురించి ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

వర్జీనియా టొబాకో విషయంలో (శ్రీ) ఎల్లమందా రెడ్డిగారు 74వ రూలు క్రింద నోటీసు ఇస్తే మంత్రిగారు సభావేదికమీద ఒక statement ను ఉంచి

నారు. ఈ వర్జీనియా టొబాకో అనేది మన రాష్ట్రములో చాలా ముఖ్యమైన పంట. ఇది ఎక్కువగా గుంటూరు జిల్లాలో పండుతున్నది. 1958-59 లో మన రాష్ట్రములో 3,54,500 ఎకరాలలో పొగాకును పండించారు. అందులో 2,02,120 ఎకరాలలో వర్జీనియా టొబాకో, 1,52,380 ఎకరాలలో నాటు పొగాకు వేయబడింది. భారత దేశములో ఉత్పత్తి అయ్యే వర్జీనియా పొగాకులో మనం రాష్ట్రములోనే 95% పండుతున్నది. విదేశాలకు పంపబడే మొత్తములో మన రాష్ట్రము బాపతు పొగాకే నూటికి 80% ఉన్నది. ఈ పొగాకును ఎగుమతి చేయడమువల్ల మనదేశానికి విదేశమారకం 16.05 కోట్లు 1958-59 లో లభించింది. అందులో మన రాష్ట్రంలో పండించి ఎగుమతి చేసినందువల్ల లభించింది. 15.24 కోట్లకు పైగా ఉన్నది. విదేశమారకం కొరతతో బాధపడుతున్న మనకు ఇది ఎంత ఉపయోగకరమో చూడండి. దురదృష్టవశాత్తు దీనిద్వారా లభించే విదేశమారకం కూడా మనరాష్ట్రానికి లభించడములేదు.

ఈ వర్జీనియాను పండించే రైతులు మంచి లాభములను సంపాదించడానికి అవకాశములున్నవి. కాని ఈ వ్యాపారమంతయు కొంతమందికి గుత్త అయి పోయినందువల్ల వర్జీనియా పండించే రైతులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తున్నది. మనరాష్ట్రంలో ఈ పొగాకును ఎగుమతిచేయు కంపెనీలు గాని, వ్యక్తులు గాని మొత్తము రెండువందల మంది వున్నారు ఇందులో నాలుగు కంపెనీలు మాత్రమే ప్రధానపాత్ర లభిస్తున్నవి. మన రైతులు అమ్మే మొత్తం వర్జీనియా పొగాకులో నూటికి అరవై వంతులు I. L. T. D వారే కొంటు న్నారు మిగతా 40% లోను 25% **National Tobacco Company, British India Tobacco Company, Golden Tobacco Company.** ఈ మూడు కంపెనీలు కొంటున్నవి. మిగతా 15% మాత్రం తతిమ్మా 196 కంపెనీలు కొంటున్నవి. దీనినిబట్టి ఈవ్యాపారం ప్రధానంగా **I.L T.D.** వారిది **monopoly** అయిపోయింది. వీరు రైతులను పెట్టే ఇబ్బందులు ఇన్నీ, అన్నీ కాదు. అత్యధిక వ్యయప్రయాసలకు లోనయి రైతులు ఈ పొగాకును పండిస్తారు. క్యూరు చేస్తారు. కాని అది మార్కెట్‌కు వచ్చేటప్పటికి పొగాకుకు ధర నిర్ణయము, అమ్మకము గురించి I. L. T. D. వారి దయాదాక్షిణ్యాల మీద వీరు ఆధారపడి ఉండవలసి ఉంటుంది. పొగాకు మార్కెటుకు వచ్చిన తొలిరోజులలో పుట్టి ఒకటికి రు. 700 లు, రు. 800 లు వేస్తారు. అదే క్రమ క్రమంగా రు. 300 లకు, రు.400 లకు తగ్గిస్తారు. ఈ రకంగా I. L. T. D. వారు, ఇతర రెండు, మూడు కంపెనీలవారు వ్యాపారాన్ని అంతయు తమ గుప్పెట్లో ఉంచుకొని రైతులను నానాబాధలకు గురిచేస్తున్నారు. కావున ప్రభుత్వం వర్జీనియా పండించే రైతులను I. L. T. D. వారి దయాదాక్షిణ్యాలకు వదల

కుండా ప్రభుత్వమే స్వయముగ విదేశాల డీలర్లతో **direct dealings** పెట్టుకొని ప్రభుత్వము స్వయముగ కొని **export** చేయాలి. ఆ విధముగ చేయడంద్వారా రైతులకు సహాయము చేయాలని, **I. L. T. D.** వారి గుప్పెట్లోనుంచి వారిని రక్షించాలని కోరుతున్నాను. ఇది విదేశాలతో ఆలోచించవలసిన సమస్య కాబట్టి అవసరమైతే కేంద్రప్రభుత్వంతో సంప్రదించియైనా సరే ప్రభుత్వం స్వయముగ చర్య తీసుకోవడం న్యాయము, సబబు అని మనవిచేస్తున్నాను. వర్జీనియా పొగాకు రైతుల ఇబ్బందుల విషయములో మంత్రిగారు అంగీకరిస్తున్నారు కూడా. నాటుపొగాకు ఉత్పత్తిదారులకు ఏమీ ఇబ్బందులు లేవని మంత్రిగారు తమ స్టేటుమెంటులో చెప్పడము సరైనది కాదు. నాకు ఉన్న పరిచయమును బట్టి వారుకూడ ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తున్న దనేది స్పష్టం. ఈ నాటు పొగాకువల్ల ప్రభుత్వానికి **excise duty** ద్వారా ఆదాయము బాగానే వస్తున్నది. కాని ఈ ఉత్పత్తిదారులు వజీర్ సుల్తాన్ వారి అనుగ్రహానికి ఎదురుచూస్తూ కూర్చొనవలసివస్తున్నది. మొదట్లో ఖరీదుచేస్తామని ఆ కంపెనీవారు రైతులకు బాండ్లు వ్రాసి ఇవ్వడం, వారిని పొగాకు వేయడానికి ప్రోత్సహించడము జరుగుతున్నది. తీరా పండించినతరువాత కొనవలసివచ్చేసరికి అనేక పేచీలు పెట్టుతున్నారు. దీనిలోకూడ **I. L. T. D.** వారి చెయ్యి ఉన్నది. కాబట్టి నాటుపొగాకు ఉత్పత్తిదార్ల ఇబ్బందులనుకూడ పరిశీలించాలని, వారి ఇబ్బందులను తొలగించటానికి తగు చర్యలు తీసుకొనవలెనని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

తరువాత చెరుకు ఉత్పత్తిదార్ల ఇబ్బందులను గురించి కొంత చెప్ప దలచినాను. సిస్మాఫార్ములా ప్రకారము చెరుకును పండించే రైతులకు సుగర్ ఫ్యాక్టరీలు బోనసు యివ్వవలసి యుంటుంది. కాని బోనసు చెల్లించడము లేదు. చెరుకు ఉత్పత్తిదార్ల యిబ్బందులను విచారించుటకు మన ప్రభుత్వము వారు **N. Venkata Subba Reddy** గారి అధ్యక్షతను ఒక కమిటీ వేశారు. ఆ కమిటీవారు విచారించి ప్రభుత్వానికి ఒక రిపోర్టు అందజేశారు. ఈ రిపోర్టులో వారు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని సిస్మాఫార్ములా ప్రకారము సుగర్ ఫ్యాక్టరీలవా రందరు బోనసు చెల్లించాలి అనే అంశమును చేరుస్తూ బిల్లు తీసుకుని రాబోతున్నామని మాజీ వ్యవసాయమంత్రిగారు అనేక సందర్భాలలో అన్నారు. కాని అట్లాంటి బిల్లును ఇంతవరకు తేనేలేదు. సిస్మా ఫార్ములాను మన ప్రభుత్వం అంగీకరించింది. మరి బోధన్‌లోని నిజాం సుగర్ ఫ్యాక్టరీ విషయం చూడండి. అది మనప్రభుత్వానికి సంబంధించినదే. ప్రభుత్వ యాజమాన్యంలోనే నడుస్తున్నది. కాని వారుకూడ బోనసు చెల్లించకుండా రైతులను బాధపెడుతున్నారు. నాను చెబుతున్న విషయాలను ప్రభుత్వం తన యాజమాన్యం క్రింద ఉన్న కంపెనీలలో

కూడ అమలు జరపనప్పుడు ఏమనాలనో తెలియకుండా ఉంది. రైతులకు బోనసు చెల్లించడములో రాజకీయాలుకూడ ప్రవేశించినట్లు తెలుస్తున్నది. ఇట్టి వ్యవహారాలలో ప్రభుత్వం రాజకీయాలు ప్రవేశపెట్టడం న్యాయము కాదని మనవిచేస్తున్నాను. ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో ప్రభుత్వం తాను న్యాయమని అంగీకరిస్తున్న విషయాలలో కూడ తాను అమలు జరపకపోవడము సబబు కాదని, ఈ విధానమును మార్చుకొనమని, నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు బోనసును వెంటనే చెల్లించునట్లు చూడమని కోరుతున్నాను.

మంత్రిగారు తమ ఉపన్యాసంలో **Agricultural Education** గురించి కొంత చెప్పినారు. మన రాష్ట్రమంతటికి ఒకటి రెండు కాలేజీలు మాత్రమే ఉన్నవి. ఇవి ఎంతమాత్రము సరిపోవు. వీటియొక్క సంఖ్య పెంచవలసిన అవసరము ఎంతో ఉన్నది. **Agricultural Education** ను బోధించడములోకూడ కొన్ని మార్పులు అవసరమని మనవిచేస్తున్నాను. **Agricultural Experts** చెప్పేదానికి రైతులు తమ అనుభవములో చూచేదానికి తేడా చాలా ఉంటున్నది. కొన్ని సందర్భాలలో బొత్తిగా పొత్తుకూడ కుదరడంలేదు. అందువల్ల ఈ కాలేజీలలో విద్యతోబాటు విద్యార్థులకు **practical** విషయములు కూడ నేర్పబడాలి. ఆ విధముగ చేయబడినప్పుడే మనము మంచి లాభములను పొంద గలుగుతాము.

తరువాత **manures distribution** విషయము చూద్దాం. మన రాష్ట్రములో ఎరువులు బాగా ఉపయోగిస్తున్నాము ఎరువులు బాగా ఉపయోగించినప్పుడే పంటలు బాగా పండుతవి. మనకు ఎరువులు ఎంత అవసరమో అంత కేంద్రప్రభుత్వము సప్లయి చేయలేకపోతున్నది. రసాయనిక ఎరువుల ఉత్పత్తికిగాను మన రాష్ట్రములో ఒక ఎరువుల ఫ్యాక్టరీ పెట్టమని, అందుకు అవసరమైన సౌకర్యములన్నీ మనరాష్ట్రములో ఉన్నవని ఎంత వేడుకున్నను కేంద్ర ప్రభుత్వము అంగీకరించకపోవడము శోచనీయము. రాష్ట్రప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒక నిర్ణయము తీసుకున్నది. అందుకు అభినందిస్తున్నాము. తీవ్రమయిన కృషిచేయగలిగితే, దీనిని కేంద్ర సెక్టార్‌గానే నిర్మింపబడునట్లుగా చూడాలని కోరుతున్నాను. ఈ డిమాండుపైన చర్యను ప్రారంభిస్తూ శ్రీ వెంకటరామరాజు గారు **distribution of manures** ను గురించి చెప్పారు. ప్రతి రైతుకు ఇంతకుమించి ఇవ్వరాదని, ఒక లిమిట్ పెట్టాలని వారు సూచించారు. భూస్వాములు, పలుకుబడి కలవారు ఈ **manures** ను ఎక్కువగా తీసుకొనడము వల్ల పేద రైతులకు ప్రభుత్వము ఇచ్చే ఎరువులు అందడములేదు. అందువల్ల పేద రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఏ రైతుకు అయినా పది ఎకరములకు సరిపడే **manures** కంటే ఎక్కువ ఇవ్వరాదని ప్రస్తుత పరిస్థితులనుబట్టి

నిర్ణయిస్తే ఎరువులు అందరికీకూడా అందించవచ్చు. మనకు ఎక్కువగా ఎరువులు లభించినప్పుడు, ఆ quota ను ఇంకా పెంచుకొనవచ్చు. కాబట్టి వారు ఇచ్చిన సలహా ప్రభుత్వం ఆలోచించవలెనని మనవి చేస్తున్నాను.

మనవద్ద 120 Bulldozers కాని, Tractors కాని ఉన్నవి. అందులో 60 మాత్రమే పనిచేస్తున్నవని మంత్రిగారు అన్నారు. తక్కినవి repair లో ఉన్నవని వాటికి కావలసిన machinery లేనందువల్ల అవి work చేయకుండా మూలపడి ఉన్నవని Foreign Exchange లేనందున ఆ machinery ని తీసుకుని రావడము పడలేదని అన్నారు. ఈ సందర్భములో నేను ఒక విషయము మనవి చేయదలచుకున్నాను. మనది వ్యవసాయకరాష్ట్రము. ధాన్యమును ఇతర రాష్ట్రాలకు కేంద్రము తీసుకొని వెళ్ళుతున్నదని, ఇక్కడ ధాన్యము అధికముగ పండిందంటే, ఒక్క మనరాష్ట్రము మాత్రమే అనుభవించదు. ఇతర రాష్ట్రాలకు కూడ ఉపయోగపడుతున్నది. ఈ వ్యవసాయ డిపార్టుమెంటు ద్వారా భూమిని బాగుచేయటానికిగాను, దున్నటానికిగాను ఉన్న Bulldozers, Tractors సగానికి సగము మూలపడి ఉన్నవి. వీటికి అవసరమైన machinery ని కొనటానికి కేంద్రము Foreign Exchange ని ఇవ్వకపోవడము అన్యాయము. మనము వారిని దానము అడగడము లేదు. వర్జీనియాపొగాకు యొక్క export మీద వచ్చే Foreign Exchange 16 కోట్ల, 5 లక్షల రూపాయలలో మన రాష్ట్రమునకు సంబంధించినదే 15 కోట్ల, 24 లక్షల, 25 వేలు ఉన్నది. మూడు వందల ఎనిమిదిలక్షల విలువచేసే machinery కిగాను విదేశమారకం లేకపోవడమువల్ల మనము బాధపడుతున్నాము. 120 యంత్రాలలోను సగము మూలపడి ఉన్నవి. ఏమిటి ఈ అన్యాయం? కేంద్రం మనయెడల ఎందువల్ల ఇంత చిన్నచూపు చూస్తున్నది? మన రాష్ట్రప్రభుత్వం ఎందువల్ల నోరుమూసుకుని కూర్చున్నది? మనరాష్ట్రమునుండి export అయ్యే వర్జీనియాకు లభించే Foreign Exchange మనకు ఇవ్వమని మనము కేంద్రప్రభుత్వాన్ని కోరాలి. అందుకు ప్రభుత్వము ఆలోచించి తీవ్రంగా కృషిచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత బావుల త్రవ్వకానికిగాను ఈ డిపార్టుమెంటువారు రైతులకు డబ్బు ఇస్తున్నారు. ఈ అప్పులు రైతులకు సకాలములో ఇవ్వడములేదు. వీటి పంపకములో చాలా అన్యాయము జరుగుతున్నదని ప్లానింగు డిమాండుపైన నేను మాట్లాడుతూ చెప్పాను. మంత్రిగారు ఈ విషయమును గురించి విచారిస్తామని అన్నారు. బావులకుగాను తక్కావీలుతీసుకుని బావులుత్రవ్వనివారికే తిరిగి సబ్సిడీ వెల్సుకు సంబంధించిన డబ్బుకూడ ఇస్తున్నారు. ఈ well subsidies ఇవ్వడములో చాలా పక్షపాతం అవలంబించబడు తున్నది. అనేక అక్రమాలు

జరుగుతున్నవని చెప్పాము. మంత్రిగారు విచారించి చర్యతీసుకోటానికి అంగీక రించిన ఎడల నాదగ్గర కొన్ని concrete cases ఉన్నవి. వారికి తరువాత వ్రాసి పంపుతాను. ఈ తక్కావీలుకాని, సబ్సిడీలు కాని నిజముగ అవసరమున్న పేద వారికి లభించుటలేదు. పెద్దపెద్దరైతులకు, భూస్వాములకు మాత్రమే, అందులో పలుకుబడికల వారికి మాత్రమే అధికముగ లభిస్తున్నవి. ఈ పక్షపాత ధోరణిని, జరిగే అక్రమాలను అరికట్టింపజేయాలని కోరుతున్నాను.

తరువాత Agricultural Industries విషయము చూద్దాం. మనదగ్గర పొగాకు చాలా పండుతున్నది. గుంటూరులో కాని మరొకచోటగాని ఒక సిగరెట్ ఫ్యాక్టరీ కట్టించడము అవసరమని చాలా కాలమునుండి ఆందోళనచేయడము జరుగుతున్నది. కాని ఈ విషయాన్ని గురించి ఆలోచించినవారులేరు. పంచదార ఫ్యాక్టరీని కోఆపరేటివ్ బేసెస్ మీద పెట్టుకుంటామని, దానికి అవసరమైన షేరు ధనాన్ని వసూలుచేసుకుని లైసెన్సు ఇవ్వమని దరఖాస్తు పెట్టుకుంటే, అది ఇవ్వ టానికి వీలుకాదు. ఇలాంటివి చాలా ఉన్నవి అని లైసెన్సు యివ్వడానికి నిరాక రిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తిని సక్రమంగా వాడుకోటానికి, తద్వారా వచ్చే లాభాలను పొందటానికి అనుగుణ్యముగ నిరుద్యోగులకు పని చూపించటానికి వీలుగా సిగరెట్ ఫ్యాక్టరీ, బిస్కట్ ఫ్యాక్టరీలాంటివి స్థాపించుకోటానికి సహాయ పడ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక వ్యవసాయ కూలీల విషయము చూద్దాం. కూలిరేటు విషయములో కొద్దో గొప్పో అభిప్రాయభేదము లున్నప్పటికినీ వ్యవసాయ కూలీలకు వారి శ్రమకుతగిన ఫలితం ఇవ్వబడడం లేదనేది అందరు అంగీకరిస్తారు. వారి వేతనాలు, కూలీలు పెంచడము అవసరం. Seasons లో వారికి కొంతపని దొరుకుతుంది, అప్పుడు కూలీలు కొద్దో గొప్పో హెచ్చుగానే ఇస్తారు. కాని వారికి సంవత్సరము పొడుగునా పని దొరకదు. పనులులేని రోజులలో వారు, వారి కుటుంబాలు పస్తులకు గురికావలసి వస్తున్నది. వ్యవసాయ కూలీలు మన రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. వ్యవసాయరంగంలో వీరు చాలా ప్రధానపాత్ర వహిస్తారు. వీరి కష్టములు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వము వీరికి కనీసవేతనాలు నిర్ణయించి, వాటిని అమలు జరుగునట్లు చూడవలసి యుంటుంది. బసవరాజుగారి అధ్యక్షతన Agricultural Labourers Minimum Wages Enquiry Committee ని ఈ ప్రభుత్వము వేసింది. ఆ కమిటీ విచారించి తన రిపోర్టును ప్రభుత్వానికి అంద జేసింది. ఆ కమిటీవారి సిఫార్సులను ఆధారముగ చేసుకుని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయిస్తామని, ఒక బిల్లు ప్రవేశపెట్టుతామని అనేక సందర్భా లలో ప్రభుత్వము చెప్పింది. కాని చెప్పడంతో సరిపుచ్చుతున్నారు. కాలము గడిచిపోతున్నది. ఇది సరైన విధానము కాదు. కాబట్టి వ్యవసాయ కూలీల కనీస వేతనాల బిల్లును త్వరలో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, చివరకు మరల ఒకసారి ఆహార ధాన్యాల ధరలను గురించి చెప్పి ముగిస్తాను. ఆహారధాన్యాల ధరలు దినదినం పెరిగిపోతున్నవి. పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు ఆహారధాన్యాల ధరలు అందుబాటులో లేక చాలా బాధ బడుతున్నారు. ఈ పరిస్థితివల్ల ప్రజలలో చాలా ఆందోళనకు దారితీస్తున్నది. ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వము మార్కెటులో ప్రవేశించి ధాన్యము కొని నిలవచేయాలని, తరుగు మాసములలో తన నిలవలను మార్కెటులోనికి విడుదల చేయడం ద్వారా అధిక ధరలను అరికట్టించవచ్చు. ఆ విధముగ ప్రభుత్వము చేయాలని చెప్పాను. మరల చెబుతున్నాను. దీనితోబాటు భూసంస్కరణలుకూడా చాలా ప్రధానపాత్ర వహిస్తాయని చెప్పదలచినాను. సరియైన భూసంస్కరణలను ప్రవేశపెట్టి సీలింగు విధించి, మిగులు భూమిని వ్యవసాయ కూలీలకు, భూమిలేని నిరుపేదలకు, చిన్నచిన్న రైతులకు పంచిపెట్టాలి. ఆ విధముగా చేసినప్పుడే పరోక్ష భూస్వామ్య విధానమును నిర్మూలించబడుతుంది. భూమిలో కృషిచేసే పేదలకు ఆ భూమిని ఇచ్చి, అది వారి స్వంతభూమి అనే భావమును కలుగజేసి, తగిన ఆర్థిక సహాయముతో వారిని ప్రోత్సహించాలి. అప్పుడు వారు ఈభూమి నాది అనే భావముతో ఎక్కువ శ్రద్ధవహించి అధికముగా ఉత్పత్తి చేయగలరు. అందులో నుంచి వచ్చే ఫలితము పూర్తిగా తమకే దక్కుతుంది అనే నమ్మకము వారికి కలుగజేయాలి. అలాంటి నమ్మకము వారికి కలిగినప్పుడే అధికోత్పత్తి సాధ్యమవుతుంది. ఉత్పత్తి పెరిగిందనే తృప్తి ప్రభుత్వానికి, తదితరులకు కలుగ గలదు. ధాన్యాలు అధికమైనప్పుడు ధరలు వాటంతట అవే తగ్గిపోతాయి. కాని ఈ ప్రభుత్వము పార్టీచేతులలో నుంచి భూసంస్కరణలు బైటపడుతాయని నమ్మకము మాకు ఇంతవరకు చిక్కలేదు. ప్రభుత్వం చెప్పేది అంతా చూస్తే, ఒక ఫార్సుగా కనబడుతున్నది. గత హైదరాబాదు ప్రభుత్వము **Land Commission** అని ఒకదానిని వేసింది. దానికి ఈనాటి డిప్యూటీ ఛీఫ్ మినిస్టరుగారే చైర్మనుగా ఉన్నారు. ఆయనే **enquiry** జరిపారు. రిపోర్టుకూడ **submit** చేశారు. **Hyderabad Tenancy Act** లోని 53 వ సెక్షనును అమలు జరిపితే కొన్ని లక్షల ఎకరముల భూమి వ్యవసాయ కూలీలకు, భూమిలేని పేదలకు పంచిపెట్టటానికి లభించగలదు అని వారు ఆ రిపోర్టులో వ్రాసియున్నారు. కాని పూర్తి పరిశీలన జరిగినతరువాత అప్పటి యదార్థ పరిస్థితులమీద ఆధారపడి వారు ఆ రిపోర్టు వ్రాశారు. ఒక్క ఖమ్మంజిల్లాలోనే 90 వేల ఎకరముల భూమి భూస్వాముల వద్దనుంచి పంపకానికి లభించగలదని వారే అంచనా వేసి, లెక్కలు ఆ రిపోర్టుద్వారా చూపించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కళా వెంకట్రావుగారు రివిన్యూమంత్రిగా వచ్చారు. వారి హయాములో ఖమ్మంజిల్లాలో నాలుగువేల ఎకరములే లభిస్తాయని అన్నారు. ఇంకా కొంతకాలము జరిగిన తరువాత అదికూడ లభించదన్నారు. ఇప్పుడు

రు. 3,600 లు నికరాదాయము సీలింగు ఉన్నదానిని మార్చుతున్నారు. రు. 5,400 లు నికరాదాయముగ పెంచేబిల్లును ఒకటి సెలెక్టుకమిటీవారి ముందు ఉన్నది. ఆ ఏర్పాటు సాగుతున్నది. వీరు చేసే కార్యక్రమము అంతా చూస్తే, చాలా గందరగోళముగ ఉన్నది. భూసంస్కరణలు అనేది బూటకము కాబోతున్నవని అనుమానించక తప్పడములేదు. నేను ఈ సందర్భములో ప్రభుత్వానికి ఒక్క విషయము చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వము ఏ విధానము అవలంభించినను సరే. అది నాకు తెలియదు. కనీసము పది లక్షల ఎకరముల భూమిని భూస్వాముల వద్దనుంచి రాబట్టి భూమిలేని పేదలకు పంచటానికి లభింపజేయడానికి వీలుగా బిల్లును తీసుకునిరాండి అని మంత్రిగారికి విన్నవిస్తున్నాను. అలాంటి భూసంస్కరణలే కావాలని మేము కోరుతున్నాము. ప్రభుత్వపరంగా ఈనాడు ఉన్న 44 లక్షల ఎకరముల భూమినికూడ త్వరితముగ పేదరైతులకు పంచిపెట్టే ఏర్పాటు చేయాలి. ఆ విధముగ చేసినప్పుడే ప్రభుత్వము తెచ్చే భూసంస్కరణలు, నిజమైన భూసంస్కరణలు అనిపించుకుంటాయి. అది జరిగినప్పుడే మనరాష్ట్రములో వ్యవసాయోత్పత్తి బాగుగ పెంచటానికి, ఆకాశానికి అంటిన ధరలు తగ్గిపోవటానికి వీలు అవుతుంది. అందరికీ తిండిగింజలు లభిస్తాయి. కాబట్టి ప్రభుత్వము ఈ విషయములో తగుశ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ నా ఉపన్యాసమును ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి : అధ్యక్షా, ఈ వ్యవసాయశాఖ డిమాండ్సు గురించి, వ్యవసాయశాఖ కొనసాగించే కార్యక్రమాల గురించి గౌ. సభ్యులందరకూ ఇదివరకే వివరముగా ఒకనోటు అందజేయబడినది. వ్యవసాయమును అభివృద్ధి పరచుటకు ప్రభుత్వము ఏవిధముగా ప్రయత్నము చేస్తున్నదీ ఆ నోటులో స్పష్టీకరించబడినది. ఇప్పుడు ఈ చర్యసందర్భములో గౌ. సభ్యులు చాలా సూచనలు, సలహాలు, యిచ్చారు. వాటిలో చాలా ఆలోచించదగిన సూచనలు ఉన్నవి; ప్రభుత్వము తప్పక ఆలోచించి చర్య గైకొంటుందని మనవిచేస్తున్నాను. కొందరి సూచనలు కేవలం ప్రభుత్వం మీద విసురుళ్ళు విసురుటకు చేసినవిగా ఉన్నవి; వాటికి ప్రభుత్వం ఏమీ చేయదు. గౌ. సభ్యులు యిచ్చిన కట్-మోషన్సు విషయం కూడా పూర్తిగా ఆలోచిస్తాము. అవి పరిశీలన చేయబడిన తరువాత, వారికి సమాధానములు అందజేయబడతాయని మనవి చేస్తున్నాను.

వ్యవసాయశాఖకు బడ్జెటులో కేటాయింపు చాలతక్కువగా ఉన్నదని, దానిని ఎక్కువ చేయవలెనని కొందరు సభ్యులు చెప్పినారు. వీలయినంతవరకు ఆ కేటాయింపు ఎక్కువ చేయుటకు ప్రయత్నం చేశాము. ఆ విషయం గురించి మన resources కూడ చూచుకొని చేయాలి. వ్యవసాయము దినదినాభివృద్ధి

అవుతున్నది. కాబట్టి దానికి తగిన కేటాయింపు జరుగుటలేదని అనుకొనేవారిలో నేను ఒకడిని. కాని వ్యవసాయశాఖకు సంబంధించి ఇతర శాఖలలో ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా కేటాయింపులు ఉన్నవి. ముఖ్యంగా ప్లానింగ్ శాఖలో, పరోక్షంగా ఈ శాఖ అభివృద్ధికొరకై కార్యక్రమములు కొనసాగించుటకు ఇతర శాఖలు యిస్తున్నవని మనవిచేస్తున్నాను.

1960-61 సం.నకు వ్యవసాయమునకు రు. 3,13,92,500 లు, **Capital outlay on Schemes of Agricultural improvement and Research** కొరకు రు. 93,30,000 లు కేటాయించడం జరిగింది. దానిప్రకారం ప్రణాళికలు పథకములు ఏర్పాటుచేయబడుచున్నవి. మనది వ్యవసాయ రాష్ట్రము కనుక వ్యవసాయమునకు ప్రాముఖ్యత నివ్వాలనే అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. కె. యల్. నరసింహారావుగారు చెబుతూ రెండవ ప్రణాళికలో కేంద్రము వ్యవసాయమునకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వలేదని చెప్పినారు. కాని మన రాష్ట్రములో వ్యవసాయమునకు అధిక ప్రాముఖ్యత నిచ్చి చేస్తున్నాము. ఉత్పత్తిని ఏతీరుగా అభివృద్ధిచేయాలో ఆలోచిస్తున్నాము. తిండిగింజలు, నూనె గింజలు, చెరుకు, పత్తి, పొగాకు మొదలైన పంటల యొక్క ఉత్పత్తి ఏతీరుగా పెంపొందించాలో ప్రభుత్వం ఆలోచిస్తోంది. దానికొరకు వేరువేరు ప్రణాళికలు, పథకాలు ఏర్పాటైనవి. దాని ననుసరించి కార్యక్రమం కొనసాగింపబడుతోంది. రెండవ ప్రణాళికలో 16 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తికి ఏర్పాటుచేసుకొన్నాము. దానిని చాలవరకు సాధిస్తున్నాము. మొదటి రెండు సంవత్సరాలలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ పరిస్థితులలో పూర్తిగా సాధించలేక పోయినా, తరువాత సంవత్సరములలో టార్గెట్స్ సాధించడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తోంది. 1958-59 సంవత్సరములో మూడు లక్షల 38 వేల టన్నులు ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకొనినది సాధించినాము. 1959-60 లో పెట్టుకొన్న లక్ష్యము 3 లక్షల 58 వేల టన్నులు కూడ సాధించడానికి ప్రయత్నం చేస్తున్నామని, సాధ్యమవుతుందని భావిస్తున్నాను. 1960-61 లో పెట్టుకొన్న 5 లక్షల 49 వేల టన్నుల **target** కూడ సాధించుతామని, మన కార్యక్రమములు అందుకొరకే వేసుకొన్నామని మనవిచేస్తున్నాను. వీటిలో కొన్ని చిక్కులు వస్తున్నవి. విదేశీమారకం లభ్యము కాకపోవుట వలన కొంత కార్యక్రమము కుంటుపడవలసిన అవకాశము ఏర్పడింది. ఈ మధ్య 30 లక్షలు విదేశీమారకం డబ్బు కేటాయింపు జరిగింది. దానివల్ల ఈ సమస్యను కొంత ఎదుర్కొనగలుగుతాము. మనరాష్ట్రమునకు ఎరువుల కొరతకూడ ఉన్నది. శ్రీ యస్. కె. పాటిల్‌గారు వచ్చినప్పుడు చెప్పినాము. వారుకూడ మనకు కావలసిన ఎరువుల ప్రాముఖ్యత గుర్తెరింగి ఉత్తర రాష్ట్రములకంటె మనకు

ఎక్కువ కేటాయిస్తామని వాగ్దానము చేసినారు. కాబట్టి రైతుల అవసరాలన్నీ తీర్చలేకపోయినా, కొద్దో గొప్పో తప్పకుండ తీర్చగలుగుతాం. మన రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణము చేసుకొనబోతున్నాము గనుక అది పూర్తి అయి, ఉత్పత్తి ప్రారంభమయితే, మన రాష్ట్రమునకు ఎరువులకొరత పూర్తిగా తీరడానికి సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు మనం రెండవ ప్రణాళిక చివరి సంవత్సరంలో ప్రవేశిస్తున్నాం. మూడవ ప్రణాళిక వేసుకొంటున్నాము మొదటి రెండు ప్రణాళికలలో పెట్టుకొన్న లక్ష్యము ఎంతవరకు సాధించినామో చూచుకొని, రెండవ, మూడవ ప్రణాళికలు సమన్వయం చేయడానికి వచ్చే అయిదు సంవత్సరములలోను పథకాలను వేసుకొనుట జరుగుతుంది. అందుకు ఏ విధముగా కేటాయింపులు చేయవలెనో కేంద్రప్రభుత్వముతో పోరాడి, కేటాయింపులు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ విధంగా వ్యవసాయ ఉత్పత్తి ఎక్కువచేస్తే, జాతీయ ఆదాయము కూడ ఎక్కువ చేసినవారము అవుతామని, ఈ కార్యక్రమాల ద్వారా ఉత్పత్తిని ఎక్కువ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

వ్యవసాయాభివృద్ధి కొరకు కొన్ని శాఖలను విభజనచేసినాము, పరిశోధన శాఖ వేరు, విస్తీర్ణశాఖ వేరు. ఇంజనీరింగ్ శాఖ వేరు, చివరకు ఉత్పత్తి చేసిన తరువాత రైతులకు క్రయవిక్రయ సౌకర్యాలు ఏ తీరుగా చేయాలనేది కూడ ఆలోచిస్తున్నాము.

పరిశోధన శాఖలో, ఏఏ ప్రాంతాలలోని వాతావరణం, భూమియొక్క సారము ఏఏ తీరుగా ఉన్నదో పరిశోధన చేయుటకు, ఎక్కడెక్కడ పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేయవలెనో ఆలోచిస్తున్నాము. మేలురకము విత్తనాలు అందించుటకు, రోగాలు అరికట్టుటకు పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. అక్కడ చేసే ప్రయోగాలు పూర్తిఅయిన తరువాత వాటి ఫలితాలు రైతులకు అందజేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

కొన్ని నర్సరీస్ పెట్టి కొన్ని వ్యవసాయ క్షేత్రాలలో **practical demonstrations** చేస్తున్నారు. మంచి చెడ్డలన్నీ విచారించి, కార్యక్రమాలను కొనసాగిస్తూ దానిలో ఫలితాలను రైతులకు అందజేయాలనే దృష్టితో ఈ ప్రయత్నము జరుగుతోంది.

అన్నిటికంటె ముఖ్యంగా రైతులస్తోమత పెంపొందించడానికి ప్రయత్నం చేయాలని సభ్యులు చెప్పడం జరిగింది. అది జరిగినప్పుడే వ్యవసాయ కార్మికుల మిగతా కార్యక్రమాలలో, మిగతా రంగాలలో పనిచేసేవారి స్తోమత పెరుగుతుంది. వారి పరిస్థితులు బాగుపడతాయి. అందులో మనరాష్ట్రము వ్యవసాయ

రాష్ట్రము గనుక రైతుస్తోమత ఏతీరుగా పెంచాలో, ఆర్థికస్థితి ఏతీరుగా బాగు చేయవలెనో, పండించేవంటకు ఏతీరుగా ధర నిర్ణయిస్తే గిట్టుబాటు అవుతుందో, ఆలోచించి చేయుటకు ప్రయత్నం చేస్తున్నాము.

ఒక్కొక్కసారి ధరలు ఆకాశాన్ని మిన్నుముట్టిపోతున్నాయని పట్టణాలలో నివశించేవాళ్ళు చెప్పడం జరుగుతున్నది. అదికూడ కొంతవరకు వాస్తవమే. ఈవిధంగా పరస్పర విరుద్ధంగా ఉన్నందున కొంత చిక్కు ఏర్పడుతున్నదని మిత్రులు నరసింహారావుగారు చెప్పారు. అదికూడ వాస్తవమే అయినప్పటికీ రైతుకుకూడ ధర గిట్టుబాటు కావడంలేదు. రైతు ఎరువులకొరకు ఏవిధంగా ఖర్చు పెడుతున్నాడు. ఇనుమువగైరా సరఫరా సరిగా లేనందువల్ల ఏవిధంగా బాధపడుతున్నాడు? కూలివగైరా దినదినము ఎక్కువ అవుతున్నాయి. వీటన్నిటివల్ల రైతు ఏవిధంగా బాధపడుతున్నాడు? అతనికి ధర గిట్టుబాటు అవుతున్నదా లేదా అనే విషయంకూడ ఆలోచన చేయవలసి ఉన్నది. దాని కొరకు కొన్ని సంఘాలు ఏర్పాటుచేసి ఖర్చులు ఏవిధంగా అవుతున్నాయి. రైతుకు ధరలు గిట్టుబాటు అవుతున్నాయా లేదా అనే విషయం ఆలోచన చేయవలసి ఉన్నది. ధరలు పెరిగిపోయినందున రైతుకు గిట్టుబాటు అవుతున్నది. ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నాడు అనేమాట వాస్తవం కాదు. మధ్యవర్తు లకు ఎక్కువధరలు గిట్టుబాటు అవుతున్నాయి గాని రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసేవాళ్ళకు గిట్టుబాటు కావడంలేదు. **Harvest time** లో కంటె తరువాత మూడు, నాలుగు మాసాలకు ధరలు పెరగడం అవి సామాన్యరైతులకు అందు బాటు కాకపోవడం జరుగుతున్నది. పెద్ద రైతులకు కొంతమందికి గిట్టుబాటు అయితే కావచ్చు గాని సామాన్య రైతులకు ఆ లాభం కల్గడంలేదు. అందు వలన ఏ తీరుగా చేస్తే సామాన్య రైతుయొక్క స్తోమత పెరుగుతుందన్నే విషయం ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. పరిశోధన కేంద్రాలలో నవీన పద్ధతుల ప్రకారం కొత్తరకం పనిముట్లతో వ్యవ సాయం చేసి, అవి ఏతీరుగా ఉపయోగిస్తాయో, మేలురకం విత్తనాలను తెప్పించి, అవి ఏవిధంగా ఉపయోగ పడతాయో పరిశోధన చేసే ప్రయత్నం కూడ జరుగుతున్నది. అవన్నీ రైతులకు ఏతీరుగా అందించాలనే విషయంకూడ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. గత సంవత్సరం 145 స్కీములు ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంకా 21 కొత్తస్కీములు పెట్టి, ఆ స్కీము ప్రకారం ఏ ఎరువులు ఏ ప్రాంతంలో ఏ పైరుకు వాడితే బాగుంటుందనే పరిశోధనలు జరుగు తున్నాయి. ఆ ప్రకారం చేయబడుతుందని నేను మనవి చేస్తున్నాను. వరిపొగు కొరకు, **millets** కొరకు, జొన్న, ప్రత్తి, చెరుకు మొదలగు వాటికొరకు ప్రతి ప్రాంతంలో **research stations** ఏర్పాటుచేసి వాటిని ఏవిధంగా అభివృద్ధి

చేయాలనే దానికి నిపుణులు పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. మెట్టప్రాంతాలకు ఎక్కువ ప్రాముఖ్యత యివ్వలేదని నరసింహారావుగారు యిప్పుడే చెప్పారు. **Figures** ను బట్టి వరి ఉత్పత్తికే, ఎక్కువ ప్రాముఖ్యత యివ్వడం జరుగుతున్నది. మెట్ట ప్రాంతాలకుకూడ ముందుముందు తగిన శ్రద్ధయిచ్చి, ఆ ప్రాంతాలవాళ్ళకు తగిన సౌకర్యాలు కలుగజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మొక్కజొన్నకుకూడ అంబర్ పేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశాము. దానికి కేంద్రప్రభుత్వం నుంచి కొంత సహాయం దొరుకుతున్నది. అమెరికా మొదలగు ప్రాంతాలనుంచి మేలురకం విత్తనాలు తీసుకొచ్చి, అవి మన ప్రాంతంలో ఏవిధంగా పనిచేస్తాయి. వాటిలోనుంచి మంచి రకాలను ఏ తీరుగా తయారు చేయాలనే విషయాలపైన పరిశోధనలు జరుగుతున్నాయి. ఆ కేంద్రం బాగానే పనిచేస్తున్నది. కరీంనగర్, మెదక్ ప్రాంతాలలోకూడ మొక్కజొన్న పంట బాగా పండిస్తారు. వాటిని మంచిస్థాయిలోకి తీసుకు రావడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా చెరుకు విషయంలోకూడ అనకాపల్లిలో ఒక కేంద్రం రుద్రూరులో ఒక ఉపకేంద్రం, నిజామాబాద్ జిల్లాలో ఒక కేంద్రం పని చేస్తున్నాయి. చిత్తూరులోకూడ చెరుకు పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నది. రాయలసీమ ప్రాంతంలోని రైతులు వెనకబడి ఉన్నారు. వారు **cash crops** పండించక కేవలం ఆహారధాన్యాలనే పండిస్తున్నారు. వారి యొక్క స్తోమత పెరగడం లేదు. వారికికూడ ఈ అవకాశం కల్పించడానికి గాను ఆ ప్రాంతంలోకూడ ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే మంచిచెడ్డలు విచారించి, వ్యవసాయం బాగా చేసుకోడానికి చెరుకుపంట అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని క్షేమ మనవి చేస్తున్నాను.

పండ్ల కేంద్రాలు కూడ కొన్ని ఏర్పాటు చేయాలి. ఇదివరకు ఉన్న కేంద్రాలు ఏ తీరుగా పనిచేస్తున్నాయనే విషయంకూడ ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. కోడూరులోని పరిశోధనా కేంద్రంలో పరిశోధనలు జరుగుతున్నాయి. నిమ్మపండ్ల, మామిడిపండ్ల విషయంలో ఆ కేంద్రంలో research జరుగుతున్నది. దాని ప్రతిపత్తిని పెంచాలని కేంద్రప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. దక్షిణభారత ప్రాంతీయ పండ్ల పరిశోధన కేంద్రస్థాయికి పెంచడానికి కేంద్రప్రభుత్వంవారు సమ్మతించారు. ఆ కేంద్రంయొక్క స్థాయి పెరిగిన తరువాత మన రాష్ట్రంలోని పండ్లను ఏ తీరుగా అభివృద్ధి చేయాలి, మేలిరకం పండ్లను ఏ తీరుగా ఉత్పత్తి చేయగలుగుతాము అనే పరిశోధనలు జరుగుతాయని మనవి చేస్తున్నాను. వికారాబాద్ సమీపంలో అడవిపండ్ల కొరకు ఒక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. తిరుపతిలో

Tropical Fruit Research Centre ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అది కడపలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని మిత్రులు కోటిరెడ్డిగారు చెప్పారు. ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేయవలసి వచ్చినప్పుడు కడపలో పెడితే అభ్యంతరం లేదుగాని ఇప్పుడు ఉన్న **resources** ను బట్టి తిరుపతిలో పెడితే బాగుంటుందని ప్రభుత్వం యిదివరకే నిర్ణయం చేసుకొన్నది. ఆ తీరుగా ఏర్పాటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో ఆముదాలు. వేరుశెనగ, నువ్వులు మొదలైన నూనెగింజలకు సంబంధించి విశాఖపట్టణంలో శాశ్వతమైన పరిశోధనా కేంద్రం ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆ కేంద్రం వచ్చే సంవత్సరం తప్పకుండా ఏర్పాటు అవుతుందని, అందులో మేలురకం నూనెగింజలను ఏ తీరుగా పండించాలి, వాటి నుండి నూనె ఏ తీరుగా తీయాలి అనే పరిశోధన జరుగుతుందని మనవిచేస్తున్నాను. తుంగభద్రా ప్రాంతంలో ప్రత్తి ఎక్కువగా పండిస్తున్నారు. అక్కడ ప్రత్తి పరిశోధనా కేంద్రం ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆలోచన చేస్తున్నాము. అలంపూర్‌లో, వరంగల్‌లో, బూర్గుంపాడులో పొగాకు కేంద్రాలు ఉన్నాయి. ఆ రైతులకు ఉత్సాహం కల్పించేదానికోసం, మంచి పద్ధతులలో పొగాకు పండించే ఏర్పాట్లు చేయడంకోసం వాటి స్థాయిని పెంచితే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇదివరకు మనం వ్యవసాయం చేసేవాడికి వేరే బోధన అవసరంలేదు. పుట్టుకతోనే వ్యవసాయం చేయడం నేర్చుకుంటాడు అని భావిస్తూ ఉండేవాళ్ళం. కాని యిప్పుడు వ్యవసాయంయొక్క ప్రాముఖ్యం దినదినము ఎక్కువ అవుతున్నది. దినదినము వ్యవసాయంలో పరిశోధనలు ఎక్కువ అవుతున్నాయి. ఆ పరిశోధనల ననుసరించి నిపుణులను తయారు చేసుకోవాలి. కళాశాలలను కూడ ఏర్పాటు చేసుకున్నాం. బాపట్లలో ఒక **Agricultural College** ఉన్నది. రాజేంద్రనగర్‌లో ఒక **Agricultural College** ఉన్నది. ఈ రెండు **college** ల లోను మనం పట్టభద్రులను తయారు చేసుకుంటున్నాము. వాటిస్థాయిని పెంపొందించడానికి రాజేంద్రనగర్‌లో భవనాల నిర్మాణం, మొదలైనవి చేయాలనిప్రయత్నం చేస్తున్నాము. మూడవ పంచవర్ష ప్రణాళికలో **Rural University** ని ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. దానికొరకు ఒక **Special Officer** ను ఏర్పాటు చేసుకున్నాం. ఏ ఏ పరికరాలు కావాలో, ఏమిటో అదంతా ఒక **report** తయారు చేయబడ్డది. **University** ఏర్పాటు అయిన తరువాత **Agricultural Science** మాత్రమే కాకుండా **Vterinary science, domestic science** కూడ యిమిడ్చి ఇవన్నీ బాగా పెంపొందించడానికి ప్రయత్నం జరుగుతుంది.

ఈ నిపుణులు తయారయి, గ్రామాలకు వెళ్లి నవీనవ్యవసాయ పద్ధతులను బోధించడానికి వుపయోగపడతారు. అందువలన యీ పట్టభద్రులు మనకిప్పుడు

ఎంతయినా అవసరం. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా వారు వ్యవసాయమును అభివృద్ధిపరచడానికి కృషిచేస్తారు. తద్వారా వ్యవసాయరంగములో మంచి భవిష్యత్తును నిర్మించుకొనవచ్చునని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : On a point of information. Sir. రూరల్ యూనివర్శిటీ పెడతాం అంటున్నారు. స్కాండినేవియన్ కంట్రీస్‌లో అగ్రికల్చరల్ కాలేజీలను ఆయా ప్రాంతాల పరిస్థితులను దృష్టిలోకి తీసుకుని, తరువాత 'Pupils College' అని అక్కడ ఏర్పాటుచేస్తారు. ఆవిధంగానే యిక్కడ కూడా చేస్తారా ? లేక మామూలు కాలేజీలు ఏర్పాటు చేస్తారా ? లేక ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇప్పుడు కాలేజీలు వున్నవి. ఒక అగ్రికల్చరల్ కాలేజీ రాజేంద్రనగర్‌లో వుంది. ఇంకొక కాలేజి బాపట్లలో వుంది. ఇవన్నీ దానికి అఫిలియేట్ చేస్తారు. ఆ కార్యక్రమం ఆవిధంగా కొనసాగించబడుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రాధాకృష్ణ కమీషన్ కూడా యీ విషయంలో clear గా వ్రాసింది.

Mr. Speaker : They cerrespond to the Peoples Colleges. Peoples Colleges exist, that is what the Hon. Minister says.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అది peoples college. ఇది pupils college. దానికి కావలసిన బ్యాక్‌గ్రౌండు కూడా వుంది. అందువలన ఆ విషయమును కూడా పరిశోధించడానికి అభ్యంతరం లేదనుకుంటాను, ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : తప్పకుండా ఆలోచన జరుగుతుంది. ఇప్పుడు అమెరికా నుండి కొంతమంది experts ను పిలిపిస్తున్నాం. వారు మనకు సహాయం చేస్తాం అన్నారు. వారి సలహా, సహాయములతో యీ విషయం తప్పక ఆలోచించబడుతుందని మిత్రులకు మనవిచేస్తున్నాను.

కేవలం పట్టభద్రులకే గాక, వ్యవసాయంతో సహకరించే ఫీల్డ్-మెన్‌లకు కూడ ట్రెయినింగ్ యివ్వబడుతుంది. కొంతమంది రైతులను ఆ యా కేంద్రాలకు పంపించి, ట్రాక్టర్సు నడిపించడం, ఆయిల్ యింజన్సును బాగుచేసుకొనడం మొదలగువాటి గురించి కోర్సులను బోధించినట్లయితే వారే తమ పనిముట్లను తాము బాగుచేసుకొనడానికి వీలువుంటుందనే వుద్దేశంతో అందుకు ఏర్పాట్లు జరుగుతున్నవి. అంతేగాక, కర్నూలు, ఎమ్మిగనూరు 'వ్యవసాయ క్షేత్రాలలో వ్యవసాయ పాఠశాల పెట్టవలయుననే ఆలోచన వున్నది. దానిలో ఏవిధమైన కోర్సులు పెట్టి రైతులకు నేర్పవలయుననే విషయం కూడ ఆలోచనలో నున్నది.

ఈ డిపార్టుమెంటు యొక్క విస్తరణకు సంబంధించి కొంత మనవిచేయ వలసియున్నది. అగ్రికల్చరల్ అసిస్టెంట్సుగా కళాశాల నుండి పాసయివెళ్లేవారు ప్రతి తాలూకాలోను వున్నారు. ప్రతిబ్లాకుకు Extension Officers నియామకమై వున్నారు. నాన్-బ్లాకు ఏరియాలకు యీ అగ్రికల్చరల్ అసిస్టెంట్సును పంపించి, మంచి చెడ్డలు విచారింపచేయవలయుననే ఆలోచన వున్నది. ప్రతి బ్లాకుకు వీరిని యీవిధంగా నియామకంచేస్తే బాగుంటుందనే ఆలోచన కూడ వున్నది. V. L. Ws. పదిమంది వరకు ఒక్కొక్క బ్లాకుకు ఏర్పాటయివున్నారు. వారు కూడ వ్యవసాయమునకు సంబంధించి సలహాలు యిస్తారు. అందుకు కూడ ప్రయత్నాలు జరుగుతున్నవి. తరువాత విత్తనాలకు, ఎరువులకు సంబంధించిన విషయాలున్నవి. ఏరకంగా విత్తనాలు వుత్పత్తిచేయాలి; పంపకం చేసేప్పుడు వాటి గురించి రైతులకు ఏవిధంగా బోధించవలసివుంటుంది, యీ విషయాలున్నాయి. విత్తనాలకు సంబంధించి- ప్రతి బ్లాకులోను సీడ్ ఫారమ్స్ ఏర్పాటుచేయవలయుననే యోచన వున్నది. ఇప్పుడున్న 447 బ్లాక్సులలో నుంచి 44 బ్లాక్సులో యిదివరకే ఏర్పాటయినవి. మిగతావాటిలో కూడ త్వరలో ఏర్పాటవుతవి. మిత్రులు గోపాలురెడ్డిగారు సీడ్ఫారమ్స్ సరిగా పనిచేయడంలేదని చెప్పారు. వానిలో చాల నష్టము వస్తుందని కూడ వారు చెప్పారు. కాని అది వాస్తవంకాదు. గవర్నమెంటు సీడ్ఫారమ్స్ నుండి మేలురకం విత్తనాలు ఆయా కేంద్రాలకు అక్కడనుండి రైతులకు వెడుతున్నవి. వారు చెప్పినట్లు అక్కడక్కడ కొంతమంది రైతుల నుండి కూడ తీసుకొనడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ఒకవేళ యీ 447 ఫారమ్స్లో బహుశా ఏ ఒకటి రెంటిలోనో నష్టంవస్తేవచ్చివుండవచ్చు. వాటినికూడ మంచి మార్గములోనికి తీసుకువచ్చి మేలురకం విత్తనాలు సరఫరాచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నవని మనవిచేస్తున్నాను. విత్తనాలను వుంచడానికి యీ 447 బ్లాక్సులలో గోదాములు కట్టించడానికి ప్రభుత్వం ఆలోచనచేస్తున్నది.

ఇంతవరకు 160 గోదాములు కట్టబడినవి. తక్కినవాటి నిర్మాణం కూడ త్వరలో పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను.

ఫెర్టిలైజర్ గురించి కూడ చాలమంది మిత్రులు చెప్పడము జరిగింది. మొత్తం 14 మంది సభ్యులు వివరాలు సెలవిచ్చారు. ఎరువుల పంపకము సక్రమంగా లేదని కొంతమంది చెప్పారు. బాగానే వున్నదని కొంతమంది చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రాంతములో కో-ఆపరేటివ్ సొసైటీలు బాగుగానే పని చేస్తున్నవి. ఒకటి, రెండు సొసైటీల గురించి complaints వచ్చినవి. వాటిని సరిచేయడానికి ప్రయత్నిస్తున్నాం. కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రాముఖ్యత నివ్వాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా కొంతమంది సలహాల నిచ్చారు.

వాటిలోనున్న లోపాలను సవరించడానికి తప్పక ప్రయత్నం చేస్తాం. ముఖ్యంగా యీ విధానాన్ని తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేసి తద్వారా యీ పంప కము జరుగడానికి ప్రభుత్వాలు జరుగుతున్నవి. ఈ కో-ఆపరేటివ్ సొసైటీలు ఏ విధముగా ఏర్పాటు చేయవలయును, పంచాయితీ సమితులద్వారా చేస్తే బాగుంటుందా, లేక అక్కడక్కడ కేంద్రాలలో గోదాములు పెట్టి రైతులకు అందజేస్తే సరిపోతుందా, అనే విషయము ప్రభుత్వము ఆలోచనలో నున్నది. ఇప్పుడు యీ పంపిణీలో కొంత కొరతవున్నది. కేంద్రమునుండి మనకు ఎక్కువ కోటా వచ్చేట్లు ప్రయత్నించడం ద్వారా ఆ కొరత తీర్చడానికి ప్రయత్నిస్తామని మీ ద్వారా మనవిజేస్తున్నాను.

ఇంతేగాక కంపోస్టు ఎరువులు, యితర రసాయనిక వస్తుసామగ్రి ఎట్లా తయారు చేసికొనవలయుననే దానిని గురించి అగ్రికల్చరల్ అసిస్టెంట్సు, యితర నిపుణులు పరిశోధనలు చేస్తున్నారని మనవిజేస్తున్నాను.

గ్రీన్ మెన్యూర్ విషయం చాలమంది మిత్రులు చెప్పారు. ఇప్పుడిప్పుడు రైతులు వాటి వాడకమును గురించి తెలుసుకుంటున్నారు. గ్రీన్ మెన్యూర్ వాడకాన్ని ఎక్కువ చేయవలయునని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ మధ్యనే నామినల్‌గా కొంత ఫీజు ఏర్పాటుజేసి, ఫారెస్టునుండి దానిని తీసుకువచ్చే ఏర్పాటు చేయబడింది. ఆ విధంగా దానినుండి కొంతలాభము కలుగుతుంది. రైతులకు కొంత సౌకర్యము కలుగుతుందని మనవిజేస్తున్నాను.

రైతులలో, ఎక్కువపంటలు పండించడానికి ఉత్సాహాన్ని కల్గించడానికి గాను **crop competitions** ఏర్పాటు చేయడం జరిగింది. **Fairs** జరిగినప్పుడు, బ్లాక్ మేలా ఉత్సవాలు జరిగినప్పుడు పోటీలు జరుగుతున్నాయి. ఎక్కువ పండించినవారికి బహుమానాలివ్వడం ద్వారా ఉత్సాహాన్ని కల్పించడం జరిగింది. ఈమధ్య జరిగిన **World Agricultural Fair** లో ఒక ఎకరంలో 150 టన్నులు చెరకు పండించిన కృష్ణాజిల్లాలోని ఒకరైతుకు బహుమతి లభించింది. ఇటువంటివి చూచినచో ఇతర రైతులలోకూడ ఎక్కువపంట పండించాలనే ఆసక్తి కలుగుతుందనే భావంతో ప్రభుత్వం యీవిధంగా చేయుచున్నది. **Grapes** విషయం చాలమంది సభ్యులు చెప్పారు. హైదరాబాదులో ద్రాక్షపండ్ల ఉత్పత్తి దినదినమూ హెచ్చుతున్నది. ప్రతి ఒక్కరుకూడ ప్రతి గృహంలోను ద్రాక్షఉత్పత్తి నధికం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇంటికి కనీసం ఒక ద్రాక్షచెట్టు అయినా ఉంటున్నది. ద్రాక్షపండ్లు ఎంత రుచిగా ఉంటాయో నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఇతర రాష్ట్రాలనుంచి దేశాలనుంచి ఇచ్చటకు వచ్చినవారుకూడ వీటిని మెచ్చుకున్నారు.

ఈమధ్య రష్యానుంచి వచ్చిన అగ్రికల్చర్ మంత్రిగారు, డాక్టర్ రామకోటేశ్వరరావుగారు **extensive scale grapes** ఉత్పత్తి చేయుటను చూచి చాల ఆశ్చర్యం పొందినారు. ఈ తోటలను ఇతర రాయలసీమ మున్నగు ప్రాంతాలకుకూడ విస్తరింప చేసినట్లయితే బాగుంటుందని ఒక పరిశోధనా కేంద్రమును కూడ ఆరంభించినాము. ప్రతి పట్టణంలోనేగాక, ప్రతి పల్లెకు కూడ దీనిని విస్తృతం చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. **Grapes** కాక జీడిపప్పు ఉత్పత్తి మొదలైనవి చేయుటలోకూడ ప్రభుత్వం అవకాశాలు కల్పించ దలచుకున్నది. వీటికోసం **foreign exchange** కూడ వస్తున్నది. ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలనిస్తే రైతులు ఎక్కువ జీడిపప్పు నుత్పత్తి చేయగలరో అనేవిషయం ఆలోచిస్తున్నది. వీటికోసం **short term loans, long term loans** ఇవ్వడం జరుగుతోంది. **Sugarcane,** నూనె గింజలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటివల్ల **industries, mills develop** అవుతున్నాయి. వాటిలో పనిచేసే కార్మికులకు వేతనాల రూపంలో జీవనోపాధి దొరుకుతున్నది. **Sugarcane factories** తయారవుతున్నాయి. మన రాష్ట్రంలో రెండు **Co-operative sugar factories** స్థాపించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. వీటివల్ల కూలీలకు సహాయం లభిస్తుంది. పండించిన వస్తువులు తొందరగా **market** లో ఖర్చు కాకపోతే అవి కుళ్ళిపోకుండా నిలవ ఉండడానికి ఒక **cold storage plant** కూడ ఏర్పాటు చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. హైదరాబాదులోని **consuming centres** లో వచ్చే సంవత్సరంలో రెండు **cold storage plants** ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నది.

తెగుళ్ళ విషయం ఉన్నది. తగినన్ని పరికరాలు తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. 1960-61 వ సంవత్సరములో 1,82,00,000 రూపాయల విలువగల పరికరాలను కొనాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కొన్ని **mobile vans** కు కూడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. **Implements** అందుబాటులో లేవు. సమయంలో వాటి నందించడానికి **mobile vans** ను ఏర్పాటు చేశారు. 3 కేంద్రాలు పెట్టారు. రిపోర్టులు రాగానే వెళ్ళి రైతులకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

జపాను పద్ధతి సాగు గురించి గౌరవ సభ్యులు రెండు విధాలయిన అభిప్రాయా లిచ్చారు. కొంతమంది 'బాగానే ఉన్నది' అన్నారు. మరి కొంతమంది 'ఇది లాభదాయకంగా లేదు' అని చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతం నుంచి మాట్లాడినవారు—'బాగానే ఉంది, ఇంకా విస్తృతం చేయాలి' అన్నారు ఈ సంవత్సరంకంటె ఇంకా ఎక్కువ ఎకరములను యీ పద్ధతి క్రింద సాగు

లోనికి తెచ్చి ఎక్కువ పంటలు పండించడానికి ప్రయత్నం జరుగుతోంది డెల్టా ప్రాంతంలో లాభదాయకంగా లేదన్నారు. అది వాస్తవం కాదని నేను మనవి చేస్తున్నాను. **Water logging** ఎక్కువగా వున్నచోట ఎంత ఎరువు వాడవలెనో అంత ఎరువు వాడడం లేదు కనుక నష్టం వస్తున్నది. అంతేకాని, యీ **method** వల్ల నష్టం రావడం లేదు. అందువల్ల డెల్టాప్రాంతాలలో **water logging** ను తీసేసి ఎన్ని ఎరువులు వాడాలో అన్ని ఎరువులు వాడునట్లు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎక్కువ నీరు ఉండకుండా చేసినట్లయితే జాపనీస్ మెథడ్ వల్ల ఎక్కువ పంట పండుతుందని పరిశోధనలవల్ల తేలిందని నేను మనవి చేస్తున్నాను. శ్రీ గోపాలురెడ్డిగారు ఇంజనీరింగు డిపార్టుమెంటు శుద్ధ దండుగ డిపార్టుమెంటు. దానివల్ల లాభం లేదు అని చెప్పారు. కాని అది వాస్తవం కాదు. నూతన యంత్రాలద్వారా పరికరాలద్వారా కార్యక్రమాన్ని సాగించాలనీ **reclamation of lands contour bunding** మున్నగువాటికి బుల్-డోజర్సు, ట్రాక్టర్లు ఉపయోగించాలని **manual labour** ను తగ్గించాలనీ ఒకప్రక్కన చెబుతూ ఇంజనీరింగ్ పరికరాలు అవసరము లేదు. కేంద్రాలే అవసరంలేదు అంటే మరి ఇక **layman** ను ఏ తీరుగా బాగుచేయ గలుగుతామనే విషయము కూడ మిత్రులు ఆలోచించి తమ అభిప్రాయాన్ని మార్చుకొంటే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి. గోపాలరెడ్డి : మంత్రిగారు ఒక **statement** తయారుచేయిస్తే తెలుస్తుంది. నేను **practical** గా అనుభవిస్తున్నాను. నేను బాడుగకు, ఇంజను తీసుకుపోయి పని చేసుకొంటున్నాను. నా కష్టము నేను చెబుతున్నాను. ఇతర జిల్లాలలో కూడ యీ విధంగానే ఉన్నదని మిత్రులు చెబుతున్నారు. మంత్రిగారు దీనిని కాదు అంటున్నారు. ...

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : యంత్రాలు అప్పుడప్పుడు కుంటుపడుతూ ఉంటాయి వాటిని బాగుచేయించుకోడానికి ప్రయత్నము చేయాలి. విదేశీ మారకం కొరత కొంతవరకు ఉన్నది. **Parts** రావడము ఆలస్యం జరుగుతూ ఉంటుంది. 10 యంత్రాలున్నప్పుడు ఒకటి, రెండు కుంటువడితే వాటిని బాగుచేసుకోడానికి ప్రయత్నం చేయాలి. అట్లా బాగుచేయించుకొంటే కార్యక్రమం కొనసాగుతుంది కాని అసలు డిపార్టుమెంటునే ఎత్తివేయాలనేది అంతమంచి సూచనకాదు. లోపాలుంటే **rectify** చేయడానికి ప్రయత్నిస్తాము కాబట్టి సభ్యులు ఆ యంత్రాలను ఎక్కువగ ఉపయోగించుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రైతులు బావులు త్రవ్వుకోడానికి, పాతబావుల మరమ్మత్తులకు **oil engines** కు, **electric motor pump sets** కు, **filter paints** కు, **tube wells** కు అప్పులు దొరుకుతాయి. యంత్రాల ద్వారా నీటి

సరఫరా జరిగినట్లయితే బాగా పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని, అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. **Soil conservation** గురించి కొన్ని జిల్లాలలో పనిజరుగుతోంది. వర్షాలు మున్నగునవి వచ్చినప్పుడు భూములలోని సారము పోవుట నరికట్టుటకు ప్రభుత్వము నిపుణుల ద్వారా తగుఏర్పాట్లు చేస్తున్నది. వైజాగ్, అనంతపురం, మచ్‌ఖండ్ మున్నగు ప్రాంతాలలో ఇట్టి పని జరుగుతోంది. తెలంగాణాలో ప్రతిజిల్లాకు కూడ ఇట్టి ఏర్పాట్లు జరుగుచున్నాయి. కాని, రైతులే దీనికి ముఖ్యంగా, దోహద మివ్వడం లేదు.

సామాన్యంగా చూచినపుడు తరిప్రాంతాలలోనే ఇది అమలు అవుతోంది, మెట్టప్రాంతాలలో అవసరం లేదనే భావం రైతులలోఉన్నది. గ్రామీణ రైతులు అలవాటు పడుతున్నారు; ముందు మెట్ట ప్రాంతాలలో **soil conservation** కొరకు ఏర్పాటుచేస్తే బాగుంటుందనే ఆలోచన జరుగుతోంది. పంట ఉత్పత్తి అయినతరువాత క్రమబద్ధమైన మార్కెటు వగైరాలు గావాలి, రైతు కష్టపడి పంట పండించిన తరువాత సరియైనమార్కెటు ఉన్నట్లయితే, సరియైన ధర గిట్టుబాటైనట్లయితే బాగుంటుంది, క్రమబద్ధమైన మార్కెట్లు ఏర్పాటుచేయాలనే ఆలోచన ఉంది. ఇప్పటికే ఆంధ్రలోను తెలంగాణాలోను కొన్ని మార్కెట్లు పనిచేస్తున్నాయి. చట్టాలు ఈ ప్రాంతానికి ఆ ప్రాంతానికి వేరే ఉన్నాయి కనుక ఆ చట్టాలను సమన్వయం చేయవలసిఉంది ఆ విధంగా **regulated markets** ను ఏర్పాటుచేస్తే బాగుంటుందని అపుడు ఉత్పత్తిదారులుగా తయారైన మధ్యవర్తులకు అవకాశం అంతగా ఉండదని రైతులకు సౌకర్యాలు కలిగించడానికి వీలుంటుందని అనుకుంటున్నాను. అదేవిధంగా రైతులకు **harvesting season** లో సరియైన ధర గిట్టుబాటు కావడంలేదని చాలవరకు చెప్పడం జరుగుతోంది. **Harvesting season** లోనే కొన్ని ఏర్పాట్లు చేశాము. **State Warehousing Corporation,** కేంద్రం ఏర్పాటు చేసిన **Warehousing Corporation** పనిచేస్తూనేవున్నాయి. వాటి ద్వారా రైతులు **harvesting season** లో తమ పంటలను నిలువ చేసుకుని, తమ అవసరాలను పూర్తిచేసుకుని, సరియైనధర వచ్చినపుడు అమ్ముకోడానికి అవకాశం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మిత్రులు వెంకటరామరాజు గారు మాట్లాడుతూ **fertilizers** సరఫరా సరిగాలేదని చెప్పారు. దీనినిగురించి ఈమధ్య ప్రయత్నంచేసి కేంద్ర ప్రభుత్వంనుండి ఎక్కువ **allotments** తీసుకురావడానికి ఏర్పాట్లు జరిగాయి. దీనివల్ల కొరత కొంతవరకు దూరం అవుతుంది అని ప్రత్యేకంగా సమాధానం ఇస్తున్నాను. మనం ఏర్పాటుచేసుకున్న **targets achieve** కాలేదని వారు చెప్పారు. అది వాస్తవంకాదు. మొదటి రెండు సంవత్సరాలలో కొంచెం వెనుకబడినా తరువాత **make up** చేయడం

జరిగింది. ప్లానులో ఏర్పాటుచేసిన **targets** సాధిస్తామనే ఆశ ఉంది. **Foreign exchange** లోటును కూడా కొంతవరకు తగ్గించడానికి ప్రయత్నం చేస్తామని కేంద్ర మంత్రిగారు సెలవిచ్చారు. దాని ఫలితంగా బుల్ డోజర్లు వగైరాలు వచ్చిన తరువాత ఇంకా ఎక్కువ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. డెల్టా ఏరియాలలో **Japanese method of cultivation** గురించి చెప్పారు. దానికి సమాధానం ఇపుడే చెప్పాను. **Drainage Facilities** ను ఉండవలసిన తీరుగా ఏర్పాటు చేసుకొని ఎరువులు ఎంతవరకు వాడాలో అంతవరకువాడితే తప్పకుండ పంటను అవలీలగా ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. రామస్వామిరెడ్డిగారు **supply of fertilizers** గురించి చెప్పారు. గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం ఎరువులు ఎక్కువ కాబోతున్నాయని ఇపుడే చెప్పాను. **Timely supply of wagons for movement of perishables** గురించి కూడ చెప్పారు. వేగన్ల సప్లై గురించి తప్పకుండా కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరుగుతుంది. రైల్వే అథారిటీస్‌కు కూడ వ్రాయడం జరుగుతుంది. **Postponement of the regulation of marketing of chillies** గురించి కూడ రామస్వామిరెడ్డిగారు చెప్పారు. గుంటూరు ప్రాంతాలలో **regulated market** అని ఏదైతే ఈమధ్య ఏర్పాటు జరిగిందో దానిని ఎత్తివేసి వచ్చే సంవత్సరం అమలులో పెడితే బాగుంటుంది అని వారు చెప్పారు. ఈ మధ్యనే అక్కడకు కొంతమంది ఆఫీసర్లను కూడా పంపడం జరిగింది. అక్కడనుంచి **chilly merchants**, రైతులు వచ్చారు. పరస్పరం సంప్రదించుకున్నారు. తమకు సరియైనధర గిట్టుబాటు కావడంలేదని రైతులు తమ కష్టాలను చెప్పారు. **Chilly merchants** 20, 25 మంది ఉంటారు. వారు ఒక గ్రూపుగా తయారై ధరలను సక్రమంగా పెరగనివ్వకుండా ఉన్నారు. అందుచేత **regulated market** ఎత్తివేస్తే బాగుంటుందనేది సక్రమమైన ఆలోచన కాదని వారికి చెప్పడం జరిగింది. వారుకూడ చాలావరకు సంతృప్తి పడ్డారు. అయినప్పటికి మన **State Marketing Officer** గారిని ఆ ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితులు ఏమిటో, వాస్తవంగా రైతులకు ఏవైనా కష్టనష్టాలున్నాయేమో, విచారించ వలసిందిగా చెప్పడం జరిగింది. నాలుగైదు రోజులలో వారు ఆవిధంగా చేస్తారు. రైతులకు అనుకూలంగా ఎక్కువ ధర గిట్టేటట్లు ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను. జి. సూర్యనారాయణగారు మాట్లాడుతూ చిన్నకారు రైతులకు సహకారం అప్పులు వగైరాలు సరఫరా కావడం లేదని అన్నారు. అది వాస్తవం కాదు. చిన్న రైతులు కూడా వారి స్తోమతను బట్టి విత్తనాల కొరకో ఎరువుల కొరకో బావుల త్రవ్వకానికో అందుకై ఉండబడిన లిమిట్సు ప్రకారం **short term loans, long term loans**

పొందుతూనే ఉన్నారు. **Fruit orchards** విషయమై జరిగిన ఏర్పాట్ల గురించి మనవి చేశాను. ఆనందరావుగారు చెప్పారు **Japanese method of cultivation** తెలంగాణాలో బాగా జరుగుతోందని. ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు. **Japanese method of cultivation** గ్రామాలలో ఇంకా విస్తృతం చేసి పంటను ఎక్కువగా పండించడానికి ప్రయత్నించేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తెగుళ్లు తగులుతున్నాయి; వాటిని గురించి పరిశోధనలు చేయడానికి కొన్ని **research stations** ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా **paddy** కి వస్తూండే సైంబోరా, గాల్ ప్లై (?) గురించి పరిశోధనా కేంద్రాలు వచ్చే సంవత్సరం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. **Paddy** కి సంబంధించి **devastating disease** ఇదే కనుక దానిని ఏ రీతిగా కంట్రోలు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కేంద్రాలు నిర్మాణమైన తరువాత ఇవి అరికట్టబడుతాయని నేను మనవి చేస్తున్నాను. **Potato cultivation** విషయమై కొన్ని చిక్కులున్నాయని బాగారెడ్డిగారు చెప్పారు. హైదరాబాదు ప్రభుత్వం ఉన్నపుడు **potato cultivation** కొరకు కొంత సహకారం ఇచ్చేవారు. విత్తనాలు సిమ్లానుంచి సరఫరా అవుతూ వుండేవి. అది ఇపుడు అమలులో లేదు. వారు ఇచ్చిన సలహాప్రకారం ఏ తీరున సహకార సంఘాలు సృష్టించాలో, ఏ తీరుగా అప్పులు ఇవ్వాలో ఆలోచించబడుతుంది. **Potato cultivation** కు సంబంధించి అరకు వాలీలో కొన్ని పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏదో **neglect** చేసింది అన్నభావం అవసరం లేదు అని మిత్రులు బాగారెడ్డిగారికి చెబుతున్నాను. తక్కావి అప్పుల పంపిణీ విషయంలో చిక్కు లున్నాయని **procedural difficulties** ను తీసివేయాలని వారు చెప్పారు. దానిని ప్రభుత్వం ఆలోచిస్తుంది. తెలంగాణా ప్రాంతంలో **procedure** ను **simplify** చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. **Supply of power sprayers** విషయమై శేషాద్రిగారు చెబుతూ వాటికి సబ్సిడీ ఇవ్వాలనిచెప్పారు. ఇపుడు డిపార్టుమెంటులో **2,968 hand sprayers, 2,997 hand dusters, 73 power sprayers, 7 power dusters** వున్నాయి, ఇది పూర్తిగా అందరికి సరిపోయేటట్లు లేవు. కాని వాటిద్వారానే కార్యక్రమం జరుగుతోంది. ఇపుడు కొంత ప్రొవిజనుకు ఏర్పాటు చేశాము. 1.82 లక్షలు 1960-61 లో ఏర్పాటు చేశాము. తద్వారా ఈ కొరత కొంతవరకు తీరుతుందని వారికి మనవి చేస్తున్నాను. **Soil conservation** కు సంబంధించిన **demonstrations** ప్రతి జిల్లాలోను కావాలని అన్నారు. తప్పకుండా ఆవిధంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఆలోచనచేసి ఆవిధంగా ఏర్పాటు జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాజగోపాల నాయుడుగారు చెప్పారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేసివుంటే బాగుండేది; కేవలం విమ

ర్యలు మాత్రమే వారు ఇచ్చారనే నేను భావించవలసిన అవకాశం వారు ఉత్పన్నంచేశారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు స్టేటసు సరిగాలేదని రిపోర్టుఏదో ఉన్నదని వారు చెప్పారు. ఆ రిపోర్టుప్రకారం వ్యవసాయానికి ఏతీరుగా ప్రాముఖ్యత ఇవ్వాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కేంద్రంకూడా ఈ రాష్ట్రానికి ఏతీరుగా ఎరువుల సరఫరాలోను వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి మిగతా విషయాలలోను ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వాలా అని ప్రయత్నం చేయవలసి ఉంటుంది, తప్పకుండా ప్రయత్నం జరుగుతుంది. లైబ్రరీల విషయంకూడా వారు చెప్పారు. ఇప్పుడు మనకు రెండు లైబ్రరీలున్నాయి. **Foreign countries**లో ఏ **standards** లో వున్నాయో ఆ **standards**లో లేకపోయినా బాపట్లలోను రాజేంద్రనగర్ లోను అగ్రికల్చరు కాలేజీ లున్నచోట వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలున్నాయి. కొన్ని **periodcals, journals** కూడా తెప్పించడం జరుగుతోంది. ఇతర దేశాలనుంచి **periodicals** వగైరాలు వస్తున్నాయి. వాటిని ఇంకా అభివృద్ధిలోనికి తీసుకు రావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

వారు ఇంకా విమర్శచేస్తూ లైబ్రరీల విషయం చెప్పారు. దానికి ఆవిధంగా ఏర్పాటు కొంతవరకు ఉందని చెప్పాను. గవర్నమెంటు చాలా కన్సర్వేటివుగా ఉంది, రైతుల కష్టనష్టాలను విచారించడంలేదని చెప్పారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : On a point of personal explanation, Sir. రైతుల కష్టం విచారణ చేయడంలేదనేది కాకుండా రైతులకు కన్సర్వేటివు దృక్పథం ఉందని చెప్పినాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : రైతులు కన్సర్వేటివుగా లేరు. పరిస్థితులు ఏతీరుగా మారుతున్నాయో వ్యవసాయమును ఏతీరుగా అభివృద్ధి చేయాలని ఆలోచనలు జరుగుతున్నాయో ఆ పరికరాలను, పరిస్థితులను అర్థంచేసుకున్నారు. వారు కూడా మారి నూతన పద్ధతుల ప్రకారంగా వ్యవసాయం చేయాలని రైతులు ప్రయత్నంచేస్తున్నారు. అందుచేత రైతులు కన్సర్వేటివుగా లేరు. గౌరవ సభ్యులు ఏ పార్టీకైతే చెందినారో ఆ పార్టీవారు కన్సర్వేటివుగా ఉంటే ఉండవచ్చు. కాని రైతులు కన్సర్వేటివుగా లేరని మాత్రం ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. **They are adaptable to the conditions.** నూతనంగా ఏ పరికరాలు ఉన్నాయో వాటితో తప్పకుండా పంటలు పండించడం జరుగుతూనే ఉందని మనవిచేస్తున్నాను. తరువాత శ్రీ అచ్యుతరామయ్యగారు వ్యవసాయంలో ఉపయోగించే పరికరాలు సరిగ్గా లేవని, భూమిని దున్నేటప్పుడు క్రింద ఉన్న భూభాగంపైన వచ్చి సరిగ్గా పడడంలేదనీ, కలుగలుపు దున్నడం

సరిగ్గా కావడం లేదని చెప్పారు. ఆ పరికరాలే కాక నూతనంగా నాగళ్లు ఉన్నాయి. ప్రతి అగ్రికల్చరల్ అసిస్టెంటు ద్వారా డిమానిస్ట్రేషన్సు ఏర్పాటు చేశాము. వాటిని **mould board ploughs** అంటారు. వాటిని **wet land** లో ఏతీరుగా ఉపయోగించాలో, **dry land** లో ఏతీరుగా ఉపయోగించాలో ఆయా ప్రాంతాలలో ఉన్న అగ్రికల్చరల్ అసిస్టెంటుల ద్వారా డెమానిస్ట్రేషనులు జరుగుతాయి. దాని నుండి వారికి ఏదైతే అభిప్రాయం వచ్చిందో, అది దూరం అవుతుందని నేను మనవిచేస్తున్నాను. శ్రీ కోటిరెడ్డిగారు ఎన్నో విషయాలు చెప్పారు. ద్రాక్షపండ్ల విషయం చెప్పారు. **Exportable surplus commodities** గురించి చెప్పారు. ఇప్పుడు దేశంలో ఎక్కువ పండిస్తున్న వాటిపైన **restrictions** ఏమీలేవు. పర్మిట్లు ఏర్పాటుచేశాము. ఉల్లిపాయలు, మిరపకాయలు, పసుపు మన అవసరాలకంటె ఎక్కువగా పండించినవి ఇతర రాష్ట్రాలకు పంపించడానికి **restriction** ఏమీలేదు. పర్మిట్లు ఏర్పాటుచేయడం అవసరం కనుక ఆ విధముగా ఏర్పాట్లుచేశారు. మనం మూడవ వ్యవసాయ కళాశాలను రాయలసీమలో ఏర్పాటుచేస్తామని అనుకుంటున్నదానిని కడపలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని కడపనుంచి వచ్చిన సభ్యులు కనుక కడపలో కావాలనేదాంట్లో తప్పుఏమీలేదు. ఏ ప్రాంతంలో ఎక్కడ ఏర్పాటుచేయాలో ఆ తీరుగా తప్పకుండా జరుగుతుంది. దానికి అనుకూలమైన ప్రదేశం ఎక్కడ చిక్కుతుందో అక్కడనే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ పి. గోపాలరెడ్డి : తిరుపతిలో ఉంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఎక్కడనుంచి వచ్చిన సభ్యులు అక్కడ కళాశాలఉంటే బాగుంటుందని చెప్పడం పరిపాటి, సహజమే. కనుక పరిస్థితులను విచారించి నిష్పక్షపాతంగా ఎక్కడ ఏర్పాటుచేస్తే బాగుంటుందో అక్కడనే తప్పకుండా ఏర్పాటు చేస్తామని నేను మనవి చేస్తున్నాను. **Plant protection Vans** ఎక్కువ చేస్తే బాగుంటుందని చెప్పారు. మూడవ ప్లానులో మూడు **Vans** కి ఏర్పాటు జరిగింది. **Limited resources** ప్రకారము మూడుఏర్పాటు చేశాము. అవసరముంటే రానురాను ఎక్కువ చేయడం, అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేయడం తప్పకుండా జరుగుతుంది. **Location of Sub-tropical Research Station** తిరుపతిలో పెడదామని ఇదివరకు ప్రభుత్వం నిర్ణయం గైకొన్నదానిని కోడూరులో పెడితే బాగుంటుందని వారుచెప్పారు. ఇదివరకు ఏర్పాటుచేసిన చోటనేఉంటే బాగుంటుందనుకుంటాను. కోడూరులో కావాలంటే ఇప్పుడుకాకుండా కొన్నిరోజుల తరువాత అవసరం ఉన్నట్లయితే తప్పకుండా ఏర్పాటు జరుగుతుంది. అవసరాలనుబట్టి కార్యక్రమాలను పెంపొందించుకోడానికి అవకాశం ఉంటుందని శ్రీ కోటిరెడ్డిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ గోపాలురెడ్డిగారు ఇంజనీరింగు డిపార్టుమెంటు గురించి చెప్పారు. దానిని గురించి ఇదివరకే మనవి చేశాను. **Seed farms** విషయం చెప్పారు. వాటి గురించి కూడా ఇదివరకే చెప్పడం జరిగింది. గవర్నమెంటు **seed farms** సక్రమంగా పని చేస్తున్నాయి. లోపాలుంటే మిత్రులు ప్రభుత్వ దృష్టికి తెస్తే వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. శ్రీ నరసింహారావుగారు ఎన్నో విషయాలు చెప్పారు. మెట్ట ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇవ్వలేదని చెప్పారు. మెట్ట ప్రాంతాలకు వీలున్నంతవరకు ప్రాముఖ్యత ఇవ్వడము తప్పకుండా జరుగుతుంది. వారు చెప్పిన కొన్ని **facts and figures** కొంతవరకు వాస్తవమే. తడిప్రాంతాలలో ధాన్యం ఎక్కువ పండించడానికి అవకాశము ఉందికాబట్టి దినదినము నూతన ప్రాజెక్టులు వేసుకుంటున్నాము. దాని ననుసరించి ప్రత్యేకంగా పరిశోధనా కేంద్రాలను పెట్టి శ్రద్ధ తీసుకుంటున్నాం. దానినుండి మెట్ట ప్రాంతాలు కొంతవరకు **neglect** అయినమాట వాస్తవమే. మెట్టప్రాంతాలలో కూడ పరిశోధనలు జరపడం మొదలగు సౌకర్యములు తప్పకుండా కలిగించడానికి ప్రయత్నం చేస్తామని వారితో మనవిచేస్తున్నాను. వర్జీనియా పుగాకు విషయం శ్రీ నరసింహారావుగారు చెప్పారు. దానికి సరియైన ధరలు చెప్పడంలేదు. స్టాక్సు నిలువగా ఉన్నవని చెప్పారు. స్టాక్సు నిలువ గురించి శ్రీ జి. యల్లమందారెడ్డిగారు ఈ మధ్య 74 వ నిబంధనక్రింద నోటీసు ఇచ్చిన సందర్భములో ప్రత్యేకముగా చెప్పడం జరిగింది. నిలువలను తీసివేయడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. కాని ఆ ప్రాంతములో ఉత్పత్తి అవుతున్న పొగాకు సిగరెట్లకు ఉపయోగకరముగా లేదని నిపుణులు చెబుతున్నారు. దాని విషయము వచ్చే సంవత్సరము ఆ ప్రాంతాలలో ఆ విధముగా పొగాకును పెంచకుండా ఉంటే బాగుంటుందని రైతులకు ఇదివరకు ప్రచార రూపేణా ఎన్నోసార్లు చెప్పడము జరిగింది. ఆ విధముగా అమలుచేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. కేవలం గుత్తదార్లు **I. L. T. D.** వారు ఉన్నారు. ఆ నాలుగు కంపెనీలవారు ధరలు ఎక్కువ పెరగనివ్వకుండా రైతు తమ ఇష్టంవచ్చిన ధరకు అమ్మేటట్లు చేసి అధికలాభాలను సంపాదించే ప్రయత్నం చేస్తున్నారనీ ఆ నాలుగు కంపెనీలే కాక 196 మంది ఆ **trade** లో పనిచేస్తున్నారనీ **limited stocks** కొంటున్నారనీ చెప్పడం జరిగింది. అదికూడా వాస్తవమే, కేంద్రప్రభుత్వంతో ప్రయత్నం చేసి ధరలు ఏ తీరుగా ఏర్పాటుచేస్తే బాగుంటుందో రైతుకి ఎంతవరకు కిట్టుబాటు అయితే బాగుంటుందో అనే ఆలోచన తప్పకుండ జరుగుతుంది. ఇతర పైరులకంటె కేవలం పొగాకు పండించే రైతుకు ఎక్కువ కిట్టుబాటు అవుతున్న మాట కూడా వాస్తవమే. అయినప్పటికీ ఎక్కువ డబ్బుకూడా వెచ్చించడము జరుగుతున్నది. కనీసధర ఏ తీరుగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది, వారికి కిట్టు

బాటు అవుతుంది అనే ఆలోచన తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన కోతతీర్మానాలకు సమాధానాలు ఎవరికి సంబంధించినవి వారికి వ్రాసి పంపించడం జరుగుతుంది.

కేవలం చర్చల సందర్భంలో సూచనలే కాకుండా మిగతా సూచనలు ఎల్లప్పుడూ, ఎప్పుడు అవసరమైతే అప్పుడు పంపితే వాటిగురించి దీర్ఘంగా ఆలోచనచేసి అవి సమయానుకూలంగా సక్రమంగా ఉన్నట్లయితే ఆ విధముగా చేయడానికి ప్రభుత్వానికి అక్షేపణ ఉండదు. అదే విధముగా ప్రతి జిల్లా కేంద్రములోను అగ్రికల్చరల్ కాన్ఫరెన్సులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఆ కాన్ఫరెన్సులు ఏర్పాటు చేసినప్పుడు రైతులు వచ్చి తమ కష్టనష్టాలను చెప్పడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయశాఖకు సంబంధించిన ఉద్యోగులుకూడా కాన్ఫరెన్సుకి వచ్చి పాల్గొన్నపుడు వీలున్నంతవరకు సమయానుకూలంగా అప్పుడే కష్టనష్టాలను తీర్చడానికి ప్రయత్నం జరుగుతుంది. అదేకాకుండా సూచనలు ఇస్తే కాన్ఫరెన్సులో చర్చించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇదేకాక కేంద్రస్థాయిలోకూడా ఒకఅడ్వయిజరీ కమిటీ ఏర్పాటుచేస్తే బాగుంటుందని కొందమంది మిత్రులు చెప్పారు. తప్పకుండా ఆ తీరుగా జరుగుతుంది. **Productivity Council** ఏర్పాటు చేస్తామనే ఒక ఆలోచన ఉంది. ఎక్కువ ఉత్పత్తి చేయడానికి యీ ప్రణాళికను ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే సూచనలు ఇచ్చినపుడు జిల్లాలవారిగాగాని లేకుంటే రాష్ట్రస్థాయిని గాని **Productivity Council** ఏర్పాటుచేసి రైతుల కష్టనష్టాలను విచారించి బాగా పండిస్తారని మన రాష్ట్రానికి గల మంచిపేరును ఇంకా పెంపొందించడానికి కేంద్రంనుండి సహాయం, సహకారం సాగించడానికి ప్రభుత్వం వెనుదీయదని మరొకసారి మనవిచేస్తున్నాను. ధాన్యంధరల విషయం సామాన్యంగా చెప్పడం జరిగింది. ఇదివరకే మనవిచేశాను. ధాన్యంధర రైతుకి కిట్టుబాటుగా ఉండేలాగు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. అదేవిధముగా పట్టణాలలో ఉండేవారికి అందుబాటులో ఉండడానికి **fair price shops** యిదివరకే ఏర్పాటు అయినవి. ఇంకా కొన్నిచోట్ల అక్కడక్కడ ఏర్పాటు అయితే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వం చేసి ఆవిధముగా సక్రమమైన ఏర్పాటు తప్పకుండా చేస్తుంది. మన రైతుయొక్క స్తోమతు పెంపొందించనిదే మిగత వారందరి సౌకర్యము కావాలంటే ఎంతవరకు సమంజసమో మీరే విచారించాలని కోరుతున్నాను. రైతుయొక్క స్తోమతు పెరిగినప్పుడే వ్యవసాయ క్షేత్రంలోని కూలీలైతేనేం పట్టణాలలో కూలీలైతేనేం మిగతా సమాజంలో ఉన్నవారైతేనేం వారందరి స్తోమతు బాగుపడుతుంది. రైతు స్తోమతు పెంపొందించడానికి ప్రాముఖ్యత యిస్తూ తక్కువ కొనుగోలుశక్తి గలవారికి అందు

జాటులో ఉండేవిధముగా **fair price shops** ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుంది. ఇంక కొంతమంది **minimum wages** విషయం చెప్పారు. **Minimum wages** గురించి చాలరోజులునుంచి దీర్ఘంగా ఆలోచన చేస్తూనే ఉన్నారు. కేవలం పట్టణాలలో ఉండే కార్మికులకే కాకుండా వ్యవసాయంలో ఉండే కార్మికులకు ప్రతిఫలం ముట్టడంలేదని చెప్పడం జరిగింది. అది కొంతవరకు వాస్తవమే. వారికికూడ గిట్టుబాటు కావడంలేదు. ఈవిషయాలన్నీ ఆలోచన చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారు సూచనలు అందించారు. అవి పరిశీలనకు వచ్చిన తరువాత ఏతీరుగా అమలు చేయాలనే ఆలోచన తప్పకుండా చేస్తామని తమద్వారా మనవి చేస్తున్నాను. ఈ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలనీ కోత తీర్మానాలను విరమింపజేసుకోవాలని ప్రతిపక్ష సభ్యులతో మనవి చేస్తున్నాను. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవసభ్యు లందరితో మనవిచేస్తూ కృతజ్ఞతతో శెలవు తీసుకుంటున్నాను.

DEMAND No. XX - Agriculture — Rs. 3,13,92,500.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not having set up research centre to eradicate blast.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To impress upon the Government to conduct researches to eradicate weeds in dry lands in Chittoor and other Districts.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to start Agricultural high schools in the State.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to give subsidies or loans for reclamation of oluvile and saline soils.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not starting sugarcane research station in Chittoor District.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not equipping the libraries in the Agricultural Department either at State level or at District level.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in strengthening agricultural statistics section.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Re. 100

(For not introducing crop and cattle insurances to stabilise the income of the peasants.)

Te hmotion was negatived

Sri P. Rajagopal Naidu demanded a poll and

The House divided :

Ayes : 18 Noes : 55

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For criticising the Government for not issuing sufficient loans to purchase oil-engines or electric motors.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the agricultural research section in providing blast resistant varieties in paddy.)

To reduce the allocment of Rs. 3,13,92,500 for Agricuture by Rs. 100

(For not having good wet land attached to Bapatla Agriculture College to conduct experiments.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in utilising the services of any Economic Institute to investigate into the cost of cultivation of atleast food crops.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government to provide more money for conducting refresher courses for the young farmers in Agriculture.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in not starting a research station for the development of the chillies.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not starting crop weather observation scheme in Rayalaseema and in coastal districts.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not providing more money for training farmers in fruit and vegetable production.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not investigating into the potentialities of Agriculture in Telangana and Rayalaseema and finding ways and means to increase production.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for their failure in supplying agricultural implements to the peasants.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for their failure in supplying adequate manures to the peasants.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To criticise the Government for not utilising all the money allotted to Agriculture Department.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in developing Kitchen Gardens in the State.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Government in developing famine resistant variations in paddy.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For the failure of the Goverment to investigate ground water resources in dry areas.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(For not providing more money for the studies in soil structure.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రాష్ట్రములో రోజురోజు పెరుగుచున్న ఆహార ధాన్యాల ధరలను అదుపులో నుంచుటకు ప్రభుత్వము విఫలమైనదిగాన.)

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(కరీంనగరం వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీకు ప్రభుత్వం నిర్ణయించిన ఎరువుల కోటాకు రూపాయలు డిపాజిట్టుచేసినా వ్యాగన్ సప్లయిలేదని తుదకు ఎరువులు రానివ్వకుండా చేసే ప్రభుత్వ విధానం గురించి)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(తెలంగాణాలో నానా రకపు భూములున్నవి. ఇటువంటి భూమిలో ఏరకపు ఎరువులు కావాలి అనే విజ్ఞానాన్ని రైతులకు చెప్పలేక పోవటంవలన ఎరువులు తగువిధంగా లాభం కావటంలేదు అందుగురించి చర్చించుటకు)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(వరిపంటలకు మరియు మొక్కపంటకు రోగాలువస్తే హెన్ డ్రిన్ తప్ప వేరే ఏమందుల ప్రయోగం ఉండదు. అట్టి హెన్ డ్రిను తగు సంఖ్యలో సప్లయి చేయుటలో ప్రభుత్వం శ్రద్ధ చూపనందులకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రైతులకు ఆయిల్ ఇంజనులు తక్కావీపై సప్లయిచేయటం అటుంచి కనీసం నగదు రూపాయలకైన సప్లయి చేయటంలేదు. రాష్ట్రం హోల్ సేల్ డీలర్స్‌వద్దకు పోతే 6 మాసాలు మొదలు ఆర్డరు యిస్తేతప్ప దొరకవని బ్లాకులో మాత్రం వెంటనే దొరకటం జరుగుతున్నది. యీ పద్ధతిని ప్రభుత్వం అరికట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రైతులకు సమయంపై ఎరువులను అందజేయుటలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోనందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(కరీంనగరం మార్కెటింగ్ సొసైటీకు గత సంవత్సరంనుండి ఇనుము అందచేయటంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(ఈ సంవత్సరం పంటలు కొంత మెరుగుగా పండినవని అనుకుంటు ఆకాశాన్ని అంటుకునేటట్టు పెరుగుచున్న ధాన్యపు ధరలను అరికట్టటం గురించి ప్రభుత్వం తలపెట్టనందులకుగాను.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(చక్కెర తగినంత దొరుకుతున్నప్పటికి కరీంనగరం స్థానికంలో హోల్ సేల్ దారులు చక్కెరను "బ్లాకు" చేస్తున్నారని ప్రభుత్వానికి చెప్పుకున్నప్పటికి యింతవరకు ఏలాంటి చర్య తీసుకోనందులకుగాను.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(రసాయనిక ఎరువుల సప్లై విషయంలో సహకార సంఘాలద్వారా అందచేయు పద్ధతిని రాష్ట్రమంతటా ప్రవేశపెట్టనందుకు ఆ పంపకముపై పంచాయతీల అజమాయిషీ పెట్టనందుకు, ఒకే రైతుకు గరిష్ట పరిమితిని నిర్ణయించక కొరతతో కూడిన మొత్తం కోటాను కొద్దిమందికే ఇచ్చేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(తూర్పు గోదావరిజిల్లా, వ్యవసాయశాఖ ఆధీనమునగల బుల్ డోజర్లు రెండూ నామ మాత్రంగా పనిచేయడం ఎల్లప్పుడూ మరమ్మతులో ఉండడం ధరతో సమానమైన మరమ్మతులు ఖర్చుకావడం జరుగుతూన్నా చర్య తీసుకొనక నిర్లక్ష్యం చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(వ్యవసాయ పరికరాలకు వలయునంత ఇనుము ముఖ్యంగా బండిపట్టాలు వగైరా కేంద్రంనుండి కోటాను పొందడంలో అలక్ష్యంచేయడం విపరీత ధరలకు రైతులులోనుగావటం, విపరీతధరలకు ఇదేసరుకు అవసరమైనంత దొరికే విధానం కొనసాగుతూంటే ప్రభుత్వం తన్నుగానట్టు నటించుతూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(మంచి విత్తనాలు పేరుతో సీడ్ ఫారంనుంచి రైతులు డిపార్టుమెంటు వద్ద తీసుకువెడితే మొత్తంగా మొలకరాక నారుమళ్లు తరుణాన్ని పోగొట్టు కుంటూ రైతుల పరిస్థితిని ప్రభుత్వంపట్టించుకోనందుకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(To impress upon the Government to expedite the Agricultural University and also to start Agricultural (Janata College) at Gurram Veera Reddy and Gopalakrishna Reddy Orphanage at Pilluttla, Guntur District.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(నల్లగొండలో నిర్మించుతున్న మార్కెటు స్థలము అధిక ప్రజల సౌకర్య దృష్టితో కాకుండా కొందరి లాభాలకై నూరు మహమ్మద్ తోట స్థలాన్ని నిర్ణయించుటకు పూనుకున్న మార్కెటు కమిటీచర్యను చర్చించుటకుగాను.)

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించి వారి జీవితము కొంతైనా మెరుగు పరచనందుకు నిరసనగా.)

To reduce the allotment of Rs. 3,13,92,500 for Agriculture by Rs. 100

(మేలురకం విత్తనాలు సప్లయి చేయటంలో విఫలము అయినందుకు నిరసనగా.)

The motions were negatived.

DEMAND No. XLI - Capital outlay on Schemes of Agricultural Improvement and Research — Rs. 93,30,000.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(ఆహార ధాన్యాలను పంటలు వచ్చిన తరుణంలో రాష్ట్రావసరాలకు సరిపడా కొని నిలవచేసే బాధ్యతను పదేపదే అలక్ష్యం చేస్తూ ధరలువిపరీతంగా పెరిగేవరకూ నిల్వచేసే నిల్వ వ్యాపారులకు, వేలాదిబస్తాలు నిల్వచేసే భూస్వాములకు తోడ్పడుతూన్నందున.)

The motion was negatived.

Sri Venkatrama Raju demanded a poll and

The House divided :

Ayes: 14 Noes: 55 Neutrals: 4

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(ఆహారధాన్యాల నిల్వలపై పెద్దూళ్లు బ్యాంకులు కోట్ల రూపాయలు అప్పులుఇచ్చి మిగులు రాష్ట్రంలో కొరత రాష్ట్ర క్లిష్టపరిస్థితిని సృష్టించి నిల్వల తరుణం పూర్తయిన తరువాత అప్పులు ఇచ్చుట నిలుపు చేస్తూన్నందున)

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించుటకు కేంద్రం ప్రయత్నించమంటూన్న తరుణంలో దానిని బహిరంగంగా వ్యతిరేకించుతూ వచ్చిన పాత వ్యవసాయశాఖామంత్రి స్థానాన్ని చాలాకాలం కొనసాగనిచ్చినందున.)

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(వ్యవసాయ యంత్ర పరికరాల ఫ్యాక్టరీని నిర్మించుటకు మొదట పూనుకోవలసిన (వ్యవసాయ దేశంలో) క్రమాన్ని కేంద్రానికి సూచించలేని స్థితిలో మన ప్రభుత్వం వున్నందున.)

The motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 93,30,000 for Capital Outlay on Schemes of Agricultural Improvement and Research by Rs. 100

(వ్యవసాయ పరిశోధనాలయాలు జరుపుతున్న పరిశోధనల ఫలితాలను గ్రామసీమలకు అందజేస్తూ రైతులపని స్థాయిని పెంచనందుకు నిరసన తెల్పుతూ.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 3,13,92,500 under Demand No. XX - Agriculture."

The motion was adopted.

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 93,30,000 under Demand No. XLI - Capital Outlay on Schemes of Agricultural Improvement and Research."

The motion was adopted.

DEMAND No. II - Excise Department—Rs. 68,80,000

DEMAND No. XXIV - Industries—Rs. 1,98,15,900

DEMAND No. XLII - Capital Outlay on Industrial Development—Rs. 3,39,63,400

The Minister for Small Scale and Cottage Industries and Excise (Sri K. Laxman Bapuji): Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 68,80,000 under Demand No. II - Excise Department."

Mr. Speaker : Motion moved.

Sri A. C. Subba Reddy: Sir, on the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,98,15,900 under Demand No. XXIV - Industries."

Mr.Speaker : Motion moved.

The Minister for Industries, Housing and Municipal Administration (Sri A. C. Subba Reddy) : Sir, on the recommedation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 3,39,63,400 under Demand No. XLII - Capital Outlay on Industrial Development."

Mr. Speaker : Motion moved.

మిస్టర్ స్పీకర్ : తరువాత Planning Minister గారు తమకు ఒక విషయం మనవిచేయమని అన్నారు. కేంద్రమంత్రి, డేగారు వచ్చారు. ఈ సాయంత్రం 5-30 గంటలకు Jubilee Hall లో meeting జరుగుతుంది. తమరంతా అక్కడ హాజరై ఆ మంత్రిగారు చెప్పింది విని లాభము పొందవలె నని వారి తరుపున నేను కూడా కోరుతున్నాను.

Mr. Speaker : The House now stands adjourned till 8-30 a. m. on Tuesday, the 15th March, 1960.

The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 15th March, 1960.

APPENDIX I

Note on Demand II Relating to State Excise Duties

Detailed Heads of Account 1	Amount of Demand in lakhs 2	Minister who is concerned with the demand 3	Minister moving the demand 4
(a) Superintendence	3,72,700		
(b) Dist. Executive Establishment	41,63,600		
(c) Distilleries	23,45,000		
(d) Cost of opium supplied to State Excise Department	50,000	M(C.I. & Ex.)	do
(e) Purchase of Ganja and other Drugs	500		
(f) Compensations	2,000		
(g) Charges in England	200		
(h) Works	25,000		
Total	69,59,000		
Charged	79,000		
Voted	68,80,000		

Item (a) above : Superintendence : The charges relating to the pay and allowances of the headquarters staff are debited to this minor head.

Item (b) above : District Executive Establishment : The expenditure on Inspecting, prohibition and preventive staff of the Excise Department in the muffassal is debited to this minor head.

Item (c) above : Distilleries : The charges connected with the Narayanaguda Distillery and Alcohol Factory, Kamareddy including a small establishment under the control of the Excise Commissioner in Telangana Region are debited to this head. Expenditure on the staff employed for the supervision of spirituous medicinal preparations manufactured in private laboratories in Andhra Region is also debited to this minor head.

Item (d) above : Cost of Opium supplied to the Excise Department : The cost of opium purchased from the Gazipur Opium Factory of the Government

"That the Government be granted a sum not exceeding Rs. 68,80,000 under Demand No. II - Excise Department."

Mr. Speaker : Motion moved.

Sri A. C. Subba Reddy: Sir, on the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,98,15,900 under Demand No. XXIV - Industries."

Mr.Speaker : Motion moved.

The Minister for Industries, Housing and Municipal Administration (Sri A. C. Subba Reddy) : Sir, on the recommedation of the Governor, I beg to move :

